

KADILIMCHE VAARTHA Telugu daily

కదిలించే వార్త

తెలుగు దినపత్రిక

TV6 NATIONAL NEWS CHANNEL

బ్యూరో చీఫ్ జోడు రమేష్ కుమార్, కడప జిల్లా, అన్నమయ్య జిల్లా, అన్నమయ్య జిల్లా : సంపుటి : 11 సంచిక : 281 శనివారం 10 అక్టోబర్ 2026 పేజీలు 8 వెల : 05

Published From Kadapa : Circulated at | Ananthapuram | Tirupati | Vishakapatnam | Tadepalligudem | Guntur | Kurnool | Nellore | Srikakulam | Rajamahendravaram | Vijayawada | Ongole | Chittore | Khammam | Hyderabad | Mahabubnagar

భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం



- రైతులు పంట గురించి ఆలోచించాలే తప్ప ఆందోళన చెందకూడదు:
- నర్సింగోలులో చంద్రబాబు ప్రసంగం
- ప్రకాశం జిల్లాలో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిన సీఎం చంద్రబాబు
- 'మీ భూమి-మీ హక్కు' కింద రాజముద్రతో కొత్త పాస్‌బుక్‌ల పంపిణీ
- రూ.166 కోట్లతో పోతుల చెంచయ్య పాలేరు రిజర్వాయర్‌కు శంకుస్థాపన
- అధికారుల పనితీరుపై బహిరంగంగా సమీక్ష.. పనితీరు మెరుగుపరుచుకోవాలని ఆదేశం
- బీసీ రిజర్వేషన్లపై ప్రభుత్వ నిబద్ధతను పునరుద్ఘాటించిన ముఖ్యమంత్రి

అమరావతి

రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లలా పాలన సాగిస్తామని, ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకుంటామని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. ప్రకాశం జిల్లా జరుగుమల్లి మండలం నర్సింగోలులో శుక్రవారం ఆయన పర్యటించి, 'మీ భూమి – మీ హక్కు' కార్యక్రమంలో భాగంగా రైతులకు కొత్త పట్టాదారు పాస్‌పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మాట్లాడుతూ, దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. రైతు పొలంలో పంట గురించి ఆలోచించాలి గానీ, తన భూమి భద్రతపై - మిగతా3లో

"ఓట్ల దొంగతనం" జరుగుతోంది

- "ఓట్ల దొంగతనం"పై రాష్ట్రపతికి ఫిర్యాదు చేసిన విపక్షాలు
- ఆరోపణలకు ఆధారాలు సమర్పించాలని రాష్ట్రపతి కోరినట్లు వెల్లడించిన రాహుల్
- ప్రధాని, హోంమంత్రి, సీఈసీ ప్రజాస్వామ్యాన్ని ధ్వంసం చేస్తున్నారని ఆరోపణ
- సీఈసీ రాజీనామా చేయాలని, బ్యాలెట్ పత్రాలతో ఎన్నికలు జరపాలని డిమాండ్
- సోమవారం సుప్రీంకోర్టును ఆశ్రయిస్తామని ప్రకటించిన విపక్ష కూటమి






నీట్ విధానంలో మరిన్ని సంస్కరణలు

- నీట్ పరీక్ష నిర్వహణలో కీలక మార్పులు చేయాలి
- పరీక్షను ఆన్‌లైన్ విధానంలో నిర్వహించాలి
- పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ కీలక సిఫార్సులు చేసింది.
- ఇక్కడ ఎన్టీఏ పార్లమెంటుకు (లోక్‌సభ, రాజ్యసభ) జవాబుదారీగా ఉండేలా చట్టపరమైన వ్యవస్థ

వెలిగొండ పూర్తి ఫలాలు

అందించేందుకు అడుగులు

- రూ.2,847 కోట్లు ఇస్తే రెండు దశల్లోనూ నీళ్లు
- రూ.941 కోట్లతో తొలిదశ ఆయకట్టుకు నీరు
- తదుపరి పనులపై దృష్టి సారిస్తోంది.
- రూ.14,432 కోట్లకు అంచనాల సవరణ.
- జలజీవన్ మిషన్ పథకం కింద చేపట్టిన తాగునీటి సరఫరా ప్రాజెక్టును వేసవి కాలం నాటికి పూర్తి చేయాలనే సంకల్పంతో అడుగులు



అమరావతి

వెలిగొండ ప్రాజెక్టులో రెండు టన్నెళ్లు పూర్తి చేసి, నల్లమలసాగర్ జలాశయంలో దాదాపు 7 టీఎంసీల నీళ్లు ప్రభుత్వం నింపింది. ఇప్పుడు తదుపరి పనులపైనా దృష్టి సారిస్తోంది. వీటిని పూర్తి చేసేందుకు మరో రూ.2,847 కోట్లు అవసరమని ప్రాథమికంగా లెక్కలు - మిగతా3లో

జెన్ జీకి భయపడుతున్న కేంద్రం

- అందుకే దిల్లీని కోటలా'- నిరసనల వేళ సీజేపీ విమర్శలు
- రాజధానిలో ఇంటర్నెట్ బంద్!
- సీఈసీ రాజీనామాను డిమాండ్ చేస్తూ అక్టోబర్ 10న దిల్లీ జంతర్ మంతర్ వద్ద సీజేపీ భారీ నిరసనలకు సిద్ధమైంది. తమకు భయపడి కేంద్రం ఆంక్షలు విధిస్తోందని ఆరోపించింది.
- మెట్రో, రైళ్లపై ఆంక్షలు- సుప్రీం కోర్టు కీలక వ్యాఖ్యలు





ఏ రంగంలోనూ గుత్తాధిపత్యాన్ని భారత్ అనుమతించదు

- ఫ్రీ మార్కెట్‌లో వినియోగదారులు తమకు నచ్చిన సేవలను ఎంచుకుంటారు
- వారికి పలు ఆప్షన్లను అందుబాటులోకి తీసుకురావడం ప్రభుత్వ బాధ్యత
- కేంద్ర కమ్యూనికేషన్ శాఖ మంత్రి జ్యోతిరాదిత్య సింధియా

జనసేన ఎమ్మెల్యే బాలరాజుపై

పవన్ కల్యాణ్ సీరియస్



- పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజుపై విచారణకు కమిటీ
- జనసేన అధినేత పవన్ కల్యాణ్ కీలక ఆదేశాలు జారీ
- బాలరాజు వ్యవహారశైలిపై తీవ్ర అసంతృప్తితో ఉన్న పవన్
- గతంలో హెచ్చరించినా తీరు మారకపోవడంతో ఆగ్రహం
- కమిటీ నివేదిక ఆధారంగా తదుపరి చర్యలు ఉంటాయని ప్రకటన

అమరావతి

జనసేన పార్టీకి చెందిన పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజుపై వస్తున్న ఆరోపణల వ్యవహారంపై డిప్యూటీ సీఎం, పార్టీ అధినేత పవన్ కల్యాణ్ తీవ్రంగా స్పందించారు. బాలరాజుపై వచ్చిన ఆరోపణలపై సమగ్ర విచారణ జరిపేందుకు పవన్ కల్యాణ్ ఒక ఉన్నత స్థాయి కమిటీని నియమిస్తున్నట్లు జనసేన పార్టీ కేంద్ర కార్యాలయం శుక్రవారం ఒక ప్రకటనలో వెల్లడించింది. ఈ నిర్ణయం పార్టీలో అంతర్గతంగా కలకలం రేపుతోంది. గత కొంతకాలంగా ఎమ్మెల్యే బాలరాజు వ్యవహారశైలి, పనితీరుపై పవన్ కల్యాణ్ తీవ్ర అసంతృప్తితో ఉన్నట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. ఇటీవల మీడియాలో ఆయనపై ఆరోపణలు - మిగతా3లో



నోబెల్ శాంతి బహుమతి రాకపోవడంతో.. ట్రంప్ అసహనం

- నోబెల్ శాంతి పురస్కారం దక్కకపోవడంపై ట్రంప్ అసంతృప్తి
- విజేత నవీ పిళ్లైను విమర్శిస్తూ చేసిన పోస్టును రీషేర్

స్థానిక సమరానికి గ్రీన్ సిగ్నల్

- వైఎస్సార్సీపీకి సుప్రీంకోర్టులో ఎదురుదెబ్బ
- స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు సుప్రీంకోర్టు గ్రీన్ సిగ్నల్
- హైకోర్టు ఇచ్చిన 6 వారాల గడువులోపు నోటిఫికేషన్ ఇచ్చేందుకు సిద్ధమని రాష్ట్ర ఎన్నికల సంఘం సుప్రీంకోర్టుకు తెలిపింది.
- సర్ ప్రక్రియ పూర్తికాకుంటే పాత జాబితా ప్రకారమే ఎన్నికలు నిర్వహించుకోవాలని సర్వోన్నత న్యాయస్థానం స్పష్టం
- వార్డుల పునర్విభజన అడ్డుకోవడం, ఎన్నికలకు ఆటంకం కలిగించడమంటే ప్రజా ప్రయోజనాలను అడ్డుకోవడమేనని ధర్మాసనం వ్యాఖ్యా



అమరావతి

వైఎస్సార్సీపీకి సుప్రీంకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు సుప్రీంకోర్టు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. "సర్" ప్రక్రియ పూర్తయిన తర్వాతే స్థానిక ఎన్నికలు జరపాలంటూ వైఎస్సార్సీపీ దాఖలు చేసిన పిటిష న్‌పై సుప్రీంకోర్టు విచారణ జరిపింది. ఆ పార్టీ లేవనెత్తిన ఏ విషయాన్నీ అత్యున్నత న్యాయ స్థానం పరిగణనలోకి తీసుకోలేదు. హైకోర్టు ఇచ్చిన సమయం ప్రకారం 6 వారాల గడువులోపు నోటిఫికేషన్ ఇచ్చేందుకు సిద్ధమని రాష్ట్ర ఎన్నికల సంఘం సుప్రీంకోర్టుకు తెలిపింది. అయితే నోటిఫికేషన్ విడుదలలోపు సర్ ప్రక్రియ పూర్తైతే ఆ జాబితానే ప్రామాణికంగా తీసుకోవా లని సుప్రీంకోర్టు ఎస్ఈసీకి - మిగతా3లో

వ్యాపారానికి కాదు, గుత్తాధిపత్యానికే మేము వ్యతిరేకం

- మోదీ సర్కార్‌పై రాహుల్, ఖర్గే తీవ్ర విమర్శలు
- ప్రతి వ్యాపార సంస్థకు సమాన అవకాశాలు ఉండాలి
- రాజకీయ మద్దతుతో సాగే పెట్టుబడిదారీ విధానానికి చరమగీతం పాడాలి



భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం

-మొదటిపేజీ తరువాయి

ఆందోళన చెందకూడదన్నదే తమ ప్రభుత్వ లక్ష్యమని పునరుద్ఘాటించారు. గత ప్రభుత్వ హయాంలో భూ రికార్డుల విషయంలో జరిగిన అవకతవకలను సరిదిద్ది, రైతులకు పూర్తి భద్రత కల్పిస్తున్నామని చంద్రబాబు తెలిపారు. “మీ భూమి మీదే, హక్కు మీదే, ఆ హక్కును కాపాడే బాధ్యత మాది. అందుకే పాత పాస్‌బుక్‌లపై నాయకుల బొమ్మలు తొలగించి, ప్రభుత్వ రాజముద్రతో గ్యారెంటీ ఇస్తున్నాం” అని అన్నారు. వివాదాస్పద ల్యాండ్ టైటిలింగ్ చట్టాన్ని రద్దు చేశామని, రైతులను తీవ్రంగా ఇబ్బంది పెట్టిన 22ఏ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించామని వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా 16.48 లక్షల ఎకరాలను 22ఏ నిషేధిత జాబితా నుంచి తొలగించామని, ప్రకాశం జిల్లాలోనే 3,304 ఎకరాల భూ సమస్యలను పరిష్కరించి 7,980 కుటుంబాల ఆశలను నిజం చేశామని తెలిపారు. గర్భకండ్రిగ వంటి ఏళ్లనాటి భూములకు సైతం విముక్తి కల్పించామన్నారు. భూ రికార్డులన్నీ డిజిటలైజ్ చేసి, బ్లాక్‌చైన్ టెక్నాలజీతో భద్రపరిచామని, రైతులు తమ ఇంటి నుంచే తమ భూమి వివరాలను ఫోన్‌లో చూసుకోవచ్చని చెప్పారు. ప్రతి నెలా 9వ తేదీన ఈ కార్యక్రమ పురోగతిని తానే స్వయంగా సమీక్షిస్తానని, అవినీతికి ఆస్కారం లేకుండా చూస్తానని హామీ ఇచ్చారు.



ప్రాజెక్టులకు శంకుస్థాపన.. అభివృద్ధికి బాటలు

ఈ పర్యటనలో భాగంగా, ఎన్నో ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న పోతుల చెంచయ్య పాలేరు రిజర్వాయర్ నిర్మాణానికి, పాలేరు నదిపై హైలెవల్ వంతెన నిర్మాణానికి ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు. ఈ ప్రాజెక్టుల ద్వారా 9,500 ఎకరాలకు సాగునీరు, 15 గ్రామాల్లోని 30,000 మందికి తాగునీరు అందుతుందని తెలిపారు. వెలిగొండ ప్రాజెక్టు ఫేజ్-1ను నీళ్లు విడుదల చేశాకే జాతికి అంకితం చేశామని, ఫేజ్-2ను కూడా పూర్తి చేసి ఏటా నీళ్లిచ్చే బాధ్యత తీసుకుంటామని హామీ ఇచ్చారు. రాబోయే మూడేళ్లలో రూ.36 వేల కోట్లతో 35 ప్రాజెక్టులను పూర్తి చేస్తామన్నారు. రామాయపట్నం పోర్టును వేగంగా పూర్తి చేస్తున్నామని, బీపీసీఎల్ రూ.50 వేల కోట్ల పెట్టుబడితో ఈ ప్రాంత రూపురేఖలు మారనున్నాయని అన్నారు. దోనకొండను కీలక పారిశ్రామిక టౌన్‌షిప్‌గా తీర్చిదిద్దుతామని ప్రకటించారు.

వేదికపైనే ‘పబ్లిక్ ఆడిట్’.. అధికారులకు చురకలు

ఈ సభలో అందరి దృష్టినీ ఆకర్షించిన ప్రధాన ఘట్టం.. చంద్రబాబు వేదికపైనే నిర్వహించిన ‘పబ్లిక్ ఆడిట్’. జిల్లాలోని వివిధ ప్రభుత్వ శాఖల అధికారులను వేదికపైకి పిలిచి, ప్రజా స్పందన ఆధారంగా రూపొందించిన పనితీరు గణాంకాలను (పెర్ఫార్మెన్స్ డేటా) చదివి వినిపించారు. రాష్ట్ర సగటుతో పోలిస్తే ప్రకాశం జిల్లా, కొండేపి నియోజకవర్గం ఏయే అంశాల్లో వెనుకబడి ఉందో అంకెలతో సహా వివరించారు.

ముఖ్యంగా తాగునీటి సరఫరా (-7.93%), రవాణా శాఖ పన్నులు (-7.32%), రీ-సర్వే (-7.53%), అంగన్‌వాడీ సేవలు, పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం వంటి అంశాల్లో ప్రతికూల పనితీరుపై అధికారులను నేరుగా ప్రశ్నించారు. “మీరు సరిగా పనిచేయకపోతే ప్రజలు నన్ను నిందిస్తారు. మీవల్ల నేను మాట పడాలా? పనితీరు మార్చుకోకపోతే కఠిన చర్యలు తప్పవు” అని తీవ్ర స్వరంతో హెచ్చరించారు. అదే సమయంలో గృహ నిర్మాణం (హౌసింగ్), ఇసుక సరఫరా, మత్స్యకార భరోసా వంటి అంశాల్లో మెరుగైన పనితీరు కనబరిచిన అధికారులను అభినందించారు.

నాలుక చెప్పిందని కాకుండా, మంచి ఆహారం తీసుకోవాలి

రాష్ట్ర ప్రజల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించినట్లు చంద్రబాబు తెలిపారు. ఆరోగ్యమే అసలైన సంపద అని, తాను రోజూ మూడు కోడిగుడ్లలోని తెల్లసొనతో చేసిన ఆమ్లెట్ తింటానని, అదే తన ఆరోగ్య రహస్యమని చెప్పారు. ప్రతి ఒక్కరూ తమ వంటగదినే ఔషధశాలగా మార్చుకోవాలని, నాలుక చెప్పిందని కాకుండా శరీరానికి ఏది మంచిదో అదే తినాలని సూచించారు. రాష్ట్రంలో ప్రతి ఒక్కరి ఆరోగ్య రికార్డులను డిజిటలైజ్ చేసి, సరైన సమయంలో మందులు వేసుకునేలా గుర్తుచేసే వ్యవస్థను ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు.

సంక్షేమం, రాజకీయ అంశాలపై వ్యాఖ్యలు

ఎన్డీఏ ప్రభుత్వం డబుల్ ఇంజన్ సర్కార్ వేగంతో పనిచేస్తోందని, త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిచి త్రిబుల్ ఇంజన్ సర్కార్‌తో రాష్ట్రాన్ని మరింత వేగంగా అభివృద్ధి పథంలో నడిపిస్తామని చంద్రబాబు ధీమా వ్యక్తం చేశారు. సూపర్ సిక్స్ పథకాలైన పెన్షన్ల పెంపు, తల్లికి వందనం, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఏటా మూడు ఉచిత సిలిండర్లు, అన్నదాత సుఖీభవ వంటివి విజయవంతంగా అమలు చేస్తున్నామన్నారు. బీసీ రిజర్వేషన్ల అంశాన్ని ప్రస్తావిస్తూ, తాము 34 శాతానికి పెంచితే, ప్రత్యర్థులు కోర్టులకు వెళ్లి అడ్డుకున్నారని ఆరోపించారు. కోర్టు తీర్పు ఎలా ఉన్నా, పార్టీపరంగా 34 శాతం కంటే ఎక్కువ సీట్లు బీసీలకు ఇచ్చి వారి రాజకీయ ఎదుగుదలకు అండగా ఉంటామని స్పష్టం చేశారు.

నేను నీతిమంతుడిగా ఉంటే సరిపోదు

నీతివంతమైన రాజకీయాలు చేయడమే తన లక్ష్యమని చంద్రబాబు స్పష్టం చేశారు. “నేను నీతివంతుడిగా ఉంటే సరిపోదు, నా కింద పనిచేసే అధికార యంత్రాంగం, రాజకీయ నాయకులు కూడా అవినీతికి దూరంగా ఉండాలి. చిత్రగుప్తుడిలా అందరి ఖాతాలను రాసుకుంటున్నాను. ప్రజలకు ఇబ్బంది కలిగించే ఎవరినైనా ఉపేక్షించేది లేదు. పిల్లి కళ్లు మూసుకొని పాలు తాగితే ఎవరికీ తెలియదనుకోవడం భ్రమ. నేను 360 డిగ్రీల కోణంలో అందరినీ గమనిస్తున్నాను” అని హెచ్చరించారు. ప్రజాసేవకుడిగా ప్రజల బాగోగులే తనకు ముఖ్యమని, దేశభక్తిని, రాష్ట్రంపై అభిమానాన్ని పిల్లలకు చిన్నతనం నుంచే నేర్పించాలని కోరారు. అంతిమంగా, ఆర్థిక అసమానతలు లేని సమాజాన్ని నిర్మించడమే తన ఆశయమని చంద్రబాబు పునరుద్ఘాటించారు.

స్థానిక సమరానికి గ్రీన్ సిగ్నల్

-మొదటిపేజీ తరువాయి

సూచించింది. సర్ ప్రక్రియ పూర్తికాకుంటే పాత జాబితా ప్రకారమే ఎన్నికలు నిర్వహించుకోవాలని సర్వోన్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. ఈ విషయంలో ఏపీ హైకోర్టు ఇచ్చిన తీర్పును సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం సమర్థించింది. వార్డుల పునర్విభజన అడ్డుకోవడం, ఎన్నికలకు ఆటంకం కలిగించడమంటే ప్రజా ప్రయోజనాలను అడ్డుకోవడమేనని ధర్మాసనం వ్యాఖ్యానించింది. . ఇబ్బంది పడేవారికి లేని బాధ మీకెందుకని వైఎస్సార్సీపీ లాయర్?ను కోర్టు నిలదీసింది. ఎన్యూమరేటర్లు, ప్రభుత్వం, కేంద్రం ఎవరికీ లేని నొప్పి మీకెందుకని ప్రశ్నించింది. బీసీ రిజర్వేషన్ల కేసు కొట్టివేత: స్థానిక ఎన్నికల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్ల అంశంపై ఏపీ ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌ను సుప్రీంకోర్టు కొట్టివేసింది. బీసీలకు 34 శాతం రిజర్వేషన్లపై హైకోర్టు తీర్పును సుప్రీంకోర్టు సమర్థించింది. 34 శాతం కోటాతో మొత్తం రిజర్వేషన్లు 50 శాతం పరిమితిని దాటుతున్నాయంటూ ఏపీ ప్రభుత్వం జారీ చేసిన రెండు జీవోలను హైకోర్టు ఇటీవల కొట్టివేసిన సంగతి తెలిసిందే. దీంతో రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించగా, హైకోర్టు తీర్పులో జోక్యం చేసుకునేందుకు జస్టిస్ దీపాంకర్ దత్తా ధర్మాసనం నిరాకరించింది. డెడికేటెడ్ కమిషన్ నివేదిక అమలు చేస్తున్నామని ప్రభుత్వ న్యాయవాది చెప్పగా, ఎక్కడ ఉందని జస్టిస్ దీపాంకర్‌దత్త ధర్మాసనం ప్రశ్నించింది. నివేదిక ఆధారంగా ఫ్యామిలీ డేటాను పరిగణనలోకి తీసుకుంటారని ధర్మాసనం వ్యాఖ్యానించగా, నివేదిక ఇంకా ప్రభుత్వం వద్ద పెండింగ్‌లో ఉందని ప్రభుత్వ న్యాయవాది ముకుల్ రోహత్గీ వివరించారు. ఫ్యామిలీ డేటాను డెడికేటెడ్ కమిషన్ నుంచి తీసుకున్నట్లు తెలిపారు. నివేదిక ఆమోదం లేకుండా డేటా తీసుకోవడంలో హైకోర్టు కారణం సరిగానే ఉందన్న సుప్రీంకోర్టు రాష్ట్ర ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌ను డిస్మిస్ చేసింది.

జనసేన ఎమ్మెల్యే బాలరాజుపై పవన్ కల్యాణ్ సీరియస్..

-మొదటిపేజీ తరువాయి

రావడంతో ఈ వ్యవహారాన్ని అధిష్ఠానం సీరియస్‌గా తీసుకుంది. గతంలోనే బాలరాజును పార్టీ కార్యాలయానికి పిలిపించి, గిరిజన ప్రజలకు పారదర్శకమైన, నీతివంతమైన పాలన అందించాలని, వారి సేవకే అంకితం కావాలని పవన్ కల్యాణ్ వ్యక్తిగతంగా సూచించారు. అయినప్పటికీ ఆయన ప్రవర్తనలో మార్పు రాకపోవడంపై పవన్ తీవ్ర అసహనం, విసుగుతో ఉన్నట్లు పార్టీ ప్రకటనలో పేర్కొన్నారు. ఓవైపు ‘అడవితల్లి బాట’ వంటి కార్యక్రమాల ద్వారా గిరిజన ప్రాంతాల అభివృద్ధికి పార్టీ కృషి చేస్తుంటే, అదే గిరిజన ప్రాంతం నుంచి ఎన్నికైన ప్రజాప్రతినిధి వ్యవహారశైలిపై వస్తున్న ఆరోపణలు పార్టీకి ఇబ్బందికరంగా మారాయి. ఈ నేపథ్యంలోనే పవన్ కల్యాణ్ ఈ విచారణకు ఆదేశించినట్లు తెలుస్తోంది. ఈ కమిటీ క్షేత్రస్థాయిలో విచారణ జరిపి, వాస్తవాలను నిగ్గు తేల్చి, పార్టీ అధ్యక్షుడికి నివేదిక సమర్పించనుంది. ఆ నివేదిక ఆధారంగా ఎమ్మెల్యే చిర్రి బాలరాజుపై తదుపరి చర్యలు ఉంటాయని జనసేన పార్టీ స్పష్టం చేసింది. దీంతో బాలరాజు రాజకీయ భవిష్యత్తుపై ఉత్కంఠ నెలకొంది.

వెలిగొండ పూర్తి ఫలాలు అందించేందుకు అడుగులు

-మొదటిపేజీ తరువాయి

వేసినప్పటికీ, ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా రూ.9,081.30 కోట్లకు ఉన్న అంచనా వ్యయాన్ని తాజా పరిస్థితులకు అనుగుణంగా సవరించాల్సి ఉంది. ప్రాజెక్టు మొత్తం వ్యయాన్ని రూ.14,432 కోట్లకు సవరించేలా ప్రతిపాదనలతో వెలిగొండ ప్రాజెక్టు అధికారులు చీఫ్ ఇంజినీర్ల కమిటీకి నివేదిక సమర్పించారు. కమిటీ పరిశీలన అనంతరం ప్రతిపాదన ప్రభుత్వానికి పంపిస్తారు. రెండో దశలో ఉమ్మడి ప్రకాశం, కడప, నెల్లూరు జిల్లాల పరిధిలోని 3,28,300 ఎకరాల ఆయకట్టుకు నీళ్లిచ్చేలా పనులు పూర్తి చేయాల్సి ఉంది.

రూ.941 కోట్లతో తొలిదశ ఆయకట్టుకు నీరు

వెలిగొండ నుంచి నల్లమలసాగర్ జలాశయానికి ఇప్పటికే కొంతమేర నీరు తరలించారు. జలజీవన్ మిషన్ పథకం? కింద చేపట్టిన తాగునీటి సరఫరా ప్రాజెక్టును వేసవి కాలం నాటికి పూర్తి చేయాలనే సంకల్పంతో అడుగులు వేస్తున్నారు.

తొలిదశలో 1,19,000 ఎకరాల ఆయకట్టుకు నీరు ఇచ్చేందుకు డిస్ట్రిబ్యూటరీలు, పిల్ల కాలువలు, మైనర్లు, ఫీల్డ్ ఛానళ్లు ఏర్పాటు చేయాలి. నల్లమలసాగర్ నుంచి తీగలేరు కాలువ, గొట్టిపడియ, తూర్పు ప్రధాన కాలువ నీళ్లు తీసుకెళతాయి. ఇందులో తీగలేరు కాలువ 48.30 కిలోమీటర్లకు గాను ఇంకో అర కిలో మీటర్ మేర తవ్వాల్సి ఉంది. కాలువపై 72 కట్టడాలకు 40 నిర్మాణాలు పూర్తయ్యాయి. 62,000 ఎకరాల ఆయకట్టుకు నీరిచ్చే ఈ కాలువ నిర్మాణం, డిస్ట్రిబ్యూటరీల ఏర్పాటుకు 424.53 ఎకరాలు సేకరించాల్సి ఉంది. గొట్టిపడియ కాలువ నిర్మాణం 11.40 కిలో మీటర్ల మేర పూర్తయింది. కేవలం చిన్న చిన్న పనులు మాత్రమే పెండింగులో ఉన్నాయి. తొలిదశలో తూర్పు ప్రధాన కాలువ 44.625 కిలోమీటర్ల దూరం వరకు పరిగణనలోకి వస్తుంది. ఇందులో 44.025 కిలో మీటర్ల మేర తవ్వకం పూర్తయింది. 48 కట్టడాల్లో ఇంకా 30 నిర్మించాల్సి ఉంది. అలాగే 952.18 ఎకరాల భూమి సేకరించాల్సి ఉంది. రెండవ దశకు రూ. 1,906 కోట్లు: వెలిగొండ రెండవ దశ ప్రాజెక్టులో భాగంగా ఉమ్మడి ప్రకాశం, నెల్లూరు, కడప జిల్లాల పరిధిలోని 3,28,300 ఎకరాలకు నీరందించేందుకు పనులు పూర్తి చేయాల్సి ఉంది. ఇందులో నల్లమలసాగర్ జలాశయం నుంచి ప్రారంభమయ్యే తూర్పు ప్రధాన కాలువ కిందే 2.5 లక్షల ఎకరాలకు సాగునీరు అందుతుంది. 86 కిలోమీటర్ల మేర పొడవున్న ఈ కాలువలో కేవలం 3 కిలోమీటర్ల మేర తవ్వకం మాత్రమే మిగిలి ఉంది. బ్రాంచి కాలువల విషయానికొస్తే, మొత్తం 244 కిలోమీటర్లలో 31 కిలోమీటర్ల మేర పనులు పూర్తి చేయాల్సి ఉంది. అదనంగా ప్రధాన కాలువపై 75 నిర్మాణాలు, బ్రాంచి కాలువలపై 634 కట్టడాల పనులు చేపట్టాల్సి ఉంది. 60,300 ఎకరాలకు సాగునీరు అందించాలనే ఉద్దేశంతో నిర్మిస్తున్న పశ్చిమ బ్రాంచి కాలువలో 30 కట్టడాలు పూర్తి కావాల్సి ఉంది.

34 శాతం బీసీ వర్గాలకు సాధ్యమేనా

రాజమండ్రి : ఏపీ రాజకీయం మళ్లీ పాత పద్ధతిలోకే వెళ్లింది. సుప్రీంకోర్టు విధించిన 50 శాతం రిజర్వేషన్ పరిమితి , క్రిష్ణమూర్తి కేసు తీర్పు ఆధారంగా రూపొందించిన ట్రి పుల్ టెస్ట్ విధానాన్ని అధిగమించడం అంత తేలిక కాదు అని తెలిసినప్పటికీ, ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా 34% లేదా అంతకంటే ఎక్కువ రిజర్వేషన్ల ప్రతిపాదనతో జీవోలు తీసుకువచ్చింది. చట్టపరంగా నిలబడదని అందరికీ తెలుసు. హైకోర్టులో ఇటువంటి నిర్ణయాలు సమీక్షకు వచ్చినప్పుడు 50 శాతం పరిమితి దాటకూడదని స్పష్టం కావడం దీనికి ప్రధాన నిదర్శనం. దీనివల్ల రిజర్వేషన్ల అంశం న్యాయస్థానాల్లో చిక్కుకోవడం, చివరికి పాత పద్ధతిలోనే ఎన్నికలు జరగడం లేదా ఆలస్యం కావడం పరిపాటిగా మారింది.అయితే, సాధ్యం కాదని తెలిసినా రాజకీయ పార్టీలు ఈ తప్పును పదే పదే ఎందుకు చేస్తాయి? అనేదే అసలు ప్రశ్న. దీని వెనుక ప్రధాన కారణం రాజకీయ క్రెడిట్ దక్కించుకోవడం , నెపం ప్రత్యర్థులపైకి నెట్టేయడం . 50 శాతానికి పైగా ఉన్న బీసీ జనాభా సింహభాగాన్ని ఆకట్టుకోవడానికి ప్రతీ అధికార పార్టీ తాము బీసీలకు గరిష్ట స్థాయిలో స్థానిక పదవులు ఇస్తున్నామనే భావనను కల్పించడానికి ప్రయత్నిస్తుంది. ఆ తర్వాత కోర్టులు ఆ నిర్ణయాన్ని కొట్టివేస్తే, మేము ఇవ్వడానికి సిద్ధపడ్డాము కానీ కో ప్రత్యర్థి పార్టీలు వేసిన పిటిషన్ల వల్ల రద్దయ్యాయి అంటూ తమ తప్పును దాచుకునేందుకు , ప్రత్యర్థులను బీసీ వ్యతిరేకులు గా చిత్రీకరించేందుకు ఈ డ్రామా ఉపయోగపడుతుంది. గతంలో వైసీపీ ప్రభుత్వం హయాంలోనూ సరిగ్గా ఇదే తరహా పరిణామాలు చోటుచేసుకున్నాయి. 34% రిజర్వేషన్ జీవోలు తేవడం, అది కోర్టుల్లో రద్దు కావడం, ఆపై 24% కు తగ్గించి ఎన్నికలు నిర్వహించారు. ఇప్పుడు టీడీపీ నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం కూడా అదే తరహా నిర్ణయాలతో ముందుకు వెళ్తోంది. ఇక తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం విషయంలోనూ కుల గణన, బీసీ రిజర్వేషన్ల పెంపు హామీల చుట్టూ ఇవే న్యాయపరమైన సవాళ్లు దాగి ఉన్నాయి. చట్టపరమైన వెసులుబాటు , సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసన తీర్పుల పరిమితిపై స్పష్టత ఉన్నప్పటికీ ఏ పార్టీ కూడా నిజం చెప్పే సాహసం చేయడం లేదు. ఒకవేళ పొలిటికల్ పార్టీలకు బీసీలకు న్యాయం చేయాలనే నిజమైన కట్టుబడి ఉంటే, చట్టపరమైన రిజర్వేషన్ల శాతం కోసం కోర్టులను ఆశ్రయించి కాలయాపన చేయడం కంటే పార్టీ బి-ఫామ్‌ల కేటాయింపులో తమ నిజాయితీని నిరూపించుకోవచ్చు. మునిసిపాలిటీలు, జెడ్పీటీసీ, ఎంపీటీసీలు లేదా కార్పొరేషన్ ఎన్నికల్లో చట్టబద్ధంగా వచ్చే రిజర్వేషన్ శాతానికి అదనంగా, పార్టీల తరఫున జనరల్ స్థానాల్లోనూ బీసీ అభ్యర్థులకే టికెట్లు ఇచ్చి గెలిపించే వెసులుబాటు రాజకీయ పార్టీలకు ఉంది. కానీ ఏ పార్టీ కూడా జనరల్ స్థానాలను బీసీలకు ఇచ్చేందుకు సిద్ధపడదు. భ్రమ. నేను 360 డిగ్రీల కోణంలో అందరినీ గమనిస్తున్నాను” అని హెచ్చరించారు. ప్రజాసేవకుడిగా ప్రజల బాగోగులే తనకు ముఖ్యమని, దేశభక్తిని, రాష్ట్రంపై

సీట్ల సర్దుబాటు ఎలా

భ్రమ. నేను 360 డిగ్రీల కోణంలో అందరినీ గమనిస్తున్నాను” అని హెచ్చరించారు. ప్రజాసేవకుడిగా ప్రజల బాగోగులే తనకు ముఖ్యమని, దేశభక్తిని, రాష్ట్రంపై అభిమానాన్ని పిల్లలకు చిన్నతనం నుంచే నేర్పించాలని కోరారు. అంతిమంగా, ఆర్థిక అసమానతలు లేని సమాజాన్ని నిర్మించడమే తన ఆశయమని చంద్రబాబు పునరుద్ఘాటించారు.**విజయవాడ :** ఆంధ్రప్రదేశ్‌లో స్థానిక సంస్థల ఎన్నికల నగారా మోగనున్న వేళ, అధికార ఎన్డీయే కూటమిలో సీట్ల సర్దుబాటు అత్యంత సంక్లిష్టమైన ఘట్టంగా మారింది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఉండవల్లిలో సమావేశమై పొత్తులు, మేయర్, జెడ్పీటీసీ, చైర్‌పర్సన్ స్థానాల విభజనపై సుదీర్ఘంగా చర్చించారు. అసెంబ్లీ , పార్లమెంట్ ఎన్నికల్లో అగ్రనేతలు ఇద్దరూ కలిసి ఒక నిర్ణయం తీసుకుంటే నియోజకవర్గ స్థాయి వరకు కేడర్ క్రమశిక్షణతో పనిచేసింది. కానీ, గ్రామీణ, పట్టణ స్థాయి పోలింగ్ బూత్‌ల వద్ద ముఖాముఖి తలపడే స్థానిక పోరులో కేవలం బాబు-పవన్‌ల భేటీలు, పిలుపులు కింది స్థాయి శ్రేణులను పూర్తిగా ఒకే తాటిపైకి తేగలవా అనేది ఇప్పుడు ఏపీ రాజకీయంలో అసలైన ప్రశ్న.శాసనసభ ఎన్నికల్లో 21 స్థానాల్లో పోటీ చేసి 100% స్ట్రైక్ రేట్ సాధించిన తర్వాత జనసేన కేడర్ ఆత్మవిశ్వాసం, ఆకాంక్షలు ఆకాశాన్ని తాకాయి. సార్వత్రిక ఎన్నికల సమయాన రాష్ట్ర ప్రయోజనాల కోసం 21 సీట్లకే పరిమితమయ్యామని, స్థానిక సంస్థల ఎన్నికల్లో మాత్రం తమ ఆత్మగౌరవానికి భంగం కలగనివ్వబోమని పవన్ కళ్యాణ్ తో పాటు జనసేన ముఖ్య నేతలు స్పష్టమైన సంకేతాలు ఇచ్చారు. గ్రామీణ ప్రాంతాల్లో వార్డు సభ్యులు, సర్పంచులు, ఎంపీటీసీ, జెడ్పీటీసీ స్థానాల్లో జనసేన గ్రాఫ్ బలంగా ఉందని, అసెంబ్లీ ఎన్నికల నాటి ఫార్ములా ఇక్కడ వర్తించదని కేడర్ ఇప్పటికే తెగేసి చెబుతోంది. 30 శాతానికి పైగా స్థానాలు దక్కించుకోవడం ద్వారా క్షేత్రస్థాయిలో సొంత నాయకత్వాన్ని బలపరుచుకోవాలని జనసేన పట్టుబడుతోంది. అటు తెలుగుదేశం పార్టీకి గ్రామీణ ఏపీలో ఐదు దశాబ్దాల బలమైన ఓటు బ్యాంకు, బూత్ స్థాయి బలగాలు ఉన్నాయి. గత ఐదేళ్లుగా వైఎస్సార్‌సీపీ వేధింపులు ఎదుర్కొని, స్థానికంగా పార్టీ జెండాను నిలబెట్టిన టీడీపీ గ్రామ స్థాయి నేతలు



ఈసారి ఎలాగైనా పదవులు చేజిక్కించుకోవాలని ఆరాటపడుతున్నారు. చంద్రబాబు ఎన్ని సర్దుబాట్లు చెప్పినా.. తమకు దక్కాల్సిన సర్పంచ్, ఎంపీటీసీ లేదా కౌన్సిలర్ సీటును జనసేనకో, బీజేపీకో కేటాయిస్తే ఊరుకునే పరిస్థితి క్షేత్రస్థాయి టీడీపీ నేతల్లో లేదు. ఒకవేళ పార్టీ నుంచి అధికారికంగా బి-ఫామ్ రాకపోయినా 'రెబెల్స్'గా అభ్యర్థులను దింపడానికో లేదా స్వతంత్రంగా పోటీ చేయడానికో స్థానిక టీడీపీ శ్రేణులు వెనుకాడేలా లేవు. ప్రతిపక్ష వైఎస్సార్‌సీపీ ఈ కూటమిలోని అసమ్మతిని అనుకూలంగా మార్చుకోవడానికి వేచి చూస్తోంది. నియోజకవర్గ స్థాయిలో చంద్రబాబు, పవన్ ఎంత మైత్రిని ప్రదర్శించినా, పంచాయతీ, వార్డు స్థాయిలో కుటుంబాలు, పాత కక్షలు, వ్యక్తిగత ప్రాబల్యాలే గెలుపోటములను శాసిస్తాయి. కూటమిలో సీటు దక్కని టీడీపీ లేదా జనసేన అసంతృప్త నేతలు తిరుగుబాటు అభ్యర్థులుగా పోటీ చేస్తే ఓట్లు చీలిపోవడం ఖాయం. ఆ చీలిక ద్వారా తాము పుంజుకోవచ్చని వైఎస్సార్‌సీపీ ఆశిస్తోంది. ఈ రకమైన సాంప్రదాయ స్థానిక వైరుధ్యాలను అగ్రనేతలు పైస్థాయి నుంచి నియంత్రించడం దాదాపు అసాధ్యమనే చెప్పాలి.ఈ క్లిష్ట పరిస్థితిని ఎదుర్కొనేందుకు చంద్రబాబు బలం ఉన్న చోట మిత్రపక్షానికే ప్రాధాన్యం అనే ఫార్ములాను ప్రతిపాదించారు. అయితే, ఒక నిర్దిష్ట పంచాయతీలో లేదా వార్డులో టీడీపీకి ఎక్కువ బలముందా, లేక జనసేనకు ఉందా అని తేల్చడం కత్తిమీద సాము లాంటిది. పార్టీ కమిటీల నిర్వహణ, ఉమ్మడి సర్వేలు, నామినేటెడ్ పదవుల హామీలతో అసంతృప్తిని చల్లార్చాలని బాబు-పవన్ ప్రయత్నిస్తున్నప్పటికీ, అధికారం తలుపు తడుతుతున్న వేళ పదవుల కోసం ద్వితీయ శ్రేణి నేతల మధ్య పోటీ రాపిడికి దారితీస్తోంది. రాష్ట్రస్థాయిలో చంద్రబాబు, పవన్ కళ్యాణ్‌ల ఐక్యత ఎంత పటిష్టంగా ఉన్నప్పటికీ, స్థానిక ఎన్నికలు అనేది పూర్తిగా కింది స్థాయి నాయకుల ఉనికి, భవిష్యత్తుకు సంబంధించిన అంశం. పంచాయతీ, మున్సిపాలిటీ స్థాయిలో చోటుచేసుకునే ఫ్రెండ్లీ ఫైట్ మిట్లు పెట్టడం, జెండా ఎగరేయడం, కొత్త పార్టీ అని ప్రకటించేయడం ఇంత సులువైన వ్యవహారమా? అనే ప్రశ్నలు సామాన్య ప్రజల నుంచి గట్టిగా వినిపిస్తున్నాయి. కొత్త పార్టీల స్థాపన వెనుక ప్రధానంగా మూడే మూడు అంశాలు కనిపిస్తున్నాయి. మొదటిది రిటైర్మెంట్ పొలిటికల్ అంబిషన్ , రెండోది సామాజిక వర్గాల ఆత్మగౌరవ పోరాటాలు , మూడోది ప్రధాన పార్టీల్లో అవకాశాలు దక్కక సొంత దుకాణం తెరవడం! కానీ, క్షేత్రస్థాయిలో ఒక రాజకీయ పార్టీని స్థాపించి, దానిని జిల్లాల వారీగా, మండలాల వారీగా కేడర్‌తో నిర్మించడం, భారీ ఎత్తున ఎన్నికల వ్యయాన్ని తట్టుకోవడం ఎంత సంక్లిష్టమైన విషయమో ఈ కొత్త నేతలు గుర్తించలేకపోతున్నారనే విమర్శలు ఉన్నాయి. కేవలం టివి డిబేట్లు, సోషల్ మీడియా క్లిప్పింగులతో ఎన్నికల్లో నెగ్గుకురావచ్చనే భ్రమలోనే ఈ కొత్త పార్టీల హడావుడి సాగుతోంది.ఇక అసలైన ప్రశ్నకు వస్తే.. ఈ కొత్త రాజకీయ వేదికల్లో ఒక్కటైనా ప్రధాన పార్టీలైన తెలుగుదేశం , వైఎస్సార్‌సీపీ లేదా కూటమిలో భాగమైన జనసేన ఓటు బ్యాంకును చీల్చగలదా? దీనికి సమాధానం ఖచ్చితంగా లేదు అనే వస్తోంది. ఆంధ్రప్రదేశ్ ముఖాముఖి రాజకీయాలకు అలవాటుపడిన రాష్ట్రం. ఇక్కడ ఓటరు చాలా స్పష్టంగా

ఏపీలో కొత్త పార్టీకి స్పేస్ ఉందా

విజయవాడ : ఏపీ రాజకీయం ఎప్పుడూ వేడిమీదే ఉంటుంది. అయితే ఇటీవల కాలంలో ఏపీ పొలిటికల్ స్క్రీన్‌పై సరికొత్త ట్రెండ్ కనిపిస్తోంది. జడ శ్రవణ్ కుమార్, రిటైర్డ్ ఐఏఎస్ విజయకుమార్, బీసీవై పార్టీ అధినేత రామచంద్ర యాదవ్, మాజీ ఐపీఎస్ అధికారి ఏబీ వెంకటేశ్వరరావు, మాజీ సీబీఐ జాయింట్ డైరెక్టర్ ఎం. నాగేశ్వరరావు, కేకే సర్వేస్ కొండేటి కిరణ్.. చివరికి వైఎస్సార్‌సీపీ నుంచి దూరమైన రాజ్యసభ మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి వరకు కొత్త రాజకీయ వేదికలు, పార్టీలు లేదా స్వతంత్ర రాజకీయం వైపు ప్రయాణిస్తుండటం చర్చనీయాంశమవుతోంది. అసలు ఏపీలో రాజకీయం అంటే అంత సింపుల్ అయిపోయిందా?

కమల్ అమృత్ వాణి-281



పరకార్యేం యశో లబ్ధుః స్వరంతో న తు మన్యతే
యుః శ్రేయుః పరకర్మణాం దదాతి స మహాన్ స్మృతుః॥
తాత్పర్యం: ఒక పని విజయవంతమైనప్పుడు అందులో భాగస్వాములైన ప్రతి ఒక్కరి కృషిని గుర్తించడం గొప్ప సంస్కారం.మనతో కలిసి పనిచేసిన వారి పాత్రను మరచిపోకూడదు.కీర్తి మొత్తం తనకే చెందాలని కోరుకునే మనసు సహకారాన్ని బలహీనపరుస్తుంది. ఇతరుల ప్రతిభను వెలుగులోకి తీసుకురావడం వారి ఆత్మవిశ్వాసాన్ని పెంచుతుంది. తన విజయానికి తోడ్పడిన చేతులను గుర్తించిన వ్యక్తి విజయాన్ని మాత్రమే కాదు..మంచి మనుషుల హృదయాలను కూడా సంపాదిస్తాడు.

✍కమలేకర్ నాగేశ్వర్ రావు 'కమల్'

రాహుల్ గాంధీపై వచ్చిన ఆరోపణలపై విచారణ జరపాలి

-మహిళా పోలీసు అధికారిణికి సంబంధించిన వీడియోలపై నిష్పాక్షిక విచారణ కోరిన బీజేపీ మహిళా మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుష్మ

వేంపల్లె అక్టోబరు 9 (కదిలించే వార్త):

న్యూఢిల్లీలో జరిగిన నిరసన కార్యక్రమంలో విధులు నిర్వహిస్తున్న మహిళా పోలీసు అధికారిణికి సంబంధించిన ఘటనపై ప్రచారంలో ఉన్న ఆరోపణలపై చట్టప్రకారం నిష్పాక్షిక విచారణ జరిపించాలని బీజేపీ మహిళా మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుష్మ కోరారు. ఈ మేరకు శుక్రవారం వేంపల్లె పట్టణ సీఐ టి. నరసింహులుకు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా సుష్మ మాట్లాడుతూ రాహుల్ గాంధీ మహిళా పోలీసు అధికారిణి పట్ల అనుచితంగా ప్రవర్తించారంటూ ఆరోపణలు వ్యక్తమవుతున్న వీడియో దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో ప్రచారమవుతున్నాయని తెలిపారు. ఈ ఘటనకు సంబంధించిన వాస్తవాలను వెలికితీసేందుకు సమగ్ర విచారణ జరిపించాలని కోరారు.సంఘటనకు సంబంధించిన వీడియో రికార్డింగ్‌లు, సీసీటీవీ దృశ్యాలు, ఇతర ఎలక్ట్రానిక్ ఆధారాలను సేకరించి పరిశీలించాలని విజ్ఞప్తి చేశారు. విచారణలో నేరం జరిగినట్లు నిర్ధారణ అయితే భారతీయ న్యాయ సంహిత--2023తో పాటు వర్తించే చట్టాల ప్రకారం ఎఫ్ఐఆర్ నమోదు చేసి తగిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.వ్యక్తుల సామాజిక, రాజకీయ హోదాలతో సంబంధం లేకుండా చట్టప్రకారం విచారణ జరిపి, ఆధారాల మేరకు చర్యలు తీసుకోవాలని సుష్మ విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో వేంపల్లె మండల మహిళా మోర్చా అధ్యక్షురాలు మాధవి, ఉపాధ్యక్షురాలు శ్రావణి, వృషభాచలేశ్వర ఆలయ కమిటీ సభ్యుడు సునీల్ కుమార్,



టీడీపీ నాయకులు మల్లికార్జున, శ్రీను, చరణ్ తదితరులు పాల్గొన్నారు.

దసరా సంబరాల్లో సందడి చేసిన చైతన్య విద్యార్థులు

-వేంపల్లి చైతన్య హైస్కూల్‌లో ముందస్తు దసరా వేడుకలు

వేంపల్లె అక్టోబర్ 9 (కదిలించే వార్త):

వేంపల్లెలోని చైతన్య హైస్కూల్‌లో ముందస్తు దసరా వేడుకలను విద్యార్థులు ఉత్సాహంగా జరుపుకున్నారు. సంప్రదాయ దుస్తులు, ఆకట్టుకునే వేషధారణలు, నృత్యాలు, నాటికలతో పాఠశాల ప్రాంగణం పండుగ శోభను సంతరించుకుంది.ఈ సందర్భంగా చిన్నారుల నుంచి ఉన్నత తరగతుల విద్యార్థుల వరకు వివిధ సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొని తమ ప్రతిభను చాటుకున్నారు. విభిన్న పాత్రల వేషధారణలు, నృత్యాలు, స్కిట్లు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. విద్యార్థుల ఉత్సాహభరితమైన ప్రదర్శనలతో పాఠశాలలో సందడి నెలకొంది.ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ బి. చక్రపాణి రెడ్డి మాట్లాడుతూ.. దసరా పండుగ చెడుపై మంచి





సాధించిన విజయానికి ప్రతీక అని తెలిపారు. పండుగల వెనుక ఉన్న సాంస్కృతిక, ఆధ్యాత్మిక విశిష్టతను విద్యార్థులు తెలుసుకోవాలని, మన సంస్కృతి, సంప్రదాయాలను గౌరవించాలని సూచించారు.చదువుతో పాటు సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొనడం ద్వారా విద్యార్థుల్లో సృజనాత్మకత, ఆత్మవిశ్వాసం, వ్యక్తిత్వ వికాసం పెంపొందుతాయని పేర్కొన్నారు. వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేసిన విద్యార్థులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

నారాయణ పాఠశాలలో ఘనంగా ముందస్తు దసరా ఉత్సవాలు



పులివెందుల కదిలించే వార్త అక్టోబర్ 9

పులివెందుల లోని నారాయణ పాఠశాలలో దసరా పండుగను పురస్కరించుకుని ముందస్తుగా దసరా ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు సంప్రదాయ దుస్తులు ధరించి, భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు, దసరా పండుగ విశిష్టతను ప్రతిబింబించేలా వివిధ కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

-ఈ కార్యక్రమంలో ఏ జి ఎమ్ కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ

చెడు మీద మంచి సాధించిన విజయానికి ప్రతీకగా జరుపుకునే విజయదశమి పండుగ గొప్పతనాన్ని ఉపాధ్యాయులు విద్యార్థులకు వివరించారు. అమ్మవారి ఆరాధన, దసరా పండుగ ప్రాముఖ్యత, ధర్మం, సత్యం, న్యాయం వంటి విలువల గురించి తెలియజేశారు. అనంతరం విద్యార్థులు బాలాత్రిపుర సుందరి, గాయత్రి, లలితా దేవి, సరస్వతి, మహాలక్ష్మి, అన్నపూర్ణ, దుర్గాదేవి, మహిషాసురమర్దిని, రాజరాజేశ్వరి దేవి వేశాధారణలు అహుతులను ఎంతగానో ఆకట్టుకున్నాయి, అనంతరం విద్యార్థుల సంస్కృతి కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి . పాఠశాల ప్రిన్సిపాల్ హరిత వెన్నపూస మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థుల్లో భారతీయ సంస్కృతి, సంప్రదాయాల పట్ల అవగాహన పెంపొందడంతో పాటు ఐక్యత, క్రమశిక్షణ, సృజనాత్మకత వంటి లక్షణాలు అభివృద్ధి చెందుతాయని పేర్కొన్నారు. పండుగ వాతావరణంలో పాఠశాల సందడిగా మారింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

పులివెందులలో హెచ్ఆర్ఏజే ఆత్మీయ సమావేశం

-ప్రజా హక్కుల పరిరక్షణే లక్ష్యమన్న జిల్లా అధ్యక్షుడు ముని యాదవ్





పులివెందుల కదిలించే వార్త అక్టోబర్ 9

కడప జిల్లా హ్యూమన్ రైట్స్ అసోసియేషన్ ఫర్ జస్టిస్ సభ్యుల ఆత్మీయ సమావేశం పులివెందుల పట్టణంలోని శివ సాయి కళ్యాణ మండపంలో శుక్రవారం ఘనంగా జరిగింది. ఈ సమావేశానికి కడప జిల్లా అధ్యక్షులు మేకల ముని యాదవ్, అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నేటి సమాజంలో సామాన్య ప్రజలు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నా రని, వారికి రాజ్యాంగం కల్పించిన హక్కులను కొందరు అధికారులు కాలరాస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల హక్కుల పరిరక్షణే ప్రధాన లక్ష్యంగా "హెచ్ఆర్ఏజే" పనిచేస్తుందని తెలిపారు. విద్య, వైద్యం, సంక్షేమ పథకాల అమలుతో పాటు ప్రజలు ఎదుర్కొంటున్న ప్రతి సమస్యను తెలుసుకొని పరిష్కరించేందుకు తమ సంస్థ ముందుంటుందన్నారు. అధికార దుర్వినియోగానికి పాల్పడకుండా అధికారులు ప్రజల పక్షాన నిలబడాలని కోరారు. ప్రజలకు న్యాయం జరిగే వరకు తమ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ప్రొద్దుటూరుకు చెందిన సభ్యులు రాకేష్, ఆనంద్, పులివెందుల నియోజకవర్గ అధ్యక్షుడు మహమ్మద్ షఫీ, వేంపల్లి మండల అధ్యక్షుడు దివాకర్ రెడ్డి, సింహాద్రిపురం మండల అధ్యక్షుడు యుగంధర్ రెడ్డి, పులివెందుల టౌన్ అధ్యక్షుడు మునివర్ధన్, వేముల మండల అధ్యక్షుడు గంగాధర్, నియోజకవర్గ మీడియా కన్వీనర్ విమల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

చౌడేశ్వరి మహాలక్ష్మికి విశేష పూజలు

-దేవి శరన్నవరాత్రుల మహోత్సవాలకు ఆహ్వానం

పులివెందుల కదిలించే వార్త అక్టోబర్ 9



పులివెందుల పట్టణములో బ్రాహ్మణ పల్లి రోడ్డు చౌడమ్మ వీధిలో కొలువైన శ్రీ రామలింగ చౌడేశ్వరి దేవి దేవస్థానములో అమ్మవారికి శుక్రవారము సందర్భముగా ఆలయ ప్రధాన అర్చకులు మఠం ప్రవీణ్ స్వామి వారు అమ్మవారికి విశేష పంచామృతములు,సుగంధ ద్రవ్యాభిషే కము,కుంకుమార్చన ,రాహుకేతు పూజలు నిర్వహించారు, శుక్రవారము కావున భక్తులు అధిక సంఖ్యలో అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ నెల 11 నుండి 20 వరకు జరుగు దశరా శరన్నవరాత్రుల మహోత్సవములు సందర్భముగా అమ్మవారికి ప్రతి రోజు ఉదయం అభిషేకములు సాయంత్రము కుంకుమార్చనలు పల్లకి సేవలు నిర్వహిస్తున్నారని ఆలయ ప్రధాన అర్చకులు మఠం ప్రవీణ్ స్వామి,ఆలయ నిర్వాహకులు రాజేంద్ర ప్రసాద్ తెలిపారు.అభిషేకము చేయదలచిన భక్తాదులు ముందుగా ఆలయ ప్రధాన అర్చకులు మఠం ప్రవీణ్ స్వామి ని 9550400255 సంప్రదించి మీ పేరు నమోదు చేసుకోగలరు అని తెలిపారు.

కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీనామా చేయాలి

-ఈవీఎంలకు బదులుగా బ్యాలెట్ పేపర్లతో ఎన్నికలు నిర్వహించాలి

-కాంగ్రెస్ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి డిమాండ్

వేంపల్లె అక్టోబరు 9 (కదిలించే వార్త):

కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ వెంటనే రాజీనామా చేయాలని, రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో ఈవీఎంలకు బదులుగా బ్యాలెట్ పేపర్లను ఉపయోగించాలని రాజ్యసభ మాజీ సభ్యుడు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం వేంపల్లెలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.ప్రజాస్వామ్యానికి ఎన్నికలు ప్రాణవాయువు వంటివని, ఎన్నికలు స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా జరిగినప్పుడే ప్రజాస్వామ్యం బలోపేతమవుతుందని తులసిరెడ్డి పేర్కొన్నారు. ఎన్నికలను నిర్వహించే ఎన్నికల సంఘం స్వతంత్రంగా వ్యవహరించాలని, ప్రజల్లో విశ్వసనీయతను కలిగి ఉండాలని అన్నారు. ఓటర్ల జాబితాలు ఎలాంటి అవకతవకలకు తావులేకుండా ఉండాలని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడంతోపాటు అనర్హులకు జాబితాలో చోటు ఉండకూడదని అభిప్రాయపడ్డారు.ప్రస్తుత ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ హయాంలో ఎన్నికల సంఘం స్వతంత్రంగా వ్యవహరించడం లేదని, కేంద్ర ప్రభుత్వానికి అనుకూలంగా పనిచేస్తోందని తులసిరెడ్డి ఆరోపించారు. ఓటర్ల జాబితాల్లో లోపాలు ఉన్నాయని విమర్శించారు. ఎన్నికల సంఘం నిర్ణయాలు రాజ్యాంగంలోని ఆర్టికల్ 324, ఎన్నికల సంఘం చట్టం-2023 నిబంధనలకు అనుగుణంగా ఉండాలని పేర్కొన్నారు. ఇతర ఎన్నికల కమిషనర్ల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోకుండా ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకుంటున్నారన్నది తన అభ్యంతరమని తెలిపారు. ఎన్నికల సంఘంపై ప్రజల్లో విశ్వాసం నిలబెట్టేందుకు జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.బ్యాలెట్ పేపర్లతో పోలిస్తే ఈవీఎంల ద్వారా ఎన్నికల నిర్వహణలో ఖర్చు, శ్రమ తగ్గడం, ఓట్ల లెక్కింపు వేగంగా జరగడం, చెల్లని ఓట్లు తగ్గడం వంటి ప్రయోజనాలు ఉన్నాయని తులసిరెడ్డి అంగీకరించారు. అయితే, ఈవీఎంల విశ్వసనీయతపై ప్రజల్లో అనుమానాలు ఉన్నాయని పేర్కొంటూ, రాబోయే లోక్‌సభ, శాసనసభ ఎన్నికలను బ్యాలెట్ పేపర్ల ద్వారానే నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు.అమెరికా, బ్రిటన్, జపాన్, జర్మనీ, ఆస్ట్రేలియా, కెనడా, ఇటలీ, ఫిన్లాండ్, నెదర్లాండ్స్, నార్వే, మలేషియా, స్వీడన్ తదితర దేశాల్లో బ్యాలెట్ పేపర్ల వినియోగాన్ని ఉదహరించారు. కొన్ని దేశాలు గతంలో ఈవీఎంలను ఉపయోగించి, అనంతరం వాటి వినియోగాన్ని నిలిపివేశాయని తెలిపారు. బీజేపీ సీనియర్ నాయకుడు ఎల్.కె. అద్వానీ, డాక్టర్ సుబ్రహ్మణ్యస్వామి, టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు, వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గతంలో ఈవీఎంలపై అనుమానాలు వ్యక్తం చేసిన విషయాన్ని ప్రస్తావించారు. టెక్నాలజీ రంగానికి చెందిన ఎలాన్ మస్క్ కూడా ఈవీఎంల భద్రతపై అందోళనలు వ్యక్తం చేశారని గుర్తుచేశారు.భారతదేశంలో 2004 వరకు ఎన్నికలు



బ్యాలెట్ పేపర్ల ద్వారానే జరిగాయని, ప్రస్తుతం కూడా స్థానిక సంస్థల ఎన్నికల్లో బ్యాలెట్ పత్రాలను వినియోగిస్తున్న సందర్భాలు ఉన్నాయని తెలిపారు. ఈ నేపథ్యంలో సార్వత్రిక ఎన్నికల్లోనూ బ్యాలెట్ పేపర్లను వినియోగించాలని తులసిరెడ్డి కోరారు.ఈ సమావేశంలో కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు డాక్టర్ సుబ్రహ్మణ్యం, పులివెందుల అసెంబ్లీ నియోజకవర్గ సమన్వయకర్త ధ్రువకుమార్ రెడ్డి, వేంపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు రామకృష్ణ, వేముల మండల అధ్యక్షుడు చాగలేటి వెంకటేశు, సీనియర్ నాయకులు అమర్‌నాథ్ రెడ్డి, ఉత్తన్న, తోపిరెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి, వేమయ్య, బద్రీనాథ్, రాఘవయ్య తదితరులు పాల్గొన్నారు.

వీధి కుక్కల బెడద- నిత్యం వ్యధ

-రోడ్లపై గుంపులు గుంపులుగా కుక్కలు స్వైర విహారం

-కుక్కల దాడుల్లో పిల్లల ప్రాణాలకు గ్యారెంటీ ఏది?

పులివెందుల కదిలించే వార్త అక్టోబర్ 9:

పులివెందుల పట్టణంలో పలుచోట్ల కుక్కల బెడదతో ప్రజలు నిత్యం నరకం అనుభవిస్తున్నారు. సంబంధిత అధికారులు నిర్లక్ష్యం వహించడంతోనే ఈ పరిస్థితి తలెత్తిందని, ఊరకుక్కలు, పిచ్చికుక్కలు జనాలపై విజృంభిస్తున్నాయ ని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పులివెందుల పట్టణంలోని అంబకావల్లి రోడ్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ వెనుక వీధిలో వీధి కుక్కల బెడద నరకాన్ని తలపిస్తున్నా, అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. ఎక్కడెక్కడి నుంచో వచ్చిన వీధి కుక్కలు గుంపులుగా చేరి, అమాయక చిన్నారులపై దాడులకు తెగబడుతున్నా మున్సిపల్ యంత్రాంగం నిమ్మకు నీరెత్తినట్లు కూర్చోవడంపై స్థానిక ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పిల్లలను ఆడుకోవడానికి బయటకు వంపాలంటేనే తల్లిదండ్రులు గుండెల్లో గుభులు పట్టుకుని బతకాల్సిన దారుణమైన పరిస్థితి ఈ ప్రాంతంలో నెలకొంది. "చిన్నారుల ప్రాణాలంటే అధికారులకు అంత చులకనా? ఏదైనా ప్రాణనష్టం జరిగే వరకు చూస్తూ ఉంటారా ? అంటూ స్థానికులు మున్సిపల్ అధికారులను నూటిగా ప్రశ్నిస్తున్నారు. ఈ తీవ్రమైన సమస్యపై స్థానిక వాసులు మున్సిపల్ కార్యాలయం చుట్టూ తిరిగి, ఎన్నిసార్లు ఫిర్యాదులు చేసినా అధికారులు కనీసం స్పందించిన పాపాన పోలేదు. ప్రజా సమస్యలను పట్టించుకోకుండా ఇంత ఘోరంగా నిర్లక్ష్యం వహించడం బాధ్యతా రాహిత్యానికి, నిదర్శనం. ఇప్పటికైనా ఉన్న



తాధి కారులు జోక్యం చేసుకోవాలని, తక్షణమే ఈ ప్రాంతంలో కుక్కలను పట్టుకునేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

నూతన భవన నిర్మాణం కొరకు మరో 20 వేలు విరాళం

-ప్రముఖ సీనియర్ న్యాయవాది కరుణాకర్ రెడ్డి,

హేమలత దంపతులకు ఘన సత్కారం

పులివెందుల,కదిలించే వార్త అక్టోబర్ 9:

పులివెందుల పట్టణంలో స్నేహిత అమృత హస్తం సేవాసమితి ఆధ్వర్యంలో నిర్మిస్తున్న నూతన భవన నిర్మాణానికి ప్రముఖ సీనియర్ న్యాయవాది కరుణాకర్ రెడ్డి, ఆయన సతీమణి హేమలత దంపతులు మరో రూ.20,000 విరాళంగా శుక్రవారం ఈ విరాళాన్ని సేవాసమితి అధ్యక్షులు రాజుకు అందించారు. గతంలో నూతన భవన నిర్మాణానికి రూ.30,000 విరాళంగా అందించిన కరుణాకర్ రెడ్డి దంపతులు, తాజాగా మరో రూ.20,000 అందించడంతో ఇప్పటివరకు మొత్తం రూ.50,000 విరాళంగా అందించారు. సమాజ సేవ పట్ల వారు చూపుతున్న ఔదార్యానికి సేవాసమితి హర్షం వ్యక్తం చేసింది. ఈ సందర్భంగా కరుణాకర్ రెడ్డి, హేమలత దంపతులను సేవాసమితి తరఫున ఘనంగా సత్కరించి, భవన నిర్మాణానికి అందిస్తున్న ఆర్థిక సహకారానికి అధ్యక్షులు రాజు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా దాతలు కరుణాకర్ రెడ్డి, హేమలత దంపతులు మాట్లాడుతూ, విద్య, వైద్య, నేత్ర సేకరణ, యువత, మహిళకు స్వయం ఉపాధి శిక్షణా కార్యక్రమాలు లాంటి సమాజానికి ఉపయోగపడే సేవా కార్యక్రమాలను నిర్వహించేందుకు స్నేహిత అమృత హస్తం సేవాసమితి నిర్మిస్తున్న నూతన భవనం ఎంతగానో దోహదపడుతుందని పేర్కొన్నారు. ఇలాంటి సేవా కార్యక్రమాలకు దాతలు తమ వంతు సహకారం అందించవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. సేవాసమితి అధ్యక్షులు రాజు మాట్లాడుతూ, నూతన భవనం ద్వారా పేద విద్యార్థులకు ఉచిత శిక్షణ, నేత్ర సేకరణ, నిరుద్యోగ యువతకు, మహిళలకు నైపుణ్య శిక్షణతో పాటు మరిన్ని సామాజిక సేవా కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సేవాసమితి బృంద సభ్యులు సురేష్, రాఘవేంద్ర



రెడ్డి, రామ లక్ష్మణ్ రెడ్డి, డాన్స్ మాస్టర్ రాజా తదితరులు పాల్గొన్నారు.

శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా పోలీసుల విస్తృత తనిఖీలు





పులివెందుల కదిలించే వార్త అక్టోబర్ 9

స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో శాంతిభద్రతల పరిరక్షణకు పులివెందుల పట్టణ వరిధిలో శుక్రవారం పోలీసుల విస్తృత తనిఖీలు నిర్వహించారు. జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్, ఐ.పి.ఎస్. ఆదేశాల మేరకు పులివెందుల డీఎస్పీ బి. మురళి నాయక్ సూచనలతో పులివెందుల ట్రాఫిక్ సీఐ జి. ప్రసాదరావు, రూరల్ సీఐ శాంతిలాల్, ఎస్.ఐ సుబహాన్, పోలీసు సిబ్బంది, కొత్తగా విధుల్లో చేరిన సిబ్బంది పులివెందుల పట్టణంలోని సీయోనుపురం కాలనీ, నగరిగుట్ట కాలనీ, యర్రగుడ్డిపాలెంలో కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించి సరైన రికార్డులు లేని సుమారు 20 ద్విచక్ర వాహనాలు స్వాధీనం చేసుకున్నారు. ఎన్నికల సమయంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు చర్యల్లో భాగంగా అనుమానాస్పద వ్యక్తులు, వాహనాలపై ప్రత్యేక నిఘా చేపడుతున్నట్లు అధికారులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమాలలో పోలీసు ఉన్నతాధికారులు మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించడమే ప్రభుత్వ ధ్యేయం

-స్మార్ట్ కిచెన్ వనితీరుపై టీడీపీ మండల కన్వీనర్ రామమునిరెడ్డి ప్రశంసలు

వేంపల్లె అక్టోబరు 9 (కదిలించే వార్త):

ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు నాణ్యమైన, రుచికరమైన భోజనాన్ని సకాలంలో అందించడమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని టీడీపీ మండల కన్వీనర్ రామమునిరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం వేంపల్లెలోని స్మార్ట్ కిచెన్‌ను సందర్శించిన ఆయన, అక్కడ తయారు చేసిన భోజనాన్ని స్వయంగా రుచి చూసి నాణ్యతను పరిశీలించారు. భోజనం నాణ్యంగా ఉండటంపై సంతృప్తి వ్యక్తం చేస్తూ వంట సిబ్బంది వనితీరును అభినందించారు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు విద్యారంగ అభివృద్ధికి, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు ప్రాధాన్యత ఇస్తున్నారని రామమునిరెడ్డి తెలిపారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధితోపాటు, డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం సమర్థవంతంగా అమలయ్యేలా ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని పేర్కొన్నారు.వులివెందుల నియోజకవర్గ ప్రత్యేక అధికారి, డీఆర్‌డీఏ ప్రాజెక్టు డైరెక్టర్ రాజ్యలక్ష్మి చొరవతో విద్యార్థులకు సకాలంలో భోజనం అందించేందుకు చర్యలు చేవట్టడం అభినందనీయమన్నారు. విద్యార్థులకు అందించే భోజనంలో నాణ్యత ప్రమాణాలను నిరంతరం పాటించాలని, ప్రభుత్వ పాఠశాలలకు నిర్దిష్ట సమయంలో భోజనం చేరేలా సంబంధిత సిబ్బంది బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో స్టాలిన్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ హరి, ఏపీఎం వెంకటేశ్వరరావు, టీడీపీ టౌన్ క్లస్టర్ ఇన్‌చార్జి మహమ్మద్, నాయకులు డక్కా రమేష్,



జబిబుల్లా తదితరులు పాల్గొన్నారు.

"సర్వజ్ఞ 2K26" రెండో రోజు ఉత్సాహభరితంగా

పులివెందుల,కదిలించే వార్త అక్టోబర్ 9:

జేఎన్‌టీయూఏ ఇంజినీరింగ్ కళాశాల, పులివెందులలోని సీఎస్ఈ విభాగం నిర్వహిస్తున్న సాంకేతిక ఉత్సవం "సర్వజ్ఞ 2K26" రెండో రోజు హ్యాకథాన్, పేపర్ అండ్ పోస్టర్ ప్రజెంటేషన్, అల్గారిథం ఆక్షన్, ఏఐ ప్రాంప్ట్ బ్యాటిల్ వంటి కార్యక్రమాలతో ఉత్సాహంగా సాగింది. హ్యాకథాన్‌లో సుమారు 34 జట్లు పాల్గొనగా, ప్రొఫెసర్ షేక్ తాజ్ మహబూబ్ న్యాయనిర్ణేతగా వ్యవహరించారు. విద్యార్థులు తమ సాంకేతిక నైపుణ్యాలను, సమస్యా పరిష్కార సామర్థ్యాన్ని ప్రదర్శించారు. అన్ని కార్యక్రమాల్లో కలిపి 270 మందికి పైగా విద్యార్థులు చురుగ్గా పాల్గొన్నారు.





బీసీ రిజర్వేషన్లపై కూటమి కట్టుబడి ఉంది

-జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి

కడప అక్టోబర్ 9 కదిలించే వార్త

బీసీ రిజర్వేషన్ల విషయంలో కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి స్పష్టం చేశారు. బీసీ రిజర్వేషన్లపై కేంద్రం చట్టం చేయడం రాష్ట్రానికి మాత్రమే సంబంధించిన అంశం కాదని, అన్ని రాష్ట్రాలతో చర్చించిన తర్వాతే నిర్ణయం తీసుకోవాలని అభిప్రాయవడ్డారు. జమ్మలమడుగు నియోజకవర్గంలో ఎవరు పోటీ చేయాలనేది కూటమి నిర్ణయిస్తుందని తెలిపారు. జమ్మలమడుగు, ఎర్రగుంట్ల మున్సిపాలిటీల్లో ఏదో ఒక స్థానంలో బీజేపీ పోటీ చేస్తుందని, జిల్లాలో కూటమి పార్టీలన్నీ సమన్వయంతో ఎన్నికల్లో పాల్గొంటాయని పేర్కొన్నారు. ఉన్నది లేనట్లు, లేనిది ఉన్నట్లు మాట్లాడటం వైసీపీ నేతల నైజమని విమర్శించారు. గత ప్రభుత్వంతో పోలిస్తే తాము మెరుగైన పాలన అందిస్తున్నామని అన్నారు.

-వివేకా హత్య కేసుపై కీలక వ్యాఖ్యలు

మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసును రాజకీయ సానుభూతి కోసం ఉపయోగించుకున్నారని ఆదినారాయణరెడ్డి ఆరోపించారు. గత ప్రభుత్వ హయాంలో సీబీఐ విచారణను అడ్డుకున్నారని, విచారణ అధికారి రాంసింగ్‌పైనే కేసు నమోదు చేశారని విమర్శించారు. వివేకా హత్య కేసులో జరిగిన ఆర్థిక లావాదేవీలపై సమగ్ర విచారణ జరగాలని డిమాండ్ చేశారు.ఈ హత్య వెనుక జగన్ అండ్ కో ఉన్నారని, డబ్బులు తాడేపల్లి నుంచి వచ్చాయని ఆయన ఆరోపించారు. హత్య అనంతరం కొందరు అనుమానాస్పద పరిస్థితుల్లో మృతి చెందారని, కువైట్ గంగాధర్‌రెడ్డి



మృతిపై కూడా అనుమానాలు ఉన్నాయని పేర్కొన్నారు. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) విచారణతో వివేకా హత్య కేసు ఓ కొలిక్కి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

జాతీయ స్థాయి క్రీడల్లో హెచ్‌పీఎస్ కడప విద్యార్థుల ప్రతిభ

-జిమ్నాస్టిక్స్‌లో 13 పతకాలు.. హ్యాండ్‌బాల్‌లో 3 రజతాలు

-ప్రిన్సిపాల్ అమిత్ సింగ్

కడప, అక్టోబర్ 9: కదిలించే వార్త

జాతీయ స్థాయి ఐసీఎస్ఈ క్రీడా పోటీల్లో హెచ్‌పీఎస్ కడప విద్యార్థులు ప్రతిభ చాటి పాఠశాలకు కీర్తి తెచ్చారు. బెంగళూరులోని గోపాలన్ ఇంటర్నేషనల్ స్కూల్‌లో జరిగిన జిమ్నాస్టిక్స్ పోటీల్లో రెండు స్వర్ణ, ఆరు రజత, ఐదు కాంస్య పతకాలు సాధించారు. పురుషుల జంట విభాగంలో షోయబ్ హుస్సేన్, సాద్ సఫా స్వర్ణ పతకాలు గెలుచుకున్నారు. మిక్స్‌డ్ పెయిర్‌లో సుహైల్ అహ్మద్, యుహోనా తబస్సుమ్, పురుషుల గ్రూప్‌లో హేమంత్, తరుణ్, రోహన్, మోహనేష్ రజత పతకాలు సాధించారు. మహిళల విభాగాల్లో వైష్ణవి, నిర్విక, నిహిరా, వేద, మోక్షిత కాంస్య పతకాలు గెలుచుకున్నారు. అలాగే హైదరాబాద్‌లోని గీతాంజలి వేదిక స్కూల్‌లో జరిగిన హ్యాండ్‌బాల్ పోటీల్లో విద్యార్థినులు గాయత్రి, హరిత, భూమిక రజత పతకాలు సాధించారు. విజేతలను, కోచ్‌లు అలీమ్ బాషా, భీమయ్యలను పాఠశాల ప్రిన్సిపాల్ అమిత్ సింగ్,



వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాసమూర్తి అభినందించారు. ఈ విజయాలు పాఠశాలకు గర్వకారణమని విజేతలు ఇతర విద్యార్థులకు స్ఫూర్తిదాయకమని యాజమాన్యం పేర్కొందన్నారు. విద్య క్రీడలు రెండింటిలోనూ సమాన ప్రాధాన్యత నిస్తూ విద్యార్థుల సర్వముఖాభివృద్ధే లక్ష్యంగా హెచ్పిఎస్ కడప ముందుకు సాగుతుంది జాతీయ స్థాయిలో విద్యార్థులు సాధించిన ఈ విజయాలను పాఠశాల కీర్తిని మరింత ఉన్నత శిఖరాలకు చేర్చాయని తెలిపారు.

స్థానిక సంస్థల ఎన్నికలే లక్ష్యం





-వైఎస్సార్‌సీపీ జెండా రెపరెపలాడాలి

-ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి కార్యకర్తలకు సందేశం

పులివెందుల కదిలించే వార్త అక్టోబర్ 9

రానున్న స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని పార్టీని బలోపేతం చేయడం, నాయకులు, కార్యకర్తల మధ్య సమన్వయాన్ని పెంపొందించడం, ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ వారి సమస్యలపై పోరాడటం లక్ష్యంగా ముందుకు సాగాలని పార్టీ శ్రేణులకు జిల్లా ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం పులివెందులలోని జగన్ క్యాంపు కార్యాలయం నందు పలు ప్రాంతాల నేతలు మరియు శ్రేణులతో సమావేశం నిర్వహించి రానున్న స్థానిక సంస్థల ఎన్నికల విజయానికి కృషి చేయాలని, కార్యకర్తలే పార్టీకి అసలైన బలమని చాటిచెబుతూ, ప్రతి కార్యకర్తకు గుర్తింపు, గౌరవం కల్పిస్తూ అందరినీ కలుపుకొని ముందుకు సాగడమే లక్ష్యంగా నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ శ్రేణుల్లో నూతన ఉత్సాహాన్ని కలిగించే విధంగా శ్రేణులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ మండల స్థాయి నేతలు మరియు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

తితిదే జేఈఓ శరత్ కుమార్ తిరుపతికి 200 కోట్లు మర్యాదపూర్వకంగా కలిసిన తుడా ఛైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి , వైస్ ఛైర్మన్ ఆర్. గోవిందరావు

తిరుపతి కదిలించే వార్తా 9 అక్టోబర్

తిరుపతిలో జేఈఓ కార్యాలయంలో తుడా పరిధిలోని అభివృద్ధి పనులకు రూ. 200 కోట్లు విడుదల చేసినందుకు కృతజ్ఞతలు తిరుపతి నగరం, పరిసర ప్రాంతాల సమగ్ర అభివృద్ధికి నిధుల వినియోగం తితిదే అందించిన చేయూతపై హర్షం వ్యక్తం చేసిన తుడా తిరుమల తిరుపతి దేవస్థానం సంయుక్త కార్యనిర్వహణాధికారి శరత్ కుమార్.తుడా ఛైర్మన్, తిరుమల తిరుపతి దేవస్థానం ఎక్స్ అఫిషియో మెంబర్ తెదేపా తిరువతి పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి డాలర్స్ దివాకర్ రెడ్డి, వైస్ ఛైర్మన్. ఆర్. గోవిందరావు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందజేసి ఆత్మీయంగా సత్కరించారు. తుడా పరిధిలోని వివిధ అభివృద్ధి, మౌలిక వసతుల కల్పన పనుల నిమిత్తం తితిదే ద్వారా తుడా కు రూ. 200 కోట్ల నిధులు విడుదల చేసినందుకు గాను వారు జేఈఓ ప్రత్యేక ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా తుడా ఛైర్మన్ డాక్టర్ డాలర్స్ దివాకర్ రెడ్డి. మాట్లాడుతూ:ప్రపంచ ప్రసిద్ధి చెందిన పుణ్యక్షేత్రం తిరుపతికి వచ్చే లక్షలాది మంది భక్తులతో పాటు, స్థానిక నగర పౌరుల జీవన ప్రమాణాలు మెరుగు వరచడమే తుడా ప్రధాన కర్తవ్యమన్నారు.తుడా పరిధిలోని వివిధ అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహణ నిమిత్తం తితిదే ద్వారా రూ. 200 కోట్లు కేటాయించడం హర్షణీయమన్నారు. నిధులను విడుదల చేసి తుడా కు వెన్నుదన్నుగా నిలిచిన తితిదే బోర్డుకు తుడా యంత్రాంగం తరపున, తిరుపతి ప్రజల తరపున హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపినట్టు తెలిపారు. తుడా వైస్ ఛైర్మన్ ఆర్. గోవిందరావు మాట్లాడుతూ:తితిదే, తుడా సమన్వయంతో నగరంలో మౌలిక వసతుల విస్తరణకు ఈ నిధులు ఎంతగానో దోహద పడతాయన్నారు. భక్తుల తాకిడి అధికంగా ఉండే పరిసర ప్రాంతాల్లో ప్రజా సౌకర్యాల మెరుగుదలకు తితిదే ఎల్లప్పుడూ ముందుంటోంది అని తెలిపారు. తుడాకు ఆర్థిక



వెన్నుదన్నుగా రూ. 200 కోట్ల నిధులు మంజూరు చేసి ప్రోత్సహించినందుకు తితిదే యాజమాన్యానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తుడా సెక్రటరీ డా యన్ వి శ్రీకాంత్ బాబు, ఎస్ ఈ.రవీంద్రయ్య అధికారులు పాల్గొన్నారు.

పురపాలక పరిధిలో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

-కొండారెడ్డి కాలనీ నీటి సమస్య సత్వరమే పరిష్కారం

-మున్సిపల్ కమిషనర్ తనూజ

పులివెందుల కదిలించే వార్త అక్టోబర్ 9



పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని ప్రజా సమస్యలకు మొదటి ప్రాధాన్యత కల్పిస్తూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని పులివెందుల పురపాలక కమీషనర్ తనూజ పేర్కొన్నారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా శుక్రవారం పులివెందుల పురపాలక సంఘం నందలి చిన్న కొండారెడ్డి కాలని నందు కాలని లోని అన్ని ఇండ్లకు నీటి సరఫరా సరిగా జరగడం లేదని కాలని ప్రజలు కమిషనర్ కి విన్న వించు కోగా వెంటనే స్పందించి మున్సిపల్ కమిషనర్ తనూజ మరియు మున్సిపల్ నీటి సరఫరా సిబ్బంది మోటర్ ను త్వరిత గతిన తయారు చేయించి కాలని లోని అన్ని ఇండ్లకు నీరు సరఫరా అయ్యేటట్లు చర్యలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది ప్రజలు తదితరులు పాల్గొన్నారు

శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసులు బాధ్యతాయుతంగా వ్యవహరించలి

-కొత్త కానిస్టేబుళ్లకు వృత్తిపరమైన బాధ్యతలపై దిశానిర్దేశం

-అర్బన్ సీఐ పురుషోత్తమ రాజు ఆధ్వర్యంలో అవగాహన

పులివెందుల కదిలించే వార్త అక్టోబర్ 9



శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, వృత్తిధర్మాన్ని పాటిస్తూ శాఖకు మంచి పేరు తీసుకురావాలని పులివెందుల అర్బన్ సీఐ పురుషోత్తం రాజు సూచించారు.జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్,ఐపీఎస్ ఆదేశాల మేరకు, అర్బన్ పోలీస్ స్టేషన్‌కు కొత్తగా కేటాయించిన కానిస్టేబుళ్లతో ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు.?ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ పోలీస్ విధి నిర్వహణలో పాటించాల్సిన నిబంధనలు గురించి వివరించారు.ముఖ్యంగా ?విధుల్లో క్రమశిక్షణ,నిరంతర అప్రమత్తత పాటించాలని,?స్టేషన్‌కు వచ్చే ప్రజలతో,ఫిర్యాదుదారులతో ఎల్లప్పుడూ మర్యాదపూర్వకంగా మెదలాలన్నారు.?చట్ట నిబంధనలను కచ్చితంగా అమలు చేస్తూ పారదర్శకంగా వనిచేయాలని ప్రజా భద్రతే ధ్యేయంగా ప్రతి కానిస్టేబుల్ తమ బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించాలని ఆయన ఈ సందర్భంగా స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో అర్బన్ ఎస్సైలు తిమోతి,సుభాన్ మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

పులివెందుల రైతులకు అదనపు శనగ విత్తనాలు కేటాయించాలి

-ప్రిన్సిపల్ సెక్రటరీకి వినతిలి

-పట్టణ మాజీఅధ్యక్షులుమద్దూరి వెంకట రామి రెడ్డిలి

పులివెందుల కదిలించే వార్త అక్టోబర్ 9



పులివెందుల నియోజకవర్గంలో రబీ సీజన్‌కు సంబంధించి రైతుల అవసరాలకు ప్రస్తుతం కేటాయించిన శనగ విత్తనాలు సరిపోవడం లేదని, ఇన్పుట్ పథకం కింద అదనపు శనగ విత్తనాలు కేటాయించాలని కోరుతూ, పులివెందుల నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి లిమారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి (బీటెక్ రవి) ఆదేశాఅక్టోబర పులివెందుల పట్టణ మాజీఅధ్యక్షులుమద్దూరి వెంకట రామి రెడ్డిలి శుక్రవారం వ్యవసాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ని వారి ఛాంబర్ నందు కలిసి వినతిపత్రం అందజేశారు. రబీ సాగు విస్తీర్ణానికి అనుగుణంగా పులివెందుల నియోజకవర్గంలోని సంబంధిత మండలాలకు అదనపు శనగ విత్తనాలు కేటాయించాలని కోరారు. అదనంగా వేంపల్లి -2000, వేముల -3000, పులివెందుల -1500, లింగాల -1000,సింహాద్రిపురం -4000, తొండూరు-3500 క్వింటాళ్లూ కావాలని కోరారు .ఈ సమస్యపై సానుకూలంగా స్పందించిన ప్రిన్సిపల్ సెక్రటరీ తగిన పరిష్కారం చూపిస్తామని హామీ ఇచ్చారు.

నేటి నుంచి విద్యాసంస్థలకు దసరా సెలవులు

పులివెందుల కదిలించే వార్త అక్టోబర్ 9



తెలుగు రాష్ట్రాల్లోని పాఠశాలలు,కళాశాలలకు నేటి నుంచి దసరా సెలవులు ప్రారంభం కానున్నాయి. అకడమిక్ క్యాలెండర్ ప్రకారం ఈ నెల 12 నుంచి దసరా సెలవులు మొదలు కావాల్సి ఉండగా,నేడు రెండో శనివారం,ఎల్లుండి ఆదివారం రావడంతో విద్యార్థులకు రెండు రోజుల ముందే సెలవులు ప్రారంభమయ్యాయి. ఆంధ్రప్రదేశ్‌లోని విద్యాసంస్థలకు ఈ నెల 21 వరకు దసరా సెలవులు కొనసాగనున్నాయి.అటు తెలంగాణలో పాఠశాలలకు ఈ నెల 22 వరకు,ఇంటర్మీడియట్ కళాశాలలకు ఈ నెల 21 వరకు ప్రభుత్వం సెలవులు ప్రకటించింది.పరుస సెలవులు రావడంతో విద్యార్థులు, ఉపాధ్యాయులు పండుగ సంబరాలకు సిద్ధమవుతున్నారు.

ప్రజల మౌలిక సదుపాయాల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి

-యర్రగుడిపల్లిలో యూజీడీ సమస్యకు పరిష్కారం చూపిన వైఎస్ మనోహర్ రెడ్డి

పులివెందుల, కదిలించే వార్త అక్టోబర్ 9:



పులివెందుల పట్టణంలోని యర్రగుడిపల్లి ప్రాంతంలో గత కొంతకాలంగా స్థానిక ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ (యూజీడీ) సమస్యకు వైఎస్సార్‌సీపీ నాయకులు వైఎస్ మనోహర్ రెడ్డి ప్రత్యేక చొరవతో పరిష్కారం లభించింది. శుక్రవారం మున్సిపాలిటీ పరిధిలో పర్యటనలో భాగంగా,స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యను గుర్తించి, దాని పరిష్కారానికి కృషి చేయడంతో కాలనీవాసులు ఊరట చెందారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా మౌలిక సదుపాయాల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తామని ఈ సందర్భంగా వైయస్ మనోహర్ రెడ్డి నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఉపాధ్యక్షులు పార్నపల్లి కిషోర్, సీనియర్ నాయకులు కోడి రమణ, మాజీ కౌన్సిలర్ పురుషోత్తం, మాజీ కో-ఆప్షన్ సభ్యులు చంద్రమౌళి, నాయకులు కృష్ణమూర్తి, శేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అహోబిలాపురం లో వైయస్ మనోహర్ రెడ్డి ఆత్మీయ పలకరింపు

-వైకాపా విజయానికి తోడ్పడాలని ప్రజలకు విజ్ఞప్తి

పులివెందుల కదిలించే వార్త అక్టోబర్ 9



పులివెందుల పట్టణ పరిధిలోని అహోబిలాపురం పరిసర ప్రాంతాల్లో రానున్న స్థానిక మరియు మున్సిపల్ ఎన్నికల్లో వైకాపా పార్టీ విజయానికి తోడ్పడాలని ప్రజలను ఆత్మీయంగా పలకరిస్తూ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమాలలో భాగంగా రానున్న మున్సిపల్ మరియు స్థానిక ఎన్నికలకు సంబంధించి స్థానిక నేతలతో కలిసి ఆయన ప్రచారం నిర్వహిస్తూ ఇంటింటికి తిరుగుతూ ప్రజలను ఆత్మీయతతో పలకరించే ప్రయత్నం చేశారు. ఈ సందర్భంగా వైఎస్ మనోహర్ రెడ్డి మాట్లాడుతూ దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి మరియు జగన్మోహన్ రెడ్డి హయాంలో పులివెందుల అన్ని విధాల అభివృద్ధి ఫలాలను అందుకున్నదని వీటన్నింటినీ దృష్టిలో ఉంచుకొని రానున్న స్థానిక మరియు మున్సిపల్ ఎన్నికలలో వైకాపా అభ్యర్థుల విజయానికి సహకరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ చిన్నప్ప, మైనారిటీ నేత ఓ రసూల్, చంద్రమౌళి, పార్నపల్లి కిషోర్, హరి, కిరణ్ మరియు ఇతర వైకాపా నేతలు తదితరులు పాల్గొన్నారు.

బీసీ రిజర్వేషన్ల పేరుతో చంద్రబాబు రాజకీయ డ్రామా

-పులివెందుల బీసీ సెల్ అధ్యక్షుడు చెన్నూరు కార్తీక్

పులివెందుల కదిలించే వార్త అక్టోబర్ 9



బీసీ రిజర్వేషన్ల పేరుతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాజకీయ డ్రామాకు తరలింపుతున్నారని పులివెందుల బీసీ సెల్ అధ్యక్షుడు చెన్నూరు కార్తీక్ పేర్కొన్నారు. శుక్రవారం ఏర్పాటు చేసినటువంటి సమావేశంలో కార్తీక్ మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్లు పై హైకోర్టు మరియు సుప్రీంకోర్టు తీర్పులు చంద్రబాబు ఆలోచనలకు చెంపపెట్టు అని, రాజ్యాంగ నిబంధనలు, గత సుప్రీంకోర్టు తీర్పులు' వెన్నుపోటు 'బాబుకు అన్నీ తెలిసినా బీసీ ఓట్లను బుట్టలోవేసేందుకు 'పబ్లిసిటీ స్టంట్' డ్రామాతో ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేయడం క్షమించరాని నేరం. దీంతో ఏపీ స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లు పేరుతో చంద్రబాబు పొలిటికల్ గేమ్ దేశ సర్వోన్నత న్యాయస్థానం తీర్పుతో బట్టబయలైనదని, చంద్రబాబుకి బీసీలపై అంతప్రేమే ఉంటే రెండు రోజుల ఢిల్లీ వర్యటనలో ప్రధాని నరేంద్ర మోడీ, హోంమంత్రి అమిత్ షాలతో భేటీ సందర్భంలో బీసీ రిజిస్ట్రేషన్లు పై వారి ఇద్దరుకూ ఒక వినతిపత్రాన్ని ఇచ్చి, వారి ద్వారా కేంద్రాన్ని ఒప్పించి షెడ్యూల్ 9 లో చేర్చేలా మీరు కృషి చేసి ఉంటే బీసీ సంఘాలు హర్షం వ్యక్తం చేసావని అలా కాకుండా కోర్టు తీర్పుల భూచీతో బీసీల ఓట్లును మీ వలలో వేసుకునే మీ నాటకం.. మీ భూటకం.. మీ ప్రయత్నం ప్రజల ముందు మరో సారి బట్టలైంది, బీసీలకు మరో మీ వెన్నుపోటు ఇది. ఇక స్థానిక సంస్థల ఎన్నికల ద్వారానే మీ డ్రామాకు తెరదించుతామని హెచ్చరించారు.

చిత్తూరు జిల్లా గంగాధర్ నెల్లూరు నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ వి ఎం థామస్ మర్యాదపూర్వకంగా కలిసిన పార్లమెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ మర్యాదపూర్వకంగా కలిశారు

చిత్తూరు రూరల్ కదిలించే వార్త 9 అక్టోబర్



గంగాధర్ నెల్లూరు నియోజకవర్గ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ డాక్టర్ వి.ఎం థామస్ గారిని గౌరవప్రదంగా కలిసినటువంటి పార్లమెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ కె చంగల్రాయ్ రెడ్డి , సీనియర్ లీడర్ హరీష్ యాదవ్ ఎస్ఆర్ పురం ఏఎంసి వైస్ చైర్మన్ రావెళ్ల దేవరాజు నాయుడు గారు, వెదుకుప్పంప్ప మండల మాజీ బీసీ సెల్ అధ్యక్షుడు తులసిరామ్ యాదవ్ , సింగిల్ విండో డైరెక్టర్ మనోహర్ నాయుడు, తదితర తెలుగుదేశం నాయకులు

బీసీలను అణగదొక్కేందుకే జగన్ కేసుల కుట్ర: యాటగిరి

-టీడీపీ ద్వారా బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు: యాటగిరి రాంప్రసాద్

కడప/విజయవాడ అక్టోబర్ 9 కదిలించ వార్త



బీసీలను రాజకీయంగా అణగదొక్కేందుకే వైసీపీ అధినేత జగన్ కోర్టు కేసుల పేరుతో కుట్ర చేస్తున్నారని ఆప్కాఫ్ చైర్మన్ యాటగిరి రాంప్రసాద్ ఆరోపించారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో బీసీలకు అన్యాయం జరిగిందని విమర్శించారు. టీడీపీ హయాంలో బీసీ రిజర్వేషన్లను 34 శాతానికి పెంచిన ఘనత చంద్రబాబుదేనని పేర్కొన్నారు. ప్రస్తుతం కోర్టు తీర్పును గౌరవిస్తూ పార్టీ పరంగా బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు అమలు చేయనున్నట్లు తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలు టీడీపీకి మద్దతుగా నిలిచి కూటమి అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.

స్టాఫ్ నర్సుల డిమాండ్లను వెంటనే పరిష్కరించాలి

-ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి జాల జయవర్ధన్

కడప, అక్టోబర్ 9: కదిలించే వార్త



రాష్ట్రవ్యాప్తంగా స్టాఫ్ నర్సులు తమ న్యాయమైన హక్కుల కోసం ఆందోళన చేయాల్సి రావడం బాధాకరమని అఖిల భారత ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి జాల జయవర్ధన్ అన్నారు. శుక్రవారం కడపలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, దాదాపు 16 ఏళ్లుగా కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ వైద్య సిబ్బందికి శాశ్వత ఉద్యోగ భద్రత కల్పించకపోవడం దురదృష్టకరమన్నారు. ప్రజాప్రతినిధుల జీతాలు, అలవెన్సులు పెరుగుతున్నప్పటికీ ప్రజల ప్రాణాలు కాపాడే నర్సులకు ఉద్యోగ భద్రత కల్పించకపోవడం అన్యాయమని విమర్శించారు. స్టాఫ్ నర్సులు కోరుతున్న సమాన పనికి సమాన వేతనం, ఉద్యోగ భద్రత, శాశ్వత నియామకాలను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఖాళీగా ఉన్న స్టాఫ్ నర్స్ పోస్టులకు శాశ్వత నియామక నోటిఫికేషన్ విడుదల చేయాలని, ఆందోళన చేస్తున్న నర్సులతో ప్రభుత్వం చర్చలు జరిపి సమస్యలను పరిష్కరించాలని కోరారు. లేనిపక్షంలో స్టాఫ్ నర్సుల ఉద్యమానికి తమ పార్టీ పూర్తి మద్దతుగా నిలుస్తుందని జయవర్ధన్ స్పష్టం చేశారు.

తిరుమల ఎక్స్‌ప్రెస్ కు ముద్దనూరులో స్టాపింగ్ కొరకు ఎంపీ అవినాష్ రెడ్డి విజ్ఞప్తి

-సానుకూలంగా స్పందించిన రైల్వే ఉన్నతాధికారులు

పులివెందుల కదిలించే వార్త అక్టోబర్ 9



గుంతకల్లు నుండి కడప మీదుగా విశాఖపట్నం వరకు వెళ్లే తిరుమల ఎక్స్‌ప్రెస్ రైలును ముద్దనూరు మరియు కమలాపురం స్టేషన్లో నిలుపుదల కొరకు రైల్వే అధికారులకు జిల్లా ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. పులివెందులలో కడప పార్లమెంట్ సభ్యుడు వైఎస్ అవినాష్ రెడ్డి నివాసంలో వైయస్ అవినాష్ రెడ్డిని కలిసి ముద్దనూరు ప్రాంత వాసులు తిరుమల ఎక్స్‌ప్రెస్ రైలు ముద్దనూరులో మరియు కమలాపురంలో నిలుపుదల విజ్ఞప్తికి స్పందించి వెంటనే రైల్వే అధికారుల దృష్టికి తీసుకెళ్లగా వారు సానుకూలంగా స్పందించడం పట్ల ముద్దనూరు వాసులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పులివెందుల మాజీ గ్రూవ్ ఆఫ్ టెంపుల్స్ చైర్మన్ చింతకుంట సుధీకర్ రెడ్డి మరియు ముద్దనూరు ప్రజలు పాల్గొన్నారు.

అమ్మవారి పంచలోహ ఉత్సవ విగ్రహ వితరణ

సింహాద్రిపురం కదిలించే వార్త అక్టోబర్ 9



సింహాద్రిపురం మండల లోని అంకాలమ్మ గూడూరు అంకాలమ్మ తల్లి దేవస్థానానికి ఐదు లక్షల విలువచేసే పంచలోహ ఉత్సవ విగ్రహాన్ని అమర్నాథ్ రెడ్డి మరియు అమరేంద్ర రెడ్డిలు వితరణగా అందించారు. పులివెందుల నియోజకవర్గ పరిధిలో ఎంతో మహిమాన్వితమైన అంకాలమ్మ గూడూరు అమ్మవారికి వేముల మండలం మబ్బుచింతలపల్లి గ్రామ వాస్తవ్యులైన అమర్నాథరెడ్డి మరియు అమరేంద్రారెడ్డిలు ఎంతో భక్తి భావంతో ఐదు లక్షల రూపాయలు విలువచేసే అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని విచరణగా అందించగా ఆలయ చైర్మన్ సోమ కొండారెడ్డి ఆధ్వర్యంలో మంగళ వాయిద్యాలతో ఊరేగింపు కార్యక్రమాలతో ఉత్సవ విగ్రహ దాతలకు స్వాగతం పలికి ఆలయంలో ఉత్సవ విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించి దాతలకు ప్రత్యేక ఆశీర్వచనాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వాహక సభ్యులు, ఉత్సవ విగ్రహ దాతలు మరియు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

తిరుపతిలో 90922 మంది ఓటర్ల లక్ష్యంగా శనివారం నుండి ఇంటింటి పునఃపరిశీలన.

-నియోజక వర్గ ఓటర్ల నమోదు అధికారి, కమిషనర్ ఎం.జయకృష్ణ.

తిరుపతి కార్పొరేషన్ కదిలించే వార్త 9 అక్టోబర్

తిరుపతి నియోజవర్గంలో ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ సర్-2026లో భాగంగా నిర్వహించిన ఎన్యుమరేషన్ దశలో, 2026 జూన్ 15వ తేదీ నుంచి జూలై 24వ తేదీ వరకు బూత్ లెవల్ అధికారులు నిర్వహించిన ఇంటింటి సర్వే సందర్భంగా మరణం, శాశ్వతంగా ఇతర ప్రాంతాలకు తరలివెళ్లడం, ఒకటి కంటే ఎక్కువ చోట్ల నమోదవడం, ఆచూకీ లభించకపోవడం తదితర కారణాల వల్ల మొత్తం 90922 మంది ఓటర్లు తమ చిరునామాల్లో అందుబాటులో లేనట్లు గుర్తించామని వారి కొరకు మరోమారు శనివారం నుండి నాలుగు ఐదు రోజులు బూత్ లెవెల్ అధికారులు ఇంటింటికీ వెళ్ళి పునఃపరిశీలన చేయడం జరుగుతుందని 167-తిరుపతి అసెంబ్లీ నియోజక వర్గం ఓటర్ల నమోదు అధికారి, కమిషనర్ ఎం.జయకృష్ణ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. బి.ఎల్.ఓ ల ద్వారా నిర్వహించిన ఇంటింటి ఎన్యుమరేషన్ అనంతరం మరణించిన, ఇతర ప్రాంతాలకు శాశ్వతంగా తరలివెళ్లిన ఓటర్లు మరియు బహుళ నమోదులను తొలగించి, 31.07.2026న ముసాయిదా ఓటరు జాబితాలు ప్రచురించామని తెలిపారు. ఈ ముసాయిదా జాబితాలో మొత్తం 204406 మంది ఓటర్లు ఉన్నారు. ముసాయిదా ఓటరు జాబితా ప్రచురణ అనంతరం నిర్వహించిన నోటీసు దశలో, 06.10.2026 నాటికి మరో 5637 మంది ఓటర్లు తుది ఓటరు జాబితాలో చేర్చడానికి అర్హులు కాదని గుర్తించబడింది. తుది ఓటరు జాబితా 16.10.2026న ప్రచురించబడనుంది. అదే విధంగా, అర్హత కలిగిన ఏ ఒక్క ఓటరు కూడా ఓటరు జాబితాలో చోటు కోల్పోకుండా చూడాలనే ఎన్నికల సంఘం నిబద్ధత లో భాగంగా, నోటీసు దశలో గుర్తించిన ఓటర్లు / అనర్హ ఓటర్ల పునఃధృవీకరణ, కొత్త ఓటర్ల నమోదు మరియు ఓటరు జాబితాలో చోటు కోల్పోయిన అర్హులైన ఓటర్ల నమోదుకు ప్రత్యేక డ్రైవ్ చేపట్టాలని ఎన్నికల సంఘం నిర్ణయించింది. ఈ ప్రత్యేక డ్రైవ్ లక్ష్యం "ప్రతి అర్హత కలిగిన ఓటరు పేరు ఓటరు జాబితాలో ఉండేలా చూడడం మరియు అనర్హుల పేర్లను తొలగించడం" అనే ఎ న్నికల సంఘం నిబద్ధతకు అనుగుణంగా ఉంటుంది. ఈ డ్రైవ్‌లో భాగంగా, బి.ఎల్.ఓ లు శనివారం నుంచి ఇంటింటి పర్యటనలు నిర్వహించనున్నారు. తమకు కేటాయించిన పోలింగ్ స్టేషన్ల పరిధిలో తొలగించబడిన 90922 మంది ఓటర్ల జాబితాలను వెంట తీసుకుని, ఆయా ఓటర్ల ప్రస్తుత స్థితిని పునఃపరిశీలిస్తారు. ఈ కేసుల్లో ఏదైనా ఓటరు పేరు అనుకోకుండా తొలగించబడినట్లు గుర్తించినట్లయితే, సంబంధిత ఓటరుకు ఫారం-6 సమర్పించేందుకు బి.ఎల్.ఓ లు సహకరిస్తారు. తగిన ధృవీకరణ అనంతరం, నిరంతర నవీకరణ ప్రక్రియలో వారి పేరును ఓటరు జాబితాలో చేర్చడం జరుగుతుంది. SIR-2026 కింద తుది ఓటరు జాబితాలు 16.10.2026న ప్రచురించబడతాయి. అయితే, ఓటరు జాబితాలో నమోదు కోసం నాలుగు అర్హత తేదీలు అనగా జనవరి 1, ఏప్రిల్ 1, జూలై 1 మరియు అక్టోబర్ 1 అందుబాటులో ఉన్నాయి. ప్రతి సంవత్సరం



తదుపరి సంవత్సరం జనవరి 1వం తేదీని అర్హత తేదీగా పరిగణిస్తూ వార్షిక సంక్షిప్త సవరణ నిర్వహించబడుతుంది. 16.10.2026న ప్రచురించనున్న తుది ఓటరు జాబితాలో పేరు లేని అర్హత కలిగిన వ్యక్తులు, అలాగే తదుపరి అర్హత తేదీల నాటికి ఓటరుగా అర్హత పొందిన వారు నిరంతర నవీకరణ ప్రక్రియలో ఫారం-6 సమర్పించి ఓటరుగా నమోదు చేసుకోవచ్చునని 167- తిరుపతి అసెంబ్లీ నియోజక వర్గం ఓటర్ల నమోదు అధికారి ఆ ప్రకటనలో తెలిపారు.

నూతన షిఫ్ట్ ఆపరేటర్లకు పాతవారితో సమాన వేతనాలు చెల్లించాలి

-ఎస్పీడీసీఎల్ కార్పొరేట్ కార్యాలయం ఎదుట భారీ ధర్నా

తిరుపతి రూరల్ కదిలించే వార్త 9 అక్టోబర్

తిరుపతిలో కేశవాయనగుంటలోని ఎస్పీడీసీఎల్ కార్పొరేట్ కార్యాలయం ఎదుట యునైటెడ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ హెచ్--176, సీఐటీయూ ఎస్పీడీసీఎల్ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం ధర్నా నిర్వహించారు. ఉదయం 10 గంటలకు ప్రారంభమైన ధర్నా సాయంత్రం 5 గంటల వరకు కొనసాగింది. రాష్ట్రంలోని తొమ్మిది జిల్లాల నుంచి నూతన షిఫ్ట్ ఆపరేటర్లు, ఇతర కాంట్రాక్ట్ కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ధర్నాతో పాటు రిలే నిరాహార దీక్ష చేపట్టారు. 2019 తర్వాత విద్యుత్ సంస్థలో చేరిన నూతన షిఫ్ట్ ఆపరేటర్లకు పాత ఆపరేటర్లతో సమానంగా వేతనాలు చెల్లించాలని, అర్హులైన ఫీల్డ్ అసిస్టెంట్లకు నైపుణ్య వేతనం ఇవ్వాలని, ఫీల్డ్‌లో పనిచేస్తున్న వారికి పెయిడ్ హాలిడేస్ బకాయిలు వెంటనే చెల్లించాలని, పీస్‌రేట్ కార్మికులకు కనీస వేతనం అమలు చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని ధర్నాలో నాయకులు డిమాండ్ చేశారు. ధర్నాను ప్రారంభిస్తూ సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు కందారపు మురళి మాట్లాడుతూ, నూతన షిఫ్ట్ ఆపరేటర్ల సమస్యలు న్యాయమైనవని, వాటి పరిష్కారం కోసం వారు చేస్తున్న పోరాటానికి సీఐటీయూ సంపూర్ణ మద్దతు ఇస్తుందని తెలిపారు. ఎన్నో సంవత్సరాలుగా విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న కార్మికుల సమస్యలను యాజమాన్యం పరిష్కరించకుండా నిర్లక్ష్యం చేయడం తగదన్నారు. గతంలో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని కోరారు. యునైటెడ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొజ్జా సుమన్ మాట్లాడుతూ, రాష్ట్రంలోని మూడు డిస్కంల పరిధిలో నూతన షిఫ్ట్ ఆపరేటర్లకు పాత ఆపరేటర్ల కంటే నెలకు సుమారు రూ.11 వేలు తక్కువ వేతనం చెల్లిస్తున్నారని తెలిపారు. ఒకే విధమైన పని చేస్తున్న కార్మికులకు వేతనాల్లో ఇంతటి వ్యత్యాసం చూపడం సమానత్వ సూత్రాలకు, సహజ న్యాయానికి విరుద్ధమన్నారు. నూతన ఆపరేటర్లకు పాత ఆపరేటర్లతో సమాన వేతనాలు తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలు పరిష్కరించకపోతే రానున్న రోజుల్లో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ధర్నాలో విద్యుత్ యూనియన్ రాష్ట్ర కమిటీ సభ్యులు బాలభాస్కర్, జిల్లా అధ్యక్షుడు ఆది సుబ్రహ్మణ్యం, రవికుమార్, మురళి, అబ్దుల్, నరేశ్, కుమార్, దామూ, హరి, మునిబాబు, నబీ తదితరులు ప్రసంగించారు.



నూతన షిఫ్ట్ ఆపరేటర్లకు పాతవారితో సమాన వేతనాలు చెల్లించాలని, అర్హులైన ఫీల్డ్ అసిస్టెంట్లకు నైపుణ్య వేతనం మరియు పెయిడ్ హాలిడేస్ బకాయిలు చెల్లించాలని, పీస్‌రేట్ కార్మికులకు కనీస వేతనం, ఉద్యోగ భద్రత కల్పించాలని యూనియన్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ న్యాయమైన సమస్యలను వెంటనే పరిష్కరించకపోతే నిరసన కార్యక్రమాలను మరింత ఉధృతం చేస్తామని యునైటెడ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ హెచ్--176, సీఐటీయూ ఎస్పీడీసీఎల్ కమిటీ స్పష్టం చేసింది.

నవరాత్రి బ్రహ్మోత్సవాలను గొప్పగా నిర్వహించాలి

-డెప్యుటేషన్ ఉద్యోగుల సమావేశంలో టిటిడి అదనపు ఈఓ వెంకయ్య చౌదరి

తిరుమల కదిలించే వార్త 9 అక్టోబర్

తిరుమలలో నవరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా సెప్టెంబరులో జరిగిన శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలు అధికారుల సమన్వయంతో విజయవంతం అయ్యాయని, ఇదే స్ఫూర్తితో నవరాత్రి బ్రహ్మోత్సవాలను గొప్పగా నిర్వహించాలని టిటిడి అదనపు ఈఓ వెంకయ్య చౌదరి కోరారు. శ్రీవారి నవరాత్రి బ్రహ్మోత్సవాల్లో విధులు కేటాయించిన టిటిడి ఉద్యోగులకు శుక్రవారం సాయంత్రం తిరుమల ఆస్థాన మండపంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు ఈవో మాట్లాడుతూ శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలను చక్కటి సమన్వయంతో నిర్వహించామని, ఈ విజయం ఉద్యోగుల అందరిదని చెప్పారు. జెఈవో డాక్టర్ శరత్ మాట్లాడుతూ అధికారులు, సిబ్బంది కలిసి టీమ్ వర్క్ గా పని చేయడం వల్ల గత బ్రహ్మోత్సవాలు విజయవంతం అయ్యాయని, ఇదే స్ఫూర్తితో శ్రీవారి నవరాత్రి బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలని కోరారు. సివిఎస్ఓ మురళీకృష్ణ మాట్లాడుతూ బ్రహ్మోత్సవాల సమయంలో భక్తుల భద్రత చాలా కీలకమైన అంశమని, కావున మాడవీధుల్లో కానీ, ఇతర ప్రాంతాల్లో కానీ భద్రతాధికారుల సూచనలను తప్పక పాటించాలని కోరారు. అత్యవసర సమయాల్లో అంబులెన్స్ వెళ్లేందుకు వీలుగా గేట్లను తెరిచి ఉంచడానికి ఉద్యోగులు, శ్రీవారి సేవకులు సహకరించాలన్నారు. ఈ సమావేశంలో జెఈవో విద్య,



వైద్యం గోపీనాథ్, అన్ని విభాగాల అధికారులు పాల్గొన్నారు.

భారత ఉప రాష్ట్రపతిని మర్యాదపూర్వకంగా కలిసిన ఏపీ కూటమి ఎంపీల బృందం.కేంద్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపిన సహచర ఎంపీలు చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు,

చిత్తూరు కదిలించే వార్త 9 అక్టోబర్

న్యూఢిల్లీ భారత ఉపరాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్ను న్యూఢిల్లీలోని ఆయన అధికారిక నివాసంలో ఆంధ్రప్రదేశ్ కూటమి ఎంపీల బృందం మర్యాదపూర్వకంగా కలిసింది. ఈ బృందంలో చిత్తూరు పార్లమెంట్ సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావుతో పాటు పలువురు కూటమి ఎంపీలు పాల్గొన్నారు. ఇటీవలే దేశ ద్వితీయ అత్యున్నత పదవి అయిన ఉపరాష్ట్రపతిగా బాధ్యతలు స్వీకరించిన సి.పి. రాధాకృష్ణన్కు ఏపి.ఎంపీల బృందం దుశ్శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేసింది. సుదీర్ఘ రాజకీయ అనుభవం, నిరుపమాన ప్రజాసేవ అందించిన ఆయన నేతృత్వంలో రాజ్యసభ కార్యకలాపాలు మరింత సమర్థవంతంగా సాగుతాయని ఎంపీలు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు మాట్లాడుతూ... ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పునర్నిర్మాణంలో, ముఖ్యంగా విభజన హామీల అమలులో కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సహకారానికి ధన్యవాదాలు తెలిపారు. అలాగే చిత్తూరు పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి, ఎస్సీ,



ఎస్టీ కాలనీల మౌలిక సదుపాయాల కల్పన మరియు పెండింగ్ ప్రాజెక్టుల పురోగతికి సంబంధించి ఉపరాష్ట్రపతితో ప్రత్యేకంగా చర్చించినట్లు పేర్కొన్నారు. ఏపీ కూటమి ఎంపీల విజ్ఞప్తులపై గౌరవ ఉపరాష్ట్రపతి సానుకూలంగా స్పందించారని, రాష్ట్ర ప్రయోజనాలకు మరియు అభివృద్ధికి తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని హామీ ఇచ్చినట్లు ఎంపీల బృందం వెల్లడించింది.

స్వచ్ఛ తిరుపతిలో భాగంగా 102 వార్డు సచివాలయాల వద్ద యుద్ధప్రాతిపదికన పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టాలి: నగరపాలక సంస్థ కమిషనర్ ఎం. జయకృష్ణ.

తిరుపతి కార్పొరేషన్ కదిలించే వార్త 9 అక్టోబర్

స్వచ్ఛ తిరుపతి కార్యక్రమంలో భాగంగా తిరుపతి నగరపాలక సంస్థ పరిధిలోని మొత్తం 102 వార్డు సచివాలయ కార్యాలయాలు మరియు వాటి పరిసర ప్రాంతాల్లో యుద్ధప్రాతిపదికన పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎం. జయకృష్ణ అధికారులను ఆదేశించారు. నగరంలోని అన్ని వార్డు సచివాలయాలను శుభ్రంగా ఉంచుకోవడం వలన ప్రజలకు పారిశుధ్యం పై చక్కని అవగాహన కల్పించినట్లు అవుతుందని తెలిపారు. అందులో భాగంగా నగరంలోని అన్ని వార్డు సచివాలయాల వద్ద ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాన్ని తక్షణమే చేపట్టి, కార్యాలయాల లోపల, బయట, పరిసర ప్రాంతాల్లో పేరుకుపోయిన చెత్తను తొలగించి పరిశుభ్రంగా తీర్చిదిద్దాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వార్డు సచివాలయ సిబ్బంది, ముఖ్యంగా శానిటేషన్ సెక్రటరీలు ప్రధాన బాధ్యత తీసుకొని పారిశుధ్య కార్మికులతో సమన్వయం చేసుకుంటూ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. సచివాలయాల వరిసరాల్లో చెత్త పేరుకుపోకుండా చూడటం, చెత్తను సక్రమంగా సేకరించి తరలించడం, మురుగు నిల్వలు లేకుండా చూడటం, పరిశుభ్రమైన వాతావరణాన్ని కల్పించడం వంటి చర్యలను ప్రాధాన్యతతో చేపట్టాలని కమిషనర్ స్పష్టం చేశారు. తిరుపతి నగరం పవిత్రతను, ప్రతిష్ఠను కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అని కమిషనర్ పేర్కొన్నారు. నగర పరిశుభ్రత కోసం ప్రతి అధికారి, ఉద్యోగి సమన్వయంతో, అంకితభావంతో, నిజాయితీతో పనిచేయాలని, స్వచ్ఛ తిరుపతి లక్ష్య సాధనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు పారిశుధ్య కార్యక్రమాలు కేవలం ఒకరోజుకే పరిమితం కాకుండా నిరంతరం కొనసాగాలని, ప్రతి వార్డు సచివాలయం పరిశుభ్రతకు సంబంధిత సిబ్బంది బాధ్యత వహించాలని ఆదేశించారు. పారిశుధ్య నిర్వహణలో నిర్లక్ష్యానికి తావులేకుండా నిరంతర వర్యవేక్షణ చేపట్టి, నగర ప్రజలకు ఆరోగ్యకరమైన మరియు పరిశుభ్రమైన వాతావరణాన్ని అందించాలని కమిషనర్ సూచించారు. స్వచ్ఛమైన తిరుపతి -- ఆరోగ్యకరమైన తిరువతి లక్ష్యంగా నగరపాలక సంస్థ చేపడుతున్న ఈ కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని సంబంధిత సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు.



బీసీలకు 34 శాతం రిజర్వేషన్స్ కు టీడీపీ కట్టుబడి వుంది టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు నరసింహా యాదవ్

తిరుపతి కదిలించే వార్త 9 అక్టోబర్



ంతిరుపతిలో ప్రెస్ క్లబ్ లో పార్టీ పరంగా బీసీలకు న్యాయం చేస్తా రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు,రాష్ట్ర యాదవ కార్పొరేషన్ చైర్మన్ గొల్ల నరసింహ యాదవ్ రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో వెనుకబడిన వర్గాలకు 34 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జీవో నెం105, జీవో నెం1065 జారీ చేసింది అని,జగన్మోహన్ రెడ్డి డైరెక్షన్లో వైసిపి నేత శివప్రసాద్ రెడ్డి పిటిషన్ వేసి అడ్డుకున్నారని టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు,రాష్ట్ర యాదవ కార్పొరేషన్ చైర్మన్ గొల్ల నరసింహ యాదవ్ ఆరోపించారు.శుక్రవారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.నరసింహ యాదవ్ మాట్లాడుతూ రేపు రాష్ట్ర క్యాబినెట్ అత్యవసర సమావేశంలో బీసీల జనాభా ప్రాతి ప్రతికన బీసీల రిజర్వేషన్లపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో బీసీలకు అనుగుణంగా నిర్ణయం తీసుకోబోతున్నారని చెప్పారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లపై సుప్రీంకోర్టు కొట్టు వేసిన, వెనుకబడిన వర్గాల అభివృద్ధి కోసం నారా చంద్రబాబునాయుడు నేతృత్వంలో బీసీలకు న్యాయం చేసేందుకు సుప్రీంకోర్టును ఆశ్రయించిందని, అక్కడ న్యాయం జరగలేదన్నారు. సుప్రీంకోర్టు తీర్పును గౌరవిస్తూ తెలుగుదేశం పార్టీ ఇచ్చిన మాట ప్రకారం బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి బీసీలకు టీడీపీ పార్టీ పరంగా న్యాయం చేస్తామన్నారు. వైసీపీ నేతలు కోర్టుకు వెళ్లి 34% రిజర్వేషన్లు అడ్డుకొని బీసీలకు తీరని ద్రోహం చేశాయని ఆరోపించారు. బీసీల హక్కుల కోసం టిడిపి నిరంతరం పోరాడుతుందని,వారి అభ్యున్నతికి కట్టుబడి ఉంటుందన్నారు.గత వైసిపి ప్రభుత్వం బీసీలను కేవలం ఓటు బ్యాంకుగా మాత్రమే గొడ్డలి పార్టీ చూసిందన్నారు.1987లో స్థానిక సంస్థల ఎన్నికల్లో తొలిసారిగా బీసీలకు ఎన్టీరామారావు 20 శాతం రిజర్వేషన్ కల్పిస్తే, 1995లో చంద్రబాబు నాయుడు 34% రిజర్వేషన్ కల్పించిన ఘనత చంద్రబాబు నాయుడుకు దక్కుతుందన్నారు.గత వైసీపీ ప్రభుత్వంలో 34 శాతం రిజర్వేషన్లు అమలు చేసి ఉంటే 16,800 మంది బీసీలు నాయకులుగా ఎదిగే వారిని,బీసీలు పంచాయతీ సర్పంచ్, ఎంపీటీసీలు,జడ్పీటీసీలు, మేయర్లు,జడ్పీ చైర్మన్లా బీసీల ఎదిగే అవకాశాన్ని, రాజకీయ సమాధి కట్టింది గొడ్డలి పార్టీనే అని ఆరోపించారు.వెనుకబడిన వర్గాల ఎదుగుదలను అడ్డుకుంటూ, కోర్టులో పిటిషన్లు వేసి బీసీలను రాజకీయంగా అనగదొక్కాలని ప్రయత్నం చేస్తున్న జగన్మోహన్ రెడ్డిని స్థానిక సంస్థ ఎన్నికలలో ప్రజలు,ఓటర్లందరూ ఏకమై వైసీపీకి రాజకీయ సమాధి కట్టాలని నరసింహ యాదవ్ పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో రవి శంకర యాదవ్, తెలియాలి కార్పొరేషన్ డైరెక్టర్ ఎస్ వి ఎం శ్రీధర్, చికెన్ కార్పొరేషన్ డైరెక్టర్ కరాటి చంద్ర, ఆముదాల తులసి దాస్, రామారావు తదితరులు పాల్గొన్నారు.

ఇర్రిపాకలో డబుల్ ధమాకా



-2 కోట్ల 65 లక్షలతో తారు రోడ్డుకు శంకుస్థాపన

-172 మందికి ఇళ్ల స్థలాలకు శ్రీకారం

జగ్గంపేట అక్టోబర్ 9 (కదిలించే వార్త) :





జగ్గంపేట మండలం ఇర్రిపాక గ్రామంలో రైతుల చిరకాల కోరిక నెరవేరింది. పల్లె వండుగ 3.0 లో భాగంగా ఇర్రిపాక నుండి కాండ్రేగుల వరకు పొలాల మధ్య నుండి వెళ్లే 5.540 కిలోమీటర్ల తారు రోడ్డు నిర్మాణానికి 2 కోట్ల 65 లక్షల రూపాయలతో శంకుస్థాపన కార్యక్రమం ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమానికి శంకుస్థాపకులుగా జగ్గంపేట శాసనసభ్యుడు , టీటీడీ బోర్డు సభ్యులు, టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు జ్యోతుల నెహ్రూ హాజరై శిలాఫలకాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ, ఇర్రిపాక నుండి కాండ్రేగుల వెళ్లే ఈ రోడ్డు పూర్తిగా పొలాల మధ్య నుండి వెళుతుందని, పూర్తిగా రైతులకు ఉపయోగపడే రోడ్డని స్పష్టం చేశారు. ఈ రోడ్డు పూర్తిగా అధ్వానంగా మారి గోతులమయమైందని, దీంతో వంటలను తరలించేందుకు, ట్రాక్టర్లు, పంట కోత యంత్రాలు తీసుకెళ్లేందుకు రైతులు తీవ్ర ఇబ్బందులు వడ్డారని అన్నారు.రైతుల కష్టాలను గుర్తించి ఉప ముఖ్యమంత్రి వవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకువెళ్లి వెంటనే 2 కోట్ల 65 లక్షలు మంజూరు చేయించామని, ఈ రోడ్డు పూర్తయితే వందలాది ఎకరాల్లో పంటలు సాగు చేసే రైతులకు ఎంతో మేలు జరుగుతుందని, పంట రవాణా సులభమవుతుందని తెలిపారు. రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని అన్నారు.అనంతరం ఇర్రిపాక గ్రామంలో 172 మంది నిరుపేదలకు ఇళ్ల స్థలాల పంపిణీకి శ్రీకారం చుట్టారు. లేఔట్ గా విడదీసి అన్ని మౌలిక వసతులతో ఇళ్లు నిర్మించుకునేలా చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో అడపా భరత్, కన్నబాబు, రాష్ట్ర డైరెక్టర్ లు పోతుల మోహనరావు, కొత్త కొండబాబు, మారిశెట్టి భద్రం, క్లస్టర్ ఇంచార్జి బస్వా చినబాబు, వంచాయతీరాజ్ డి ఈ గంగాధరం, నీటి సంఘం చైర్మన్ జ్యోతుల ఈశ్వరరావు, తూము కుమార్, జ్యోతుల నాగబాబు, పంతం సత్యనారాయణ, జ్యోతుల సత్యమూర్తి, పంతం తమ్మి రాజు బాబు, ఎమ్మార్వో రమేష్, పంచాయతీ సెక్రెటరీ కోటీశ్వరరావు, వీఆర్వో వెంకట్రావు, ఇంజనీరింగ్ అసిస్టెంట్ వినీత్ కూటమి నాయకులు, అధికారులు, రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

బీసీలకు 34 శాతం రిజర్వేషన్లపై కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది

-స్థానిక ఎన్నికల్లో పార్టీ పరంగా బీసీలకు సముచిత స్థానం కల్పిస్తాం

-వైసీపీ నేతలపై రాష్ట్ర పెరిక కార్పొరేషన్ చైర్మన్ వనపర్తి భద్రరావు (బద్రి) విమర్శలు

ప్రత్తిపాడు,అక్టోబర్ 9 (కదిలించే వార్త) :

బీసీల రాజకీయ అభ్యున్నతికి తెలుగుదేశం పార్టీతో పాటు బీజేపీ, జనసేన కట్టుబడి ఉన్నాయని రాష్ట్ర పెరిక కార్పొరేషన్ చైర్మన్ వనపర్తి బద్రి స్పష్టం చేశారు. ప్రత్తిపాడులో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లపై ఇచ్చిన మాట ప్రకారం కూటమి పార్టీలు రాజకీయంగా సముచిత ప్రాతినిధ్యం కల్పిస్తాయని తెలిపారు. 1987లో స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు తొలిసారిగా 20 శాతం రిజర్వేషన్లు, 1995లో 34 శాతం రిజర్వేషన్లు కల్పించిన ఘనత తెలుగుదేశం పార్టీకే దక్కుతుందని బద్రి పేర్కొన్నారు. బీసీలకు రాజకీయ అవకాశాలు కల్పించడంలో టీడీపీ ఎప్పుడూ ముందుంటుందని, ప్రస్తుతం కూటమి ప్రభుత్వం కూడా వారి అభ్యున్నతికి కట్టుబడి ఉందని తెలిపారు. బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ ప్రభుత్వం జారీ చేసిన జీవోలను న్యాయస్థానంలో సవాలు చేయడం ద్వారా వైసీపీ నేతలు బీసీలకు తీరని ద్రోహం చేశారని బద్రి విమర్శించారు. వైసీపీ ప్రభుత్వ హయాంలోనే ఈ రిజర్వేషన్ల అంశంపై న్యాయపరమైన సమస్యలు తలెత్తినా, సుప్రీంకోర్టును ఆశ్రయించకుండా వదిలేశారని ఆరోపించారు. బీసీలు రాజకీయంగా, సామాజికంగా ఎదగకుండా అడ్డంకులు సృష్టించడమే వైసీపీ వైఖరి అని విమర్శించారు. బీసీలకు న్యాయం చేసేందుకు కూటమి ప్రభుత్వం సుప్రీంకోర్టు వరకు వెళ్లి పోరాడిందని, రిజర్వేషన్ల అమలుకు అవసరమైన గణాంకాలను సమర్పించడంతో పాటు బీసీ మంత్రుల బృందం ఢిల్లీలో సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాదులతో చర్చలు జరిపిందని తెలిపారు. సుప్రీంకోర్టు తీర్పును గౌరవిస్తూనే, బీసీలకు ఇచ్చిన హామీని నిలబెట్టుకునే దిశగా కూటమి పార్టీలు ముందుకు సాగుతాయని స్పష్టం చేశారు. బీసీలను కేవలం ఓటు బ్యాంకుగా చూడటం వైసీపీ వైఖరి అయితే, వారికి రాజకీయంగా సముచిత స్థానం కల్పించడం కూటమి లక్ష్యమని బద్రి పేర్కొన్నారు. సర్పంచుల నుంచి ఎంపీటీసీలు, జెడ్పీటీసీలు, మేయర్లు, జిల్లా పరిషత్ చైర్మన్ల వరకు బీసీలు ఎదిగేందుకు కూటమి పార్టీలు అండగా నిలుస్తాయని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీల నాయకులు సింగిలిదేవి సత్తిరాజు, మదినే దొరబాబు, వనపర్తి సతీష్, చిలకమర్తి భద్రం, బొబ్బర ప్రసాద్, యడ్ల సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.



తక్కువ పెట్టుబడితో నాణ్యమైన దిగుబడి సాధించాలి-ఏవో జోకా అమృత

-ఏలూరు గ్రామంలో 'పొలం బడి' కార్యక్రమం

ప్రత్తిపాడు,అక్టోబర్ 9(కదిలించే వార్త):


కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మండలం ఏలూరు గ్రామంలో మండల వ్యవసాయ అధికారిణి జోకా అమృత ఆధ్వర్యంలో పొలం బడి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా చార్టుల ప్రదర్శన ద్వారా తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు ఎలా సాధించవచ్చో రైతులకు వివరించారు. పంటలను క్షేత్రస్థాయిలో పరిశీలించి, మిత్ర పురుగులు, శత్రు పురుగులను గుర్తించే విధానాలను తెలియజేశారు. పురుగుమందుల వినియోగాన్ని తగ్గించి, ప్రకృతి సిద్ధమైన ద్రావణాలు, కషాయాలను ఉపయోగించడం ద్వారా సాగు ఖర్చులను తగ్గించుకోవచ్చని జోకా అమృత సూచించారు.





పంటలకు మేలు చేసే మిత్ర పురుగులను సంరక్షించుకోవడం వల్ల పర్యావరణానికి మేలు జరగడంతోపాటు నాణ్యమైన దిగుబడిని సాధించవచ్చని వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, రైతులతో పాటు వ్యవసాయ శాఖ సిబ్బంది అర్జున్, వరహాలు, మణికంఠ పాల్గొన్నారు

విద్యార్థులు ర్యాంగింగ్ జోలికి పోవద్దు



-ఆదిత్యలో యాంటీ ర్యాగింగ్ అవేర్నెస్ ప్రోగ్రాం

గండేపల్లి అక్టోబర్ 9 (కదిలించే వార్త):

గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య యూనివర్సిటీలో యాంటీ ర్యాగింగ్ కమిటీ ఆధ్వర్యంలో యాంటీ ర్యాగింగ్ అవేర్నెస్ ప్రోగ్రాం నునిర్వహించినట్లుడిప్యూటీ ప్రో.ఛాన్సలర్ డా. ఎం.శ్రీనివాస రెడ్డి తెలియజేసారు.ఆదిత్య ప్రో.ఛాన్సలర్ డా. ఎన్.సతీష్ రెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో విశిష్ట అతిథిగా కాకినాడ జిల్లా ఎస్.పి. జి.బిందు మాధవ్,ముఖ్య అతిధులుగా కాకినాడ అడిషనల్ ఎస్.పి. డా.ఎం.కిషోర్ కుమార్, పెద్దాపురం డి.ఎస్.పి . ఏ.బి.జి.తిలక్, ఈగల్ టీమ్ ఇన్స్పెక్టర్ జి.వెంకటేశ్వరావు,విచ్చేసారు.ఈ సందర్భంగా వక్తలు

విద్యార్థులతో మాట్లాడుతూకాకినాడ జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఆపరేషన్ త్రిశూల్ పేరిట సురక్షిత సమాజం కోసం మనమంతా అనే కార్యక్రమం గురించి వివరించారు.మన మాటల ద్వారా లేదా చర్యల ద్వారా ఇతర విద్యార్థిని వేధించిన, ఆటపట్టించడం లేదా దురుసుగా ప్రవర్తించడం వంటి చర్యల ద్వారా చికాకు, కష్టం , మానసిక హాని, భయం వంటి క్రమశిక్షణా రహిత కార్యకలాపాలకు పాల్పడటం ర్యాగింగ్ పరిధిలోకి వస్తాయి అని తెలిపారు.ర్యాగింగ్ చేయడం వలన వచ్చే అనర్థాలు, యాంటీ ర్యాగింగ్ చట్టం, ర్యాగింగ్ జరగకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు,ర్యాగింగ్ వలన నిజ జీవితంలో జరిగిన విషయాలు ఉదహరిస్తూ విద్యార్థులకు ర్యాగింగ్ పట్ల అవగాహన కల్పించారు. సీనియర్స్ , జూనియర్స్ కి మధ్య స్నేహ భావం పెంపొందేలా కళాశాల యాజమాన్యం మరియు ఉపాధ్యాయులు కృషి చేయాలని తెలిపారు.మనమందరం కలిసి ర్యాగింగ్ రహిత క్యాంపస్ ని కొనసాగించాలి అని విద్యార్థులను ప్రోత్సహించాలి అని కోరారు. 112 నెంబర్ కు డయల్ చేయడం వలన ప్రమాదకర పరిస్థితుల్లో ఎలా రక్షణ పొందవచ్చు, శక్తి యాప్ గురించి విద్యార్థులకు తెలిపారు. రోడ్ సేఫ్టీ, ట్రిపుల్ రైడింగ్, హెల్మెట్ సేఫ్టీ, సైబర్ క్రైమ్, ఆడపిల్లలు ఎలా అప్రమత్తంగా ఉండాలి మరియు మత్తు, గంజాయి వంటి పదార్థాలకు అలవాటు పడటం వలన విద్యార్థులు వారి భవిష్యత్తును ఎలా కోల్పోతున్నారు అనేది విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డీన్. వై. కె.ఎస్.సుబ్బారావు, జగ్గంపేట సి.ఐ. తిరువతి రావు, గండేపల్లి ఎస్.ఐ. శివ నాగబాబు,యాంటీ ర్యాగింగ్ కమిటీ కన్వీనర్ డా.ఐ. రమేష్ రాజా, అధ్యాపకులు,విద్యార్థులు పాల్గొన్నారు.

అక్టోబర్ 11వ తేదీ నుండి నవరాత్రి ఉత్సవాలు

-ఏర్పాట్లను ప్రారంభించిన కార్యనిర్వాహక నిర్వాహక సభ్యులు

పులివెందుల కదిలించే వార్త అక్టోబర్ 9



పులివెందుల పట్టణ పరిధిలో అమ్మవారి శాలలో అక్టోబర్ 11వ తేదీ నుండి దేవీ నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం కానున్నాయని ఆర్యవైశ్య సంఘ అధ్యక్షుడు శ్రీనివాసులు పేర్కొన్నారు. శనివారం నవరాత్రి ఉత్సవాల సమాచారాన్ని తెలియజేస్తూ ఆర్యవైశ్యుల ఆరాధ్య దైవం వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానంలో అక్టోబర్ 11న అంకురార్పణ పూజలతో శరన్నవరాత్రులు ప్రారంభమై ప్రతిరోజు అభిషేకాలు, కుంకుమార్చన, హోమాలు తదితర విశేష పూజలతో పాటు వివిధ అలంకారాలతో వాసవి అమ్మవారు ప్రజలకు దర్శనం ఇవ్వనున్నారని 11 రోజులు పాటు నిర్వహించే ఈ కార్యక్రమాలలో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు అందుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘ సభ్యులు, అనుబంధ సంఘాల సభ్యులు మరియు మహిళా మండలి సభ్యులు తదితరులు పాల్గొన్నారు

చలో రాజ్‌భవన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

-కాంగ్రెస్ శ్రేణులకు ప్రత్తిపాడు నియోజకవర్గ ఇన్‌చార్జి ఉమ్మిడి వెంకట్రావు పిలుపు

ఏలేశ్వరం,అక్టోబర్ 9 (కదిలించే వార్త) :



ప నిరసనగా, ఎన్నికల కమిషనర్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ శనివారం విజయవాడలో నిర్వహించనున్న చలో రాజ్‌భవన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ప్రత్తిపాడు నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి ఉమ్మిడి వెంకట్రావు కాంగ్రెస్ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఢిల్లీలో రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, ఇండియా కూటమి ఎంపీలపై పోలీసులు లాఠీచార్జ్ చేయడం హేయమైన చర్య అని మండిపడ్డారు. ప్రజాస్వామ్యబద్ధంగా నిరసన తెలిపే హక్కును కూడా కేంద్ర ప్రభుత్వం కాలరాస్తోందని విమర్శించారు. ఎన్నికల సంఘం కేంద్ర ప్రభుత్వానికి తొత్తుగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ఎన్నికల కమిషనర్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.

ప్రతి ఇంటిపై సోలార్

-కరెంటు బిల్లుకు గుడ్ బై

-జగ్గంపేటలో సూర్య ఘర్ యోజన పథకంపై అవగాహన కార్యక్రమం








జగ్గంపేట అక్టోబర్ 9 (కదిలించే వార్త) :

జగ్గంపేట పట్టణంలోని గోకవరం రోడ్డులోని పంచాయతీ అతిథి గృహం వద్ద రాష్ట్ర విద్యుత్ పంపిణీ సంస్థ ఆధ్వర్యంలో రాయితీతో మీ ఇంటిపై సోలార్ రూఫ్ టాప్ నిర్మించుకోండి విద్యుత్ బిల్లు తగ్గించుకోండి అనే నినాదంతో ప్రధానమంత్రి సూర్య ఘర్ యోజన అవగాహన కార్యక్రమాన్ని కాకినాడ సూపర్డెంట్ ఇంజనీర్ నల్లం ఉదయ భాస్కర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జగ్గంపేట శాసనసభ్యులు తిరుమల తిరువతి దేవస్థానం బోర్డు సభ్యులు తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు జ్యోతుల నెహ్రూ హాజరై సోలార్ అవగాహన కరపత్రాన్ని ఆవిష్కరించారు.అనంతరం విద్యుత్ శాఖ ఉద్యోగులతో కలిసి ర్యాలీలో పాల్గొని సోలార్ విద్యుత్ పై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించారు.ఈ పథకం ద్వారా ఒక్కసారి సోలార్ ప్యానల్ పెట్టుబడి పెడితే ఇరవై ఏళ్ల వరకు ఉచితంగా విద్యుత్తును వినియోగించుకోవచ్చని, వాడగా మిగిలిన అదనపు విద్యుత్తును విద్యుత్ సంస్థకు విక్రయించడం ద్వారా తిరిగి ఆదాయం కూడా పొందవచ్చని, దీనివల్ల విద్యుత్ బిల్లును పూర్తిగా జీరో చేసుకోవచ్చని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఈ పథకం కింద ఒక కిలో వాట్ కు ముప్పై వేల రూపాయలు, రెండు కిలో వాట్ లకు అరవై వేల రూపాయలు, మూడు కిలో వాట్ లకు డెబ్భై ఎనిమిది వేల రూపాయల వరకు భారీ రాయితీని అందిస్తుందని, ఒక కిలో వాట్ సామర్థ్యానికి కేవలం వంద చదరపు అడుగుల స్థలం సరిపోతుందని వివరించారు. అలాగే అన్ని ప్రధాన బ్యాంకుల ద్వారా తక్కువ వడ్డీకే రుణ సౌకర్యం కల్పిస్తున్నారని తెలిపారు.ఈ సందర్భంగా శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ ప్రస్తుతం ప్రభుత్వం ఎస్సీలకు ఉచితంగా బీసీలకు భారీ రాయితీపై సోలార్ ను అందిస్తున్నప్పటికీ నిరుపేదలందరికీ రాయితీతోఈ పథకాన్ని వర్తింపజేసి ప్రతి ఇంటికి సౌరశక్తిని అందించాలని అధికారులను కోరారు. ప్రతి ఒక్కరూ ఈ సువర్ణావకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జీను మణి బాబు, కొత్త కొండబాబు, దేవరపల్లి మూర్తి, ఎలక్ట్రికల్ ఈ ఈ పి వీరభద్రరావు, డిప్యూటీ ఇంజనీర్ కే మలాకి , ఎన్ఏ గఫూర్, సర్వసిద్ధి లక్ష్మణరావు విద్యుత్ శాఖ అధికారులు కూటమి నాయకులు స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

జగ్గంపేటలో కూటమి సుపరిపాలనకు నిదర్శనం

-ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేస్తున్న ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

-జనసేన నాయకుడు మార్కెట్ కమిటీ డైరెక్టర్ సింగులూరి రామ్ దీప్



గండేపల్లి అక్టోబర్ 9 (కదిలించే వార్త) :

జగ్గంపేట నియోజకవర్గంలో ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ సారథ్యంలో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు వేగంగా జరుగుతున్నాయని, ముఖ్యంగా జనసేన నాయకులను గౌరవిస్తూ ఏ ప్రజా సమస్య, అభివృద్ధి పని చెప్పినా తక్షణం స్పందించి పూర్తి చేస్తున్నారని గండేపల్లి మండల జనసేన నాయకులు, జగ్గంపేట మార్కెట్ కమిటీ డైరెక్టర్ సింగలూరి రామ్ దీప్ అన్నారు.గండేపల్లి మండలం సుబ్బయ్యపేట గ్రామానికి చెందిన బోండా సీతారామయ్య అనారోగ్యానికి గురై చికిత్స చేయించుకున్నారని, దానికి సంబంధించిన బిల్లులు తాము వెళ్లి ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూకు అందజేయగా వెంటనే స్పందించి 1,53,000 రూపాయల సీఎంఆర్ఎఫ్ చెక్కుమంజూరు చేయించారని, ఆ చెక్కును లబ్ధిదారుని ఇంటికి స్వయంగా వచ్చి కాకినాడ జిల్లా టీడీపీ అధ్యక్షులు జ్యోతుల నవీన్ అందజేశారని తెలిపారు.ఇప్పటివరకు ఒక్క సుబ్బయ్యమ్మ పేట గ్రామంలోనే జనసేన ఆధ్వర్యంలో సుమారు 8 లక్షల రూపాయల విలువైన 7 సీఎంఆర్ఎఫ్ చెక్కులు, ఎల్ఓసీలు ఇవ్వడం జరిగిందని చెప్పారు.ఇలా సహకరించిన కూటమి ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూకి,నన్ను ప్రోత్సహించిన ఎంవీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ కి నాకు గుర్తింపునిచ్చినా ద్వారా పదిమందికి సహాయం చేసే ఇంతటి అవకాశాన్ని ఇచ్చిన మా పార్టీ అధ్యక్షుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కి నా తరుపున సుబ్బయ్యపేట గ్రామ జనసేన శ్రేణుల తరపున ధన్యవాదాలు తెలుపుతున్నామని అన్నారు.

పల్లెల్లో పండుగ వాతావరణం

-మురారి నుండి దుర్గమ్మ పాదాల మీదుగా రామయ్యపాలెం తారు రోడ్డుకు శంకుస్థాపన

-గ్రామీణ రహదారులపై డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ప్రత్యేక దృష్టి

-ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ







గండేపల్లి అక్టోబర్ 9(కదిలించే వార్త) :

గండేపల్లి మండలంలో పల్లె పండుగ 3.0 అభివృద్ధి జాతర పది రోజులుగా వైభవంగా కొనసాగుతుంది. అందులో భాగంగా గండేపల్లి మండలం మురారి నుండి దుర్గమ్మ పాదాల మీదుగా రామయ్యపాలెం వరకు 5.279 కిలోమీటర్ల తారు రోడ్డు నిర్మాణానికి ,శంకుస్థాపన కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ రోడ్డును సాస్ నిధుల నుండి 4 కోట్ల49 లక్షల రూపాయల అంచనా వ్యయంతో ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా జగ్గంపేట శాసనసభ్యుడు జ్యోతుల నెహ్రూ హాజరయ్యారు.ముందుగా వారికి మంగళ వాయిద్యాలతో క్లస్టర్ ఇంచార్జి జాస్తి వసంత్ ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ, గ్రామీణ రహదారులపై ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రత్యేక శ్రద్ధ తీసుకుని కోట్లాది రూపాయలతో రోడ్లు వేస్తున్నారని అన్నారు. గత ప్రభుత్వంలో ఈ రోడ్లు పూర్తిగా నిర్వీర్యమయ్యాయని, కూటమి ప్రభుత్వం వచ్చాక ప్రతి పల్లెకు మహర్దశ పట్టిందని అన్నారు.మురారి నుండి దుర్గమ్మ పాదాల మీదుగా రామయ్యపాలెం వెళ్లే ఈ రోడ్డు ఎన్నో ఏళ్లుగా అధ్వానంగా ఉందని, భక్తులకు, రైతులకు, గ్రామస్తులకు తీవ్ర ఇబ్బందిగా మారిందని, తాము ఈ విషయాన్ని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకువెళ్లగానే వెంటనే స్పందించి 449 లక్షలు మంజూరు చేశారని తెలిపారు. ఈ రోడ్డు పూర్తయితే ఈ ప్రాంత రైతులకు, భక్తులకు ఎంతో మేలు జరుగుతుందని, జగ్గంపేట నియోజకవర్గంలో రోడ్ల సమస్య లేకుండా చేస్తామని హామీ ఇచ్చారు. అదేవిధంగా చిల్లంగి,పెద్దనావల్లి వయ వేలంక మీదుగా రోడ్డు పనులకు శంకుస్థాపన చేశామని, ఈరోజు ఇర్రిపాక నుండి కాండ్రేగుల వరకు రోడ్డుకు శంకుస్థాపన చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో కోర్పు లచ్చయ్య దొర,రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ పోతుల మోహనరావు, పుష్కర ప్రాజెక్ట్ కమిటి చైర్మన్ అడబాల భాస్కరరావు, జిల్లా టిడిపి ఉపాధ్యక్షులు కందుల చిట్టిబాబు, మాజీ వైస్ ఎంపీపీ కుంచె రాజా వంచాయతీరాజ్ ప్రాజెక్టుస్ డి ఈ గంగాధరం, ఈ రాష్ట్ర ఆర్యవైశ్య డైరెక్టర్ కొత్త కొండబాబు, యర్రంశెట్టి బాబ్జి, బొల్లం రెడ్డి రామకృష్ణ, అడబాల రామాంజనేయులు, బొండా శ్రీను బాబు, చావా నరసింహమూర్తి కూటమి నాయకులు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ సుంకవిల్లి రాజు, ఉండవల్లి బుల్లియ్య, గద్దె అబన్న,అధికారులు, స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆదేశాలతో శ్మశాన వాటికలో శుభ్రత పనులు

-మహాలయ అమావాస్య సందర్భంగా హిందూ శ్మశాన వాటికలో పారిశుధ్య పనులు

-ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక చర్యలు

-శ్మశాన వాటికలో జరుగుతున్న శుభ్రత పనులను పరిశీలించిన హరీష్ బాబు





ధర్మవరం, కదిలించే వార్త, అక్టోబరు 09:--

మహాలయ పక్ష అమావాస్య (పెద్దల అమావాస్య) సందర్భంగా ధర్మవరం పట్టణంలోని హిందూ శ్మశాన వాటికకు పూర్వీకులకు పితృకార్యాలు, సంప్రదాయబద్ధమైన పూజలు నిర్వహించేందుకు ప్రజలు పెద్ద సంఖ్యలో వచ్చే అవకాశం ఉన్నందున, వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రత్యేక చర్యలు చేపట్టాలని రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మరియు వైద్య విద్య శాఖామాత్యులు, ధర్మవరం శాసనసభ్యులు సత్యకుమార్ యాదవ్ అధికారులను ఆదేశించినట్లు ఆయన నియోజకవర్గ ఇన్‌చార్జ్ హరీష్ బాబు తెలిపారు. మంత్రి ఆదేశాల మేరకు హిందూ శ్మశాన వాటికలో గత వారం రోజులుగా పారిశుధ్య పనులు చేపడుతున్నట్లు హరీష్ బాబు వెల్లడించారు. శ్మశాన వాటిక పరిసరాల్లో పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని తొలగించి, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. పితృకార్యాల కోసం వచ్చే ప్రజలు, వారి కుటుంబ సభ్యులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా అవసరమైన ఏర్పాట్లు చేయాలని మంత్రి సూచించినట్లు పేర్కొన్నారు. ప్రజల సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకుని మహాలయ అమావాస్య సందర్భంగా అవసరమైన ఏర్పాట్లు చేపట్టాలని మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆదేశించినట్లు హరీష్ బాబు తెలిపారు. ఈ సందర్భంగా ధర్మవరం శ్మశాన వాటికలో జరుగుతున్న శుభ్రత పనులను హరీష్ బాబు పరిశీలించారు.

కొత్తచెరువులో ఘనంగా అంతర్జాతీయ బాలికా దినోత్సవం



కొత్తచెరువు, కదిలించే వార్త,అక్టోబర్, 09:

మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖలో భాగమైన జిల్లా బాలల పరిరక్షణ విభాగం (ఐజూఖ) ఆధ్వర్యంలో అంతర్జాతీయ బాలికా దినోత్సవాన్ని పురస్కరించుకొని కొత్తచెరువులోని బాలికల పాఠశాలలో అవగాహన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కొత్తచెరువు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రాజశేఖర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యార్థినులు మొబైల్ ఫోన్ల వినియోగాన్ని పరిమితం చేసి, సోషల్ మీడియాకు దూరంగా ఉంటూ ఉపాధ్యాయులు బోధించే పాఠాలను శ్రద్ధగా నేర్చుకోవాలని సూచించారు. చిన్న వయస్సు నుంచే జీవితంలో ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకొని, దానిని సాధించే దిశగా క్రమశిక్షణతో ముందుకు సాగాలని తెలిపారు. జిల్లా బాలల పరిరక్షణ అధికారి (DCPO) మహేష్ మాట్లాడుతూ, నేటి బాలికలు విద్య, ఉద్యోగాలు, పరిపాలనతో పాటు అన్ని రంగాల్లోనూ రాణిస్తున్నారని పేర్కొన్నారు. సోషల్ మీడియాను దుర్వినియోగం చేయకుండా, విజ్ఞానాన్ని పెంపొందించుకోవడానికి, తమ ప్రతిభను అభివృద్ధి చేసుకోవడానికి సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పట్టుదల, కృషి, ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగి భవిష్యత్తులో ఉన్నత స్థానాలను అధిరోహించాలని బాలికలకు పిలుపునిచ్చారు. అనంతరం అంతర్జాతీయ బాలికా దినోత్సవాన్ని పురస్కరించుకొని పాఠశాల నుంచి కొత్తచెరువు కూడలి వరకు విద్యార్థినులతో అవగాహన ర్యాలీ నిర్వహించారు. బాలికల హక్కులు, విద్య ప్రాముఖ్యత, సమాన అవకాశాలు, బాలికల సాధికారతను తెలియజేస్తూ నినాదాలు చేశారు. కూడలిలో మానవహారం నిర్వహించి, బాలికల అభ్యున్నతికి కృషి చేయాలని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో చైల్డ్ వెల్ఫేర్ కమిటీ (CWC) చైర్‌పర్సన్ నాగసుధ, కమిటీ సభ్యులు వీరనారాయణ, జిల్లా బాలల పరిరక్షణ అధికారి మహేష్, సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రాజశేఖర్, PRDS ప్రతినిధి ప్రభాకర్ రెడ్డి, చిల్డ్రన్ ఇండియా ఫౌండేషన్ (CIF) జిల్లా కోఆర్డినేటర్ కొండప్ప, బాలికల పాఠశాల ప్రధానోపాధ్యాయిని, ప్రొటెక్షన్ ఆఫీసర్లు నాగలక్ష్మి, మురళీధర్, జిల్లా బాలల పరిరక్షణ విభాగం మరియు చైల్డ్ హెల్ప్‌లైన్ సిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, బీసీల పక్షపాతి తెలుగుదేశం పార్టీ.

అనంతపురం, కదిలించే వార్త, అక్టోబర్ 09 :

రానున్న సార్వత్రిక స్థానిక సంస్థల ఎన్నికల్లో బడుగు బలహీన వర్గాలకు 34% రిజర్వేషన్ ని కల్పిస్తోందని మన తెలుగుదేశం పార్టీ. ఈరోజు అనంతపురం పార్లమెంట్ ఆఫీస్ నందు పార్లమెంట్ అధ్యక్షులు పూల నాగరాజు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ శ్రీమతి తుల్జాపూర్ స్వప్న, చైర్ పర్సన్ ఆంధ్రప్రదేశ్ వీరశైవ లింగాయత్/లింగ బలిజ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, బీసీలు ఆర్థికంగా, రాజకీయ రంగంలో కూడా అభ్యున్నతి స్థానాన్ని సాధించాలని లిమన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ముఖ్యమంత్రివర్యులు గౌరవనీయులు శ్రీ నారా చంద్రబాబునాయుడు, బీసీలు తెలుగుదేశం పార్టీకి వెన్నెముక లాంటి వారిని, బీసీల ప్రయోజనాలను కాపాడడంలో ఎక్కడ రాజీ పడే ప్రసక్తే లేదని,.. కోర్టు తీర్పు ఎలా ఉన్నా పార్టీ పరంగా 34% రిజర్వేషన్ బీసీలకు ఇచ్చి తీరుతామని మన ఐటి శాఖ మంత్రివర్యులు శ్రీ నారా లోకేష్ తెలియజేశారు.. స్థానిక సంస్థల ఎన్నికల్లో బడుగు బలహీన వర్గాలకు 34% రిజర్వేషన్ ని కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన జీవో నెంబర్ 105 జీవో నెంబర్ 1065లు జారీ చేసి బీసీల అభ్యున్నతికి బాటలు వేస్తుంది మన తెలుగుదేశం ప్రభుత్వం గొడ్డలి పార్టీ అధినేత తాడేపల్లి పెత్తందారు వైయస్ జగన్మోహన్ రెడ్డి డైరెక్షన్లో వైసిపి శివప్రసాద్ రెడ్డి పిటిషన్ వేసి బిసి ల ఎదుగుదలకు అడ్డుకున్నారు ఆనాడు 1987వ సంవత్సరంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో తొలిసారిగా బీసీలకు 20% హక్కును కల్పించారు తదువరి 1995 వ సంవత్సరంలో 34% రిజర్వేషన్ ని కల్పించింది తెలుగుదేశం పార్టీ స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్ పై సుప్రీంకోర్టు కొట్టివేసిన తెలుగుదేశం పార్టీ ఇచ్చిన మాట ప్రకారం బీసీలకు న్యాయం చేస్తుంది బీసీలకు 34 శాతం రిజర్వేషన్ అంశాన్ని వైసీపీ హయాంలో హైకోర్టు కొట్టి వేస్తే సుప్రీంకోర్టుకు వెళ్లకుండా పదిలేసి బీసీలకు తీరని అన్యాయం చేశారు గొడ్డలి పార్టీ టిడిపి చిత్తశుద్ధితో సుప్రీంకోర్టు వరకు వెళ్లి బీసీలకు న్యాయం చేసేందుకు కృషి చేయడం జరిగినది బీసీ మంత్రుల బృందం కూడా ఢిల్లీకి వెళ్లి సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాదులతో చర్చించడం మా తెలుగుదేశం పార్టీ యొక్క నిబద్ధతకు నిదర్శనం గత వైసీపీ ప్రభుత్వంలో 34% ఉన్న రిజర్వేషన్ను 24% కుచించడం వలన బీసీలకు రాజ్యాంగబద్ధంగా రావాల్సిన పోస్టులు 16,800 బీసీలు తమ హక్కులను కోల్పోయారు. బీసీలను నాయకులుగా ఎదిగే అవకాశాన్ని నీరుగార్చి బీసీల అభ్యున్నతి రాజకీయ సమాధి కట్టింది గొడ్డలి పార్టీ రిజర్వేషన్లు 50% పరిమితికి పెంచేందుకు అవసరమైన ఎంపిరికల్ డేటాను కూడా అందించారు సుప్రీంకోర్టు తీర్పును గౌరవిస్తూ 34% రిజర్వేషన్ను పార్టీ నుండి ఇస్తామని తెలియజేసింది తెలుగుదేశం పార్టీ త్వరలోనే జరగబోయే స్థానిక సంస్థలు ఎన్నికల్లో బీసీలకు 34% రిజర్వేషన్ పార్టీ నుండి ఇచ్చి బడుగు బలహీన వర్గాలకు రాజకీయ అభ్యున్నతికి కృషి చేస్తోంది మన ప్రభుత్వం సీలను రాజకీయంగా, సామాజికంగా ఎదగకూడదని గొడ్డలి పార్టీ అధినేత నేతలు కుట్రలు చేస్తున్నారు



బీసీలకు న్యాయం చేయాలన్నదే తెలుగుదేశం పార్టీ లక్ష్యం వారి హక్కులను అడ్డుకోవడమే వైసిపి వైఖరి సీలను కేవలం ఓట్ బ్యాంకింగ్ మాత్రమే గొడ్డలి పార్టీ ఉపయోగించుకుంటుంది కోర్టుల నందు పిటిషన్లు వేసి బీసీలను రాజకీయంగా అనగదొక్కా అనే ప్రయత్నం చేసింది గొడ్డలి పార్టీ కానీ.... తెలుగుదేశం పార్టీ ఎప్పుడు బీసీలను ఆర్థికంగా సామాజికంగా సముచిత స్థానం కల్పిస్తుంది మా అధినాయకుడు గౌరవనీయులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబునాయుడు ఈరోజు కొండపి సభలో మాట్లాడుతూ టిడిపి అంటేనే బీసీల పార్టీ, ... అందుకే గొడ్డలి పార్టీకి నచ్చదు, ఎవరైనా అడ్డువడితే నెట్టుకుంటూ పోతామని ఆగే ప్రసక్తే లేదని తేల్చి చెప్పారు విలేకరుల సమావేశం నందు చైర్మన్లు, డైరెక్టర్లు, తెలుగుదేశం నాయకులతో కలిసి పాల్గొనడం జరిగినది

మంత్రి సత్యకుమార్ ఆదేశాల మేరకు కాపు భవన్ నిర్మాణ సమస్యను ఎమ్మార్వో దృష్టికి తీసుకెళ్లిన హరీష్ బాబు

-కాపు భవన్ నిర్మాణంపై ఎమ్మార్వోతో హరీష్ బాబు చర్చ

-కాపు భవన్ నిర్మాణానికి చర్యలు చేపట్టాలి... ఎమ్మార్వోకు హరీష్ బాబు వినతి

-కాపు భవన్ నిర్మాణానికి మార్గం సుగమం చేయాలి... హరీష్ బాబు

ధర్మవరం, కదిలించే వార్త, అక్టోబరు 09:

ధర్మవరం పట్టణంలో కావు భవన్ నిర్మాణానికి అవసరమైన చర్యలు చేపట్టాలని మంత్రి సత్యకుమార్ యాదవ్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ హరీష్ బాబు శుక్రవారం ధర్మవరం ఎమ్మార్వో దేవరాజును కలిసి కోరారు. ఇటీవల ధర్మవరం శ్రీకృష్ణదేవరాయల బలిజ సంక్షేమ సంఘం నాయకులతో కలిసి హరీష్ బాబు కావు భవన్ స్థలాన్ని పరిశీలించారు. ఈ నేపథ్యంలో తాజాగా ఎమ్మార్వోను కలిసి స్థలానికి సంబంధించిన వివరాలను తెలియజేస్తూ, ధర్మవరం పట్టణంలోని పోతుకుంట రోడ్డులో డీఎస్పీ గెస్ట్‌హౌస్ సమీపంలో కావు భవన్ నిర్మాణానికి గతంలో కేటాయించిన స్థలానికి సంబంధించిన వివరాలను ఎమ్మార్వో దృష్టికి తీసుకెళ్లారు. 2019లో అప్పటి ఎన్డీఏ కూటమి ఆధ్వర్యంలో కావు భవన్ నిర్మాణం కోసం సర్వే నంబర్ 396/6లో 35 సెంట్లు, 396/7లో 34 సెంట్లు కలిపి మొత్తం 69 సెంట్ల స్థలాన్ని కేటాయించినట్లు వివరించారు. భవన నిర్మాణానికి సంబంధించి అప్పట్లో రూ.2.20 లక్షల డీడీ కూడా తీసినప్పటికీ వివిధ కారణాలతో నిర్మాణ పనులు ముందుకు సాగలేదని తెలిపారు. కావున భూమి రికార్డులను పరిశీలించి కావు భవన్ నిర్మాణానికి అవసరమైన తదుపరి చర్యలు





చేపట్టాలని కోరారు. సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకుంటూ నిర్మాణ ప్రక్రియ ముందుకు సాగేలా కృషి చేయాలని హరీష్ బాబు తెలిపారు. కావు భవన్ నిర్మాణం పూర్తయితే కావు, బలిజ సామాజిక వర్గాల ప్రజలకు సమావేశాలు, సామాజిక, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించుకునేందుకు ఉపయోగకరంగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు.

దేశం మొత్తం గర్వించదగిన నాయకుడు సీఎం చంద్రబాబు..ఎమ్మెల్యే అమిలినేని













- అందరి సహకారంతో కుందుర్పమ్మ గిరిప్రదక్షిణను అభివృద్ధి చేద్దాం
- వైసీపీ పార్టీ వల్ల ఎవరికీ లాభం లేదు..మరో ముప్పై ఏళ్ళు మనమే అధికారంలో ఉంటాం
- గత పాలకుల నిర్లక్ష్యంగా వ్యవహరించి ఏ ఒక్క పాఠశాలను పట్టుంచుకోలేదు.ఎమ్మెల్యే అమిలినేని
- బీటీపీ పూర్తి చేసి నీళ్లు అందిస్తాం..
- అమ్మవడి ఒకరికి ఇచ్చి మోసం చేసిన జగన్, కూటమి ప్రభుత్వం తల్లికివందనంతో ఎంతమంది చదువుతుంటే అందరికీ అందించిన ఘనత లోకేష్ ది
- నారా లోకేష్ స్ఫూర్తితోనే విద్యార్థులకు ప్రేమతో కానుకగా సైకిళ్ల పంపిణీ
- విద్యాచక్రం ద్వారా ఒకే రోజు 600 మంది విద్యార్థులకు పెద్ద ఎత్తున సైకిళ్లు పంపిణీ
- నియోజకవర్గ వ్యాప్తంగా 9వ, 10వ తరగతి, ఇంటర్ చదివే విద్యార్థులకు 7300 సైకిళ్లు పంపిణీ
- ఎస్సార్సీ ట్రస్ట్ మరి సంస్థలో పనిచేస్తున్న 7000 మంది కష్టంతోనే నేడు 5కోట్ల రూపాయలతో సైకిళ్లు అందజేత

కళ్యాణదుర్గం, కదిలించే వార్త, అక్టోబర్ 09 :

రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నడుపుతున్న నాయకుడు దేశం మొత్తం గర్వించదగ్గ నాయకుడు మా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని, దేశ ప్రధాని నరేంద్ర మోడీ సహకారంతో 30ఏళ్ల పరిపాలన అనుభవంతో అనేక దేశాల నుంచి పెట్టుబడులు తీసుకువచ్చి రాష్ట్రాన్ని అగ్రస్థానంలో నిలబెట్టేండు కృషి చేస్తుండటం చూసి ప్రతి ఒక్క నాయకుడు ఆయన గురించి గొప్పగా చెప్పుకుంటున్నారని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు పేర్కొన్నారు.. గత వైసీపీ ప్రభుత్వంలో పాలకుల నిర్లక్ష్యం కారణంగా ఏ ఒక్క పాఠశాలను కూడా సందర్శించకుండా కనీస అవసరాలు గుర్తించకుండా, విద్యార్థులకు అవసరమైన వసతులు కల్పించకుండా కేవలం అక్రమ సంపాదన, అక్రమార్జనలకే ప్రాధాన్యత ఇచ్చి విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేశారని, గ్రూప్ వన్ ఉద్యోగి అని నమ్మి ఓట్లేసిన ప్రజలను పట్టించుకోకపోగా విద్యావ్యవస్థను నిర్వీర్యం చేశారని అన్నారు..నేడు కుందుర్పి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అమిలినేని విద్యాచక్రం పథకం ద్వారా 9వ,10 వ తరగతి, ఇంటర్ విద్యార్థులకు ప్రేమతో అందిస్తున్న సైకిళ్ల పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు ముఖ్యఅతిథులుగా పాల్గొనగ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, జూనియర్ కళాశాల విద్యార్థులు వారి తల్లిదండ్రులు, టీడీపీ నాయకుల సమక్షంలో సైకిళ్లను విద్యార్థులకు అందజేశారు..ఈ సందర్భంగా ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు మాట్లాడుతూ మా కుటుంబ సభ్యులు నేటికి వ్యవసాయం మీద అదారపడి జీవిస్తున్నారని, మాకు చేతనైనంత సహాయం చేయడం తెలుసు అని అదే పంధానే నేను కళ్యాణదుర్గం నియిజకవర్గంలో కొనసాగిస్తున్నానని, దోచుకోవడానికో దాచుకోవడానికో రాలేదన్నారు..నియోజకవర్గంలో ఇంత పెద్ద ఎత్తున కార్యక్రమాలు చేస్తున్నామంటే అందుకు ఎస్సార్సీ సంస్థ తోడుగా ఉండటమే అందులో రాజగోపాల్, వెంకటేష్, మహీధర్ రెడ్డి వారితో పాటు యశ్వంత్, నవీన్, ధర్మతేజ, అవినాష్ నిత్యం నా వెనుక ఉండి నాకు సహకారం అందిస్తున్నారని ఇక్కడ చేపట్టే



కార్యక్రమాలకు ఎప్పటికప్పుడు డబ్బు సమకూర్చే ఎస్సార్సీ సీఎఫ్ ఓ షీమా కూడా ఇందులో మాకు తోడుగా ఉన్నారని అన్నారు.నియోజకవర్గంలో విద్యార్థుల భవిష్యత్తు మరింత తీర్చిదిద్దెందుకు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ స్ఫూర్తితో విద్యార్థుల ఇబ్బందులను గమనించి వారికి ప్రేమతో సైకిళ్లు అందిస్తున్నామన్నారు..గత వైసీపీ పాలకుల నిర్లక్ష్యం కారణంగా బీటీపీ ప్రాజెక్ట్ ఆలస్యమైందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జాబ్ క్యాలెండర్ తో పాటు జలవనరుల ప్రాజెక్టులు ఎప్పుడు పూర్తి చేస్తామో అని చెప్పే ఇరిగేషన్ క్యాలెండర్ ప్రకటించారని అందులో మన బీటీపీ ప్రాజెక్టు 2028 మార్చి నాటికి పూర్తి చేసి నీటిని అందిస్తామన్నారు. వైసీపీ పార్టీ వల్ల వచ్చేది ఏమి లేదని, పార్టీ పని అయిపోయిందని, ముందుముందు మన రాష్ట్రంతో పాటు మన నియోజకవర్గం కూడా అభివృద్ధి చెందుతుందన్నారు.

లక్నోలో ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ యోగి ఆదిత్యనాథ్ ని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ సత్య కుమార్ యాదవ్ మర్యాదపూర్వకంగా కలిశారు



లక్నోలో ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ యోగి ఆదిత్యనాథ్ గారిని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ సత్య కుమార్ యాదవ్ గారు మర్యాదపూర్వకంగా కలిశారు.విజయవాడ ఎంపీ శ్రీ కేశినేని శివనాథ్ గారితో కలిసి, అక్టోబర్ 11 నుంచి 20 వరకు విజయవాడలో జరిగే నవరాత్రి వేడుకలు, శ్రీ కనకదుర్గమ్మ వారి దసరా మహోత్సవాలకు హాజరు కావాలని ఆహ్వానించారు. #YogiAdityanath #DasaraUtsav #Vijayawada #KanakaDurga #SatyaKumar



లక్నో, కదిలించే వార్త, అక్టోబర్ 09 :

విజయవాడ ఎంపీ శ్రీ కేశినేని శివనాథ్ తో కలిసి, అక్టోబర్ 11 నుంచి 20 వరకు విజయవాడలో జరిగే నవరాత్రి వేడుకలు, శ్రీ కనకదుర్గమ్మ వారి దసరా మహోత్సవాలకు హాజరు కావాలని ఆహ్వానించారు.

సమన్వయంతో పనిచేయకపోతే ఉపేక్షించను!

-టీడీపీ కొండపి నియోజకవర్గ శ్రేణులతో సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న సీఎం చంద్రబాబు, వేదికపై మంత్రులు ఆనం, స్వామి, ఎంపీ మాగుంట, పార్టీ ఒంగోలు పార్లమెంట్ అధ్యక్షుడు డాక్టర్ ఉగ్ర, మారిటైం బోర్డు చైర్మన్ సత్య, ఇతర నేతలు

-ఫలితాలలో తేడా వచ్చి సారీ అంటే ఊరుకోను



కదిలించే వార్త, అక్టోబర్ 09 :

'ఒక నియోజకవర్గంలో పార్టీలో ఇద్దరు, ముగ్గురు నాయకులు ఉంటే వారందరూ సమన్వయంతో పనిచేసి స్థానిక ఎన్నికల్లో మెరుగైన ఫలితాలను రాబట్టాలి. అలాకాకుండా ఫలితాలలో తేడా వచ్చి సారీ చెబితే ఉపేక్షించను. ఆపై అలాంటి వారితో మాట్లాడను. నా వద్ద సేవచేసే వారికి, పార్టీ కోసం నిజాయితీగా పనిచేసే వారికే స్థానం ఉంటుంది' అని ముఖ్యమంత్రి, టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయు డు ఆ పార్టీ నాయకులకు స్పష్టం చేశారు. మీ భూమి–మీహక్కు కార్యక్రమంలో పాల్గొనడంతోపాటు పాలేరు ప్రాజెక్టు పనుల శంకుస్థాపనకు శుక్రవారం ఆయన కొండపి నియోజకవర్గానికి వచ్చారు. అధికారిక కార్యక్రమాల అనంతరం నియోజకవర్గంలోని పార్టీ నాయకులతో జరుగుమల్లి మండలం నర్సింగోలులో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఆ సందర్భంగానూ, అంతకు ముందు సభలోనూ ఆయన పాలన, పార్టీపరమైన అంశాలపై కొన్ని ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేశారు. మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామి ఇక్కడి నుంచి ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహిస్తున్నారు. రాష్ట్ర మారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్యనారాయణ(సత్య) నియోజకవర్గ పార్టీలో కీలక నేతగా వ్యవహరిస్తున్నారు. ఇటీవల వారిద్దరి మధ్య అభిప్రాయభేదాలు చోటుచేసుకున్నాయనే ప్రచారం ఉంది. ఈ నేపథ్యంలో కార్యకర్తల సమావేశంలో చంద్రబాబు మాట్లాడుతూ ఇద్దరు, ముగ్గురు ముఖ్య నాయకులు ఉన్న నియోజకవర్గాల్లో అందరూ కలిసి సమన్వయంతో పనిచేయాల్సిందేనంటూ వ్యాఖ్యానించారు. అంతేకాక మంత్రి స్వామి మంచివాడు, సౌమ్యుడంటూ పార్టీ పటిష్టతలో సమర్థుడుగా పేరొందిన సత్య ఆయనతో సమన్వయంతో ముందుకెళ్లాలని సూచించారు. ఇద్దరూ కలిసి ముందుకు సాగితేనే మెరుగైన ఫలితాలు వస్తాయన్నారు. అలాకాకుండా చివరకు ఫలితాల్లో తేడాలు వచ్చి సారీ అంటే కుదరదని హెచ్చరించారు. అంతకుముందు మంత్రి స్వామిని ప్రతిపక్షంలో ఎమ్మెల్యేగా పోరాటాలు చేసిన ఘనుడని కొనియాడారు. దివంగత మంత్రి దామచర్ల ఆంజనేయులును గుర్తుకు తెచ్చుకొని ప్రజాసేవలో, పార్టీ కోసం ఆయన చేసిన కృషి చిరస్మరణీయమన్నారు. అలాగే దామచర్ల కుటుంబం ముందుకు సాగాలని సూచిస్తూ కొండపి నియోజకవర్గంలో మంచి ఫలితాలను సాధిస్తారనే నమ్మకాన్ని వ్యక్తం చేశారు. నియోజకవర్గంలోని కిందిస్థాయి నాయకుల పనితీరును ఆయన సమీక్షించారు. కొన్ని గ్రామాల్లో పార్టీ వేగంగా బలపడిందని, కొన్నిచోట్ల ఆస్థాయిలో లేకపోవడానికి స్థానిక నాయకుల వైఫల్యమేకారణమని ఆయా గ్రామాల పరిస్థితిని వివరించారు. సమావేశంలో మంత్రి స్వామి, సత్యతోపాటు జిల్లాకు చెందిన మరో మంత్రి గొట్టిపాటి రవికుమార్, ఇన్‌చార్జి మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, పార్టీ ఒంగోలు పార్లమెంట్ అధ్యక్షుడు ఉగ్రనరసింహారెడ్డి, ప్రధాన కార్యదర్శి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

పోలీసుల యాక్షన్ ప్లాన్

-సమావేశంలో మాట్లాడుతున్న డీజీపీ హరీష్‌కుమార్ గుప్తా. పాల్గొన్న ఇతర ఉన్నతాధికారులు



కదిలించే వార్త, అక్టోబర్ 09 :

స్థానిక సంస్థల ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేందుకు పటిష్టమైన ప్రణాళికతో, ముందుకెళ్లాలని డీజీపీ హరీష్ కుమార్ గుప్తా ఆదేశించారు. తిరుపతిలోని జిల్లా పోలీస్ కార్యాలయ పెన్నార్ కాన్ఫరెన్స్ హాల్లో శు క్రవారం సాయంత్రం రాయలసీమ రేంజ్ పోలీసు ఉన్నతాధికారులతో ఎన్నికల సన్నద్ధత, శాంతిభద్రతల పరిరక్షణపై డీజీపీ ఉన్నతస్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఎన్నికల్లో ఘర్షణలకు పాల్పడిన వ్యక్తులు, రౌడీషీటర్లు, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై చట్టపరిధిలో ముందస్తు నివారణ చర్యలు చేపట్టాలని చెప్పారు. అవసరమైన ప్రాంతాల్లో కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్లు, గ్రామసభలు, పల్లె నిద్ర కార్యక్రమాలు నిర్వహించి ప్రజల్లో భద్రతా భావాన్ని పెంపొందించాలని సూచించారు.ఓటర్లను ప్రలోభపెట్టేందుకు నగదు, మద్యం పంపిణీ చేసే ప్రయత్నాలను అడ్డుకోవడంపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. అంతర జిల్లా సరిహద్దుల్లో చెక్‌పోస్టులను పటిష్ఠం చేసి వాహన తనిఖీలు విస్తృతం చేయాలన్నారు.సామాజిక మాధ్యమాల ద్వారా తప్పుడు ప్రచారం, వదంతులు, విద్వేషపూరిత పోస్టులతో అశాంతి సృష్టించే ప్రయత్నాలను ఉపేక్షించరాదని డీజీపీ స్పష్టం చేశారు.సమస్యాత్మక ప్రాంతాల్లో అవసరాన్ని బట్టి అదనపు బలగాలను మోహరించడంతోపాటు ఫ్లైకింగ్ ఫోర్సులను అందుబాటులో ఉంచాలని చెప్పారు. పోలింగ్ ముగిసిన వెంటనే భద్రతా బలగాలను ఉపసంహరించకుండా , శాంతిభద్రతల పరిస్థితి పూర్తిగా అదుపులోకి వచ్చే వరకు క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ కొనసాగించాలని సూచించారు. ప్రతి గ్రామం, వార్డుపై పోలీసు అధికారులకు సమగ్ర అవగాహన ఉండాలని, ఓటర్లు ఎలాంటి భయభ్రాంతులకు గురికాకుండా ఓటు హక్కును వినియోగించుకునే వాతావరణాన్ని కల్పించాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు.అదనపు డీజీపీ మధుసూదన రెడ్డి , అనంతపురం రేంజ్ ఐజీ డాక్టర్ షీమోసీ బాజ్‌పాయ్, డీఐజీలు కోయ ప్రవీణ్, విక్రాంత్ పాటిల్, తిరుపతి ఎస్పీ సుబ్బరాయుడు,చిత్తూరు ఎస్పీ తుషార్ డూడి తదితరులు పాల్గొన్నారు.

తహసీల్దారు కార్యాలయంలో తల్లీకుమారుడి ఆత్మహత్యాయత్నం

-సమస్య వివరిస్తున్న పూజారి సురేశ్, అతని తల్లి పూజారి



కదిలించే వార్త, అక్టోబర్ 09 :

పీలేరు తహసీల్దారు కార్యా లయంలో శు క్రవారం తల్లీకుమారుడు ఒంటిపై పెట్రోలు పోసుకుని ఆత్మహా త్యాయత్నానికి పాల్పడ్డారు. భూ సమస్య పరిష్కరించడంలో రెవెన్యూ అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారని ఆరోపిస్తూ పీలేరు పట్టణం బండ్లవంకకు చెందిన పూజారి ప్రమీల, ఆమె కుమారుడు పూజారి సురేశ్ ఈ చర్యకు పాల్పడ్డారు. ఆ సమయంలో కార్యాలయంలో ఉన్న అధికారులు, సిబ్బంది, ప్రజలు అడ్డుకున్నారు. బాధితుల కథనం మేరకు.. పీలేరు పట్టణం బండ్లవంకకు చెందిన పూజారి వెంకటరమణ 2012లో పీలేరు మండలం బోడుమల్లువారిపల్లె పంచాయతీ పరిధిలోని సర్వే నెం.523/1/1లో 12.50 సెంట్ల భూమిని కొనుగోలు చేశాడు. దీనికి సంబంధించి వివాదం రేగడంతో రెవెన్యూ రికార్డుల మేరకు కొలిచి తమకు చూపించాలని పూజారి వెంకటరమణ సతీమణి పూజారి ప్రమీల, ఆయన కుమారులు పూజారి సురేశ్, పూజారి మహేశ్ కొంతకాలంగా రెవెన్యూ అధికారులను ఆశ్రయించారు. గురువారం సాయంత్రం వారు మరోమారు పీలేరు తహసీల్దారు శివకుమార్‌కు వినతివత్రం అందజేశారు. పరిశీలించమని ఆయన బోడుమల్లువారిపల్లె వీఆర్వో సిద్దయ్యకు అందజేశారు. శుక్రవారం ఉదయం తహసీల్దారు కార్యాలయానికి వచ్చిన పూజారి ప్రమీల, పూజారి సురేశ్ ఒక్కసారిగా తమ వెంట తెచ్చుకున్న పెట్రోలును ఒంటిపై పోసుకున్నారు. ఖంగుతిన్న కార్యాలయ అధికారులు, సిబ్బంది వెంటనే వారిని అడ్డుకున్నారు. అనేకమార్లు విజ్ఞప్తి చేసినప్పటికీ అధికారులు స్పందించకపోవడంతో ఆత్మహత్యాయత్నానికి పాల్పడినట్లు వారు తెలిపారు. సమస్య పరిష్కారం కోసం తన తండ్రి పూజారి వెంకటరమణ 17 ఏళ్లు కార్యాలయాల చుట్టూ తిరిగారని, సమస్య పరిష్కారం కాకపోవడంతో ఆయన మనోవేదనకు గురై మరణించాడని ఆవేదన వ్యక్తం చేశారు.

-నిర్లక్ష్యం చేశారనడం వాస్తవం కాదు

ఈ ఘటనపై తహసీల్దారు శివకుమార్ మాట్లాడుతూ గురువారం సాయంత్రం వారు ఇచ్చిన అర్జీని విచారించాలని వీఆర్వో సిద్దయ్యను ఆదేశించానన్నారు. ఈలోపు వారు ఆత్మహత్యాయత్నానికి పాల్పడడం ఆశ్చర్యానికి గురి చేసిందన్నారు. సర్వే చేయడంలో నిర్లక్ష్యం చేశారనడం వాస్తవం కాదన్నారు. వారు ఎఫ్ లైన్ సర్వే కోసం గత నెల 29వ తేదీన చలానా కట్టారని, అది 15 రోజుల తరువాత సంబంధిత సిబ్బందికి ఆన్‌లైన్‌లో వస్తుందని అన్నారు. ఆ తరువాత ఫీల్డ్ సర్వే కోసం సిబ్బంది వెళతారని వివరించారు.

-బాధితులకు ఎమ్మెల్యే పరామర్శ

బాధితులను ఎమ్మెల్యే నల్లారి కిశోర్ కుమార్ రెడ్డి శుక్రవారం మధ్యాహ్నం ఫోన్‌లో పరామర్శించారు. వారికి న్యాయం చేయమని పీలేరు ఆర్డీవో విజయలక్ష్మిని ఆదేశించారు. ఆమె ఆదేశాలతో ఆర్ఐ మురగయ్య, మండల సర్వేయర్ రెడ్డి బాబు, వీఆర్వో సిద్దయ్య, గ్రామ సర్వేయర్ అల్లియా శుక్రవారం సాయంత్రం వివాదాస్పద భూమిని సందర్శించారు. ప్రైవేటు భూమి కావడంతో క్రయ విక్రయాలపై పూర్తి స్థాయిలో స్పష్టత వస్తేగాని సమస్య కొలిక్కి రాదని వారు ప్రాథమిక అంచనాకు వచ్చారు. ఆ సర్వే నెంబరులో కొంత భూమి జాతీయ రహదారి నిర్మాణం కోసం భూసేకరణ చేశారని, ఆ రికార్డులు సైతం పరిశీలించాలని తెలిపారు.

స్థానిక పోరుకు పోలీసు 'మార్కింగ్'

-జిల్లా వ్యాప్తంగా పోలింగ్ కేంద్రాల విస్తృత తనిఖీ... ఏర్పాట్లపై పరిశీలన

-జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశాలతో రంగంలోకి రెవెన్యూ, పోలీసు బృందాలు

అనంతపురం, క్రైమ్, కదిలించే వార్త, అక్టోబర్ 09 :

రానున్న స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు పోలీసు యంత్రాంగం సమాయత్తమవుతోంది. జిల్లా ఎస్పీ పి.జగదీష్ IPS ఆదేశాల మేరకు శుక్రవారం జిల్లా వ్యాప్తంగా పలు గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను రెవెన్యూ, పోలీసు అధికారులు సంయుక్తంగా తనిఖీ చేశారు. పోలింగ్ కేంద్రాల్లో కనీస సదుపాయాల కల్పన, సమస్యాత్మక ప్రాంతాల గుర్తింపే లక్ష్యంగా సీఐలు, ఎస్సైలు, ఎంఆర్వోలు, ఎంపీడీవోలు మరియు ఈఓఆర్‌డీలతో కూడిన ప్రత్యేక బృందాలు క్షేత్రస్థాయి పరిశీలన చేవట్టాయి.

-పోలింగ్ కేంద్రాల్లో మౌలిక వసతుల పరిశీలన

గ్రామీణ ప్రాంతాల్లోని ఓటింగ్ కేంద్రాల్లో విద్యుత్ సరఫరా, తాగునీరు, మూత్రశాలలు వంటి మౌలిక సదుపాయాలు సరిగ్గా ఉన్నాయో లేదో అధికారులు ఆరా తీశారు. గత ఎన్నికల అనుభవాలను దృష్టిలో ఉంచుకుని, సమస్యాత్మక మరియు తీవ్ర



సమస్యాత్మక కేంద్రాలను గుర్తించి అక్కడ తీసుకోవాల్సిన భద్రతా చర్యలపై దిశా నిర్దేశం చేశారు.

-ప్రశాంత వాతావరణంలో ఎన్నికలే లక్ష్యం

ఎన్నికల నిబంధనలకు అనుగుణంగా ప్రశాంత వాతావరణంలో, నిష్పక్షపాతంగా ఎన్నికలు నిర్వహించేందుకు ప్రణాళికలు సిద్ధం



చేస్తున్నట్లు అధికారులు వెల్లడించారు. ఓటర్లు స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేపడుతున్నట్లు తెలిపారు. స్థానికంగా శాంతిభద్రతల సమస్యలు తలెత్తకుండా అప్రమత్తంగా ఉండాలని సిబ్బందిని ఆదేశించారు.

ఆటో కార్మికులను అప్పుల ఊబిలోకి నెట్టి ఆత్మహత్యల వైపు నెట్టొద్దు!







-వాహన మిత్ర రూ.15,000 వెంటనే జమ చేయాలి -- ఏటీఎస్ కేంద్రాలను రద్దు చేయాలి

అనంతపురం, కదిలించే వార్త, అక్టోబర్ 09 :

ఆటో కార్మికుల జీవితాలతో ప్రభుత్వం చెలగాటం ఆడుతోందని, ఉపాధి లేక ఒకవైపు, ఫైనాన్స్ అప్పులు మరోవైపు ఆటో కార్మికులు తీవ్ర మానసిక వేదనకు గురవుతున్నా ప్రభుత్వం పట్టించుకోకపోవడం దుర్మార్గమని సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఎన్. నాగేంద్ర కుమార్ తీవ్రంగా విమర్శించారు. రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా శుక్రవారం అనంతపురం నగరంలోని సర్కిల్ పెట్రోల్ బంక్ నుంచి కలెక్టర్ కార్యాలయం వరకు ఆటో కార్మికులు ర్యాలీ నిర్వహించి, అనంతరం కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా చేవట్టారు. అనంతపురం జిల్లాలో దాదాపు 30 వేల మంది ఆటో కార్మికులు ఆటోలపై ఆధారపడి జీవనం సాగిస్తున్నారని నాగేంద్ర కుమార్ తెలిపారు. ఆటోలు కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం ఎలాంటి ఆర్థిక సహాయం అందించకపోవడంతో ప్రైవేటు ఫైనాన్స్ సంస్థల వద్ద అధిక వడ్డీలకు అప్పులు తీసుకుని ఆటోలు కొనుగోలు చేశారని చెప్పారు. ప్రస్తుతం ఆటోలకు బాడుగలు లేక ఆదాయం పడిపోవడం, పెట్రోల్ ధరలు పెరగడం, నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్నంటడం, మరోవైపు ఫైనాన్స్ వాయిదాలు చెల్లించాల్సి రావడంతో కార్మికుల బతుకులు దుర్భరంగా మారాయన్నారు. కుటుంబాన్ని పోషించాలో, ఫైనాన్స్ అప్పులు కట్టాలో తెలియని దిక్కుతోచని పరిస్థితుల్లో ఆటో డ్రైవర్లు కొట్టుమిట్టాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ప్రకటించిన సంక్షేమ పథకాలు ఆటో కార్మికులకు మాత్రం అందడం లేదని విమర్శించారు. వాహన మిత్ర పథకం కింద ఇస్తామని చెప్పిన రూ.15,000 ఆర్థిక సహాయాన్ని వెంటనే ఆటో కార్మికుల బ్యాంకు ఖాతాల్లో జమ చేయాలని డిమాండ్ చేశారు. ఎన్నికల సమయంలో హామీలు ఇచ్చి, ఆచరణలో కార్మికులను గాలికి వదిలేయడం ప్రభుత్వానికి తగదన్నారు. శ్రీశక్తి ఉచిత బస్సు ప్రయాణ పథకం అమలుతో ఆటోలకు బాడుగలు తగ్గి జీవనోపాధి దెబ్బతింటోందని కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించడాన్ని తాము వ్యతిరేకించడం లేదని, అయితే ఆ పథకం ప్రభావంతో ఉపాధి కోల్పోతున్న ఆటో కార్మికులను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని స్పష్టం చేశారు. సీఐటీయూ నగర కార్యదర్శి ముత్తుజా మాట్లాడుతూ ఏటీఎస్ కేంద్రాల పేరుతో ఆటో డ్రైవర్లపై అదనపు ఆర్థిక భారం మోపుతున్నారని విమర్శించారు. ఏటీఎస్ కేంద్రాలను తక్షణమే రద్దు చేసి గతంలో ఉన్న విధానాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు. రాపిడో, ఓలా, ఉబర్ వంటి ప్రైవేటు యాప్‌ల వల్ల సంప్రదాయ ఆటో కార్మికుల ఉపాధిపై పడుతున్న ప్రభావాన్ని ప్రభుత్వం గుర్తించాలని, ప్రైవేటు సంస్థల ఆధిపత్యాన్ని నియంత్రించి డ్రైవర్ల ప్రయోజనాలను కాపాడేందుకు ప్రభుత్వమే ప్రత్యామ్నాయ యాప్‌ను రూపొందించాలని కోరారు. ముఖ్యంగా రాపిడో ద్వారా జరుగుతున్న ద్విచక్ర వాహన రవాణాను నియంత్రించి ఆటో కార్మికుల ఉపాధిని రక్షించాలని డిమాండ్ చేశారు. భగత్ సింగ్ ఆటో డ్రైవర్స్ యూనియన్ కార్యదర్శి ఎన్.టి.ఆర్. శ్రీనివాసులు మాట్లాడుతూ ఆటో కార్మికుల సమస్యలపై ఎన్నోసార్లు ధర్నాలు, నిరసనలు నిర్వహించినా ప్రభుత్వం స్పందించకపోవడం దారుణమన్నారు. వాహన మిత్ర కింద రావాల్సిన రూ.15,000 వెంటనే జమ చేయాలని, ఏటీఎస్ కేంద్రాలను రద్దు చేయాలని, రాపిడో ద్విచక్ర వాహన రవాణాను నిలిపివేయాలని డిమాండ్ చేశారు. రోజంతా ఆటో నడిపినా కుటుంబ ఖర్చులకు సరివడా ఆదాయం రావడం లేదని, ఫైనాన్స్ వాయిదాలు చెల్లించలేక అప్పుల ఒత్తిడితో అనేకమంది కార్మికులు తీవ్ర మానసిక ఆందోళనకు గురవుతున్నారని నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పరిస్థితులు కొనసాగితే కార్మికులు ఆత్మహత్యలే శరణ్యమనే ప్రమాదకరమైన నిరాశలోకి వెళ్లే పరిస్థితి ఏర్పడుతుందని హెచ్చరించారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి వాహన మిత్ర రూ.15,000 ఆర్థిక సహాయాన్ని కార్మికుల ఖాతాల్లో జమ చేయాలని, ఏటీఎస్ కేంద్రాలను రద్దు చేసి పాత విధానాన్ని కొనసాగించాలని, ప్రైవేటు యాప్‌ల వల్ల ఆటో కార్మికుల ఉపాధికి కలుగుతున్న నష్టాన్ని అరికట్టి ప్రభుత్వ ఆధ్వర్యంలో ప్రత్యామ్నాయ యాప్‌ను రూపొందించాలని, రాపిడో ద్విచక్ర వాహన రవాణాను నియంత్రించాలని, పెట్రోల్ మరియు నిత్యావసర ధరల భారాన్ని తగ్గించే చర్యలు చేపట్టాలని, అధిక వడ్డీ ఫైనాన్స్ అప్పుల సమస్య నుంచి కార్మికులను కాపాడేందుకు తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆటో కార్మికుల జీవనోపాధిని కాపాడకుండా ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తే జిల్లా వ్యాప్తంగా కార్మికులను సమీకరించి పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహిస్తామని నాయకులు హెచ్చరించారు. ధర్నా కార్యక్రమంలో ప్రజల ఆదినారాయణ, రాష్ట్ర కమిటీ సభ్యురాలు స్వాతి, కార్యాలయ బాధ్యులు బంగారు నాగరాజు, రామలింగారెడ్డి, వడ్డే నాగరాజు, సురేష్, ఉల్లిగప్ప, రాష్ట్ర కమిటీ సభ్యుడు ఆజాం భాష, మున్సిపాలిటీ యూనియన్ కార్యదర్శి తిరుమలేశు, సీఐటీయూ నగర ఉపాధ్యక్షులు బండారి స్వామి, లక్ష్మీనారాయణతో పాటు వలువురు ఆటో కార్మికులు పాల్గొన్నారు. అనంతరం ధర్నా కార్యక్రమాన్ని ముగించారు.

ఘనంగా జరిగిన విజయ దుర్గ అమ్మవారి ఒడి బియ్యం కార్యక్రమం







-సాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో 54 శుక్రవారాలు జరగతున్న ఒడిబియ్యం కార్యక్రమం మారుతి నగర్ లోని కోదండ రామస్వామి దేవాలయంలో గల విజయ దుర్గ అమ్మవారికి 30 వారం ఘనంగా జరిగింది.

అనంతపురం, కదిలించే వార్త, అక్టోబర్ 09 :

పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొని లలితా సహస్రనామ పారాయణం నిమ్మకాయ , దీపాలతో పూజ ఖడ్గమాల , మణిదీప వర్ణన, కనకదార శోత్రం మొదలగు పూజలు నిర్వహించారు. అనంతరం భాద్రపద మాసం నాలుగవ శుక్రవారం పురస్కరించుకొని శ్రీ విజయ దుర్గ అమ్మవారికి మహిళలు పెద్ద ఎత్తున



పాల్గొని ఓడి బియ్యం పెట్టీనారు. 54 వారాలకు ఆర్థిక సహాయాన్ని శ్రీమతి రుక్మిణి సాయి ట్రస్ట్ అధ్యక్షుడు విజయ సాయికుమార్ మాతృమూర్తి ఆర్థిక సాయం అందిస్తున్నారు .ఆలయ నిర్వాకులు నాగరాజు శర్మ విజయేందర్ రావు, కార్యక్రమాన్ని



శాస్తోతంగానిర్వహించినారనీ సాయి ట్రస్ట్ అధ్యక్షుడు విజయ సాయికుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సేవకర్త రుక్మిణి , శ్వేత, లక్ష్మి,దేవాలయ కమిటీ సభ్యులుసాయి ట్రస్ట్ బృందం రాఘవేంద్ర,, అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

అగ్రిగోల్డ్ బాండ్ల పరిశీలన

-అగ్రిగోల్డ్ బాధితుల బాండ్లను పరిశీలిస్తున్న సీఐడీ డీఎస్పీ భాస్కర్‌రెడ్డి

-నేడు ఎస్ఆర్‌పురం, జీడీ నెల్లూరు, పాలసముద్రం మండలాలకు..

కదిలించే వార్త, అక్టోబర్ 09 :

జిల్లాలో అగ్రిగోల్డ్ బాధితుల బాండ్ల పరిశీలన, వివరాల నమోదు ప్రక్రియ శుక్రవారం ప్రారంభమైంది. సీఐడీ డీస్పీలు భాస్కర్‌రెడ్డి, రంగస్వామి చిత్తూరులోని సాయుధ దళ కార్యాలయంలో బాధితుల బాండ్లను పరిశీలించారు. తొలి రోజున గుడిపాలకు సంబంధించి ముగ్గురు, పెనుమూరు మండలానికి చెందిన 15 మంది చొప్పున మొత్తం 18 మంది బాధితుల బాండ్లను వీరు పరిశీలించి.. వివరాలు సేకరించారు. అగ్రిగోల్డ్ డిపాజిటర్లు, బాధితులు, ఏజెంట్ల బాండ్ల పరిశీలన వివరాలను నమోదు చేసుకున్నారు. శనివారం ఎస్ఆర్‌పురం, జీడీ నెల్లూరు, పాలసముద్రం మండలాలకు చెందిన అగ్రిగోల్డ్ బాధితుల బాండ్లను పరిశీలించనున్నారు. కాగా, శు క్రవారం బాండ్లకు వరిశీలనకు రాని గుడిపాల, పెనుమూరు మండలాలకు చెందిన బాధితులు కూడా శనివారం తమ బాండ్లను వరిశీలించుకోవచ్చని సీఐడీ డీఎస్పీ భాస్కర్‌రెడ్డి తెలిపారు.

-ఏమేం తీసుకు రావాలంటే..

బాధితులు ఒరిజనల్ అగ్రిగోల్డ్ బాండ్, నగదు రసీదు (పరిశీలన కోసం మాత్రమే), బాండు నెంబరు, అన్ని వివరాలు స్పష్టంగా కనిపించేలా సంతకం చేసిన కలర్ జిరాక్స్, ఆధార్‌కార్డు, పాన్‌కార్డు జిరాక్స్, పాస్‌బుక్ ఫస్ట్‌పేజీ జిరాక్స్, పాస్‌పోర్ట్ సైజుఫోటో, మొబైల్ నెంబరు (బ్యాంకు ఖాతాకు అనుసంధానమైనది) తీసుకురావాలి. ఎవరైనా డిపాజిటర్లు మరణించి ఉంటే మరణ ధ్రువీకరణ వత్రం, చట్టబద్ధ నామినీకి సంబంధించిన వివరాలను తెలియజేయాలి. ఏజెంట్లు తమ ఏజెంట్ కోడ్, గుర్తింపు పత్రాలు, బ్యాంకు వివరాలు, బాండ్ల వివరాలను సమర్పించాలి. ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల వరకు బాండ్ల పరిశీలన జరుగుతుంది. సమర్పించిన పత్రాలకు ధ్రువీకరణ రసీదును అధికారులు అందజేస్తారు.

-ఆందోళన చెందొద్దు: సీఐడీ డీఎస్పీ

తమ మండలానికి కేటాయించిన తేదీల్లో హాజరుకాని బాధితులు



ఆందోళన చెందాల్సిన పనిలేదని సీఐడీ డీఎస్పీ భాస్కర్ రెడ్డి చెప్పారు. డేటా సేకరణ పూర్తయ్యే వరకు బాండ్ల సేకరణ, పరిశీలన, వివరాల నమోదు ప్రక్రియ కొనసాగుతుందన్నారు. చివరి దశలో మరో అవకాశాన్ని కల్పిస్తామన్నారు. బాధితులకు కేటాయించిన తేదీల్లో సాధ్యమైనంత వరకు వచ్చి పరిశీలన చేసుకోవాలన్నారు. ఆదివారం వెరిఫికేషన్ జరగదన్నారు.

ధర్మవరం నియోజకవర్గ యువతీ యువకులకు దేశసేవ పట్ల ఆసక్తిని పెంపొందించి, ఆర్మీ, పోలీస్, పారా మిలిటరీ దళాల్లో ఉద్యోగావకాశాలు సాధించేలా ప్రోత్సహించేందుకు ఉచిత శిక్షణ కార్యక్రమం నిర్వహించబడుతోంది.

ధర్మవరం, కదిలించే వార్త, అక్టోబర్ 09 :

రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రివర్యులు శ్రీ సత్య కుమార్ యాదవ్ గారి సౌజన్యంతో, సంస్కృతి సేవాసమితి -- ఆధ్వర్యంలో, sv డిఫెన్స్ అకాడమీ -- తిరుపతి సహకారంతో ఈ శిక్షణ అందించబడుతుంది. ఫిజికల్ ఫిట్‌నెస్, రన్నింగ్, ఫిజికల్ టెస్టులలో నిపుణుల మార్గదర్శకత్వం లభిస్తుంది. వేదిక: ఖఒ డిగ్రీ కాలేజ్, తారకరామాపురం, ధర్మవరం. నమోదుకు చివరి తేదీ: 12-10-2026. యువతీ యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని, దేశ రక్షణలో భాగస్వాములు కావాలని కోరుతున్నాము. రిజిస్ట్రేషన్ కొరకు: https://docs.google.com/forms/d/e/1FAIpQLSeb6mNcPJX3OQxAzn675Q9wnBxangGu4Z1UWllBi8ACsQdjWA/viewform?uspRsharing&ouidR1029698410 28161982118



చౌడేశ్వరి అమ్మవారి ఆలయానికి 50,000 రూపాయలు విరాళం అందించిన ఎమ్మెల్యే అమిలినేని







కళ్యాణదుర్గం నియోజకవర్గం, కదిలించే వార్త, అక్టోబర్ 09 :

అనంతపురం జిల్లా కుందుర్పి మండల కేంద్రంలోని శ్రీ చౌడేశ్వరి అమ్మ వారి ఆలయానికి తన వంతుగా ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు 50,000 రూపాయలను విరాళంగా నేడు స్థానిక ఆలయ కమిటీ సభ్యులకు గ్రామస్థుల సమక్షంలో అందజేశారు..

బీసీల ద్రోహి సీఎం చంద్రబాబు?







- బీసీ పార్టీ అంటూనే బీసీలను మోసం చేశారు
- ల ఓట్లతో అధికారంలోకి వచ్చి, బీసీలకే వెన్నుపోటు పొడిచారు
- బీసీలకు 34 శాతం రిజర్వేషన్ల పేరుతో పార్లమెంట్ లో చట్టం చేయకుండా న్యాయస్థానాలతో దొంగ నాటకాలు ఆడుతున్న చంద్రబాబు
- అంబేద్కర్ విగ్రహం ఎదుట వైసీపీ బీసీ విభాగం ఆధ్వర్యంలో భారీ నిరసన కార్యక్రమం
- వైఎస్సార్‌సీపీ బీసీ సెల్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రమేష్ గౌడ్

అనంతపురం, కదిలించే వార్త, అక్టోబర్ 09 :

టీడీపీ బీసీల పార్టీ అని చెప్పుకుంటూ చంద్రబాబు ప్రతిసారీ అధికారంలోకి వస్తున్నారని, గద్దెనెక్కిన తర్వాత మాత్రం బీసీలను నట్టేట ముంచుతున్నారని వైఎస్సార్‌సీపీ బీసీ సెల్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రమేష్ గౌడ్ విమర్శించారు. శుక్రవారం అనంతపురం నగరంలోని జిల్లా పరిషత్ కార్యాలయం వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి ఆయన వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రమేష్ గౌడ్ మాట్లాడుతూ.. మొత్తం రిజర్వేషన్లు 50 శాతం దాటుతున్నాయన్న కారణంతో 34 శాతం బీసీ రిజర్వేషన్ల జీవోలను హైకోర్టు కొట్టివేసింది. ఆ తీర్పుపై ప్రభుత్వం వేసిన పిటిషన్‌ను ఈరోజు సుప్రీంకోర్టు కూడా కొట్టివేసింది. 50 శాతం పరిమితి ఉందని ముందే తెలిసి కూడా, రాజ్యాంగ సవరణ లేదా పార్లమెంట్‌లో చట్టం కోసం ప్రయత్నించకుండా కోర్టులో నిలవని జీవోలు ఇచ్చి చంద్రబాబు నాటకం ఆడారని ఆరోపించారు. కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వంలో టీడీపీ భాగస్వామి అయినా బీసీల కోసం పార్లమెంట్‌లో ఎందుకు బిల్లు పెట్టించలేదని వారు ప్రశ్నించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ఎన్నికల సమయంలో బీసీలకు ఎన్నో హామీలు ఇచ్చి, వారి ఓట్లతో అధికారంలోకి వచ్చిన చంద్రబాబు ఇప్పుడు అదే బీసీలకు వెన్నుపోటు పొడుస్తున్నారని ఆరోపించారు. బీసీలను కేవలం ఓటు బ్యాంకుగానే చూస్తున్నారని, వారి సంక్షేమాన్ని, అభివృద్ధిని పూర్తిగా విస్మరించారని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టినప్పటి నుంచి రాష్ట్రవ్యాప్తంగా బీసీలపై దాడులు చేస్తూ, అక్రమ కేసులు పెడుతున్నారని రమేష్ గౌడ్ ఆరోపించారు. బీసీల పార్టీ అని చెప్పుకుంటూనే చంద్రబాబు బీసీలను మోసం చేస్తున్నారని అన్నారు. రిజర్వేషన్ల విషయంలో కూటమి ప్రభుత్వం బీసీలకు అన్యాయం చేసిందని ధ్వజమెత్తారు. చంద్రబాబు బీసీల ద్రోహిగా చరిత్రలో మిగిలిపోతారని వ్యాఖ్యానించారు. బీసీలను గౌరవించి, వారికి ఉన్నత పదవులు ఇచ్చిన ఘనత గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానిదేనని రమేష్ గౌడ్ గుర్తుచేశారు. బీసీలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా మోసం చేస్తున్న కూటమి ప్రభుత్వానికి రాబోయే రోజుల్లో బీసీలే తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. బీసీల హక్కుల కోసం వైఎస్సార్‌సీపీ పోరాటం కొనసాగిస్తుందని, అవసరమైతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమం చేపడతామని స్పష్టం చేశారు. “ఖబడ్దార్ చంద్రబాబు, బీసీలను మోసం చేస్తే ఊరుకునేది లేదు’ అని హెచ్చరించారు. అనంతరం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర బీసీ నాయకులు కేవీ రమణ, మీసాల రంగన్న, రిలాక్స్ నాగరాజు, చింతకుంట మధు మాట్లాడుతూ.. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు ఇస్తామని చెప్పి చంద్రబాబు బీసీలను మోసం చేస్తున్నారని, చంద్రబాబు బీసీలకు చేస్తున్న మోసాలను ప్రజల్లోకి తీసుకెళ్తామని, పార్టీ అధినేత వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్రంలోని బీసీల పక్షాన నిలబడతామని నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు కొగటం విజయ భాస్కర్ రెడ్డి, చింత సోమశేఖర్ రెడ్డి, ఓబి రెడ్డి, చామలూరు రాజ గోపాల్, సాకే చంద్ర శేఖర్, సంపంగి రామాంజనేయులు, ఎద్దుల అమర్‌నాథ్ రెడ్డి, వేముల నదీం, ఉమ్మడి మదన్ మోహన్ రెడ్డి, అనిల్ కుమార్ గౌడ్, మొఘల్ సైపుల్లా బేగ్, ధన, సీఎం బాలాజీ, హేమ కిరణ్, నరేంద్ర, అంజలి, భారతి, కృష్ణవేణి, కమర్తాజ్, దేశాయి భారతీ రెడ్డి, రాధా యాదవ్, శోభా భాయ్, మాలపాటి శ్రీనివాసులు, శ్రీనివాస్ దత్తా, భారతి, మాజీ జడ్పీ వైస్ చైర్ వర్సన్ నాగ రత్నమ్మ, పార్వతి, రామాంజనేయులు, ఫణీంద్ర, దేశాయి భారతీ రెడ్డి, లబ్బె రాఘవ, శ్రీనివాసులు, శేఖర్, గోగుల పుల్లయ్య, రాధా యాదవ్, బెస్త వెంకటేష్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

తల్లి, బిడ్డల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట


-అంగన్వాడీ కార్యకర్తల సేవలు మరువలేనివి
-అంగన్వాడీ వర్కర్ల సమస్యలను ఎ అసెంబ్లీ ద్వారా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తా:
-పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి
-అంగన్వాడీ వర్కర్ల సమస్యలను పరిష్కరించింది చంద్రబాబు నాయుడే
-మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి వెల్లడి.

పుట్టపర్తి, కదిలించే వార్త: అక్టోబర్ 09

తల్లి, బిడ్డల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని పుట్టపర్తి ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. మహిళా, శిశు సంక్షేమం కోసం అంగన్వాడీ కార్యకర్తలు అందిస్తున్న సేవలు వెలకట్టలేనివని, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయడంలో అంగన్వాడీ సిబ్బంది కీలక పాత్ర పోషిస్తున్నారని ఆమె కొనియాడారు.


-9వ అంగన్వాడీ పోషణ మాసం--2026 ముగింపు వేడుకలు ఘనంగాలి

9వ అంగన్వాడీ పోషణ మాసం--2026 మహోత్సవాల్లో భాగంగా శ్రీ సత్యసాయి జిల్లా మహిళా, శిశు సంక్షేమ శాఖ పుట్టపర్తి ప్రాజెక్టు ఆధ్వర్యంలో నిర్వహించిన ముగింపు వేడుకలకు పుట్టపర్తి ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి, ఐసీడీఎస్ పీడీ ప్రమీల హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ, చిన్నారులకు పౌష్టికాహారం అందించడం, గర్భిణులు, బాలింతల ఆరోగ్య పరిరక్షణ, పిల్లల ఎదుగుదల, ప్రాథమిక విద్యపై అవగాహన కల్పించడంలో అంగన్వాడీ కార్యకర్తలు అంకితభావంతో వనిచేస్తున్నారని ప్రశంసించారు. సమాజంలో పోషకాహార లోపాన్ని నివారించడంతో పాటు ఆరోగ్యవంతమైన భవిష్యత్ తరాలను తీర్చిదిద్దడంలో అంగన్వాడీల పాత్ర ఎంతో కీలకమని తెలిపారు.



-అంగన్వాడీ వర్కర్ల సమస్యల పరిష్కారానికి కృషి

ంఅంగన్వాడీ కార్యకర్తలు ఎదుర్కొంటున్న సమస్యలను తన దృష్టికి తీసుకువస్తే, వాటిని అసెంబ్లీ వేదికగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. మహిళా, శిశు సంక్షేమ రంగంలో పనిచేస్తున్న సిబ్బందికి అండగా ఉంటూ, వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని భరోసా ఇచ్చారు. అంగన్వాడీలకు గతంలో వేతనం 7500 ఉండేదని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎంత దూర దృష్టితో నెలసరి వేతనం 11500 రూపాయలకు పెంచారని గుర్తు చేశారు. ఏ విధంగా చాలీచాలని వేతనాలతో నెట్టుకొస్తున్న అంగన్వాడి వర్కర్లకు తల్లికి వందనం ఆమలయ్యే విధంగా కూటమి ప్రభుత్వం లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రత్యేక చర్యలు తీసుకున్నారని అందుకు పుట్టపర్తి ఎమ్మెల్యే వల్లె సింధూర రెడ్డి సహకారంతో రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడి వర్కర్లకు ఈ వథకం అమలు ఏ విధంగా రాష్ట్ర



అసెంబ్లీ ద్వారా ప్రభుత్వం తీసుకెళ్లిన ఎమ్మెల్యే పల్లె సింధూరకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

-ఉత్తమ సేవలందించిన అంగన్వాడీ కార్యకర్తలకు సన్మానం

పోషణ మాసం సందర్భంగా వివిధ కార్యక్రమాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి, అంకితభావంతో సేవలందించిన అంగన్వాడీ కార్యకర్తలను ఎమ్మెల్యే వల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి సన్మానించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ సిబ్బందిని అభినందించి, భవిష్యత్తులోనూ ఇదే స్ఫూర్తితో ప్రజలకు సేవలందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు రాష్ట్ర వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్ ఒలిపి శ్రీనివాసులు ,యశోద రాయుడు,కాళహస్తి ఆలయ కమిటీ సభ్యులు లక్ష్మీనారాయణ టిడిపి రాష్ట్ర కార్యదర్శి సామకోటి ఆదినారాయణ బిజెపి నాయకులు కళ్యాణ్ జనసేన నాయకులు శ్రీనివాసులు ,మహిళా, శిశు సంక్షేమ శాఖ సిడిపిఓ లు జయంతి గాయత్రి, ,ఇతరఅధికారులు అంగన్వాడీ కార్యకర్తలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పారామెడికల్ డిప్లమా కోర్సులకు నోటిఫికేషన్ జారీ

అనంతపురం, వైద్యం, కదిలించే వార్త, అక్టోబర్ 09 :

సంవత్సరానికి ప్రవేట్ కాలేజీల్లోని పారామెడికల్ డిప్లమో కోర్సులకు దరఖాస్తు చేసుకోవడానికి నోటీపికేషన్ జారీ చేసినట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కట్టా వెంకటేశ్వర్లు ప్రకటించారు. 17 సంవత్సరాలు నిండిన అభ్యర్థులు www.apsahpc.co.in ద్వారా దరఖాస్తులు పొంది 14/ 10/ 2026 లోగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారికి దరఖాస్తులు చేసుకోవాలని ఆయన ఒక ప్రకటనలో కోరారు. అనస్థీషియా, ఆపరేషన్ థియేటర్, రేడియేషన్ ,లేబరేటరీ, మెడికల్ ఇమేజింగ్, రేడియోగ్రఫీ,ఆప్తమిక్, కార్డియాలజీ ,పర్ఫ్యూషన్, క్యాత్ ల్యాబ్ , కార్డియాలజీ, డయాలసిస్ టెక్నాలజీలలో డిప్లమా కోర్సులకు, మగ ఆరోగ్య కార్యకర్త శిక్షణ కోర్సు, లకు ఇంటర్మీడియట్ పూర్తి చేసుకున్న అభ్యర్థులు దరఖాస్తులు చేసుకోవచ్చని తెలిపారు. ప్రభుత్వ కోటలో 60 శాతం , 40% మేనేజ్మెంట్ కోటలో అడ్మిషన్ కమిటీ ద్వారా అర్హులను గుర్తించి అభ్యర్థులను ఈనెల 31 లోపు ప్రకటించనున్నట్లు చెప్పారు. అర్హులు అయిన అభ్యర్థులు వెబ్సైట్ నూచనల మేరకు దరఖాస్తులు చేసుకోవాలని కోరారు.



బీసీల రాజకీయ అభ్యున్నతికి టీడీపీ కట్టుబడి ఉంది

-స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ పరంగా 34 శాతం రిజర్వేషన్లు కల్పిస్తాం
-అనంతపురం జిల్లా టీడీపీ అధ్యక్షుడు, ఆర్టీసీ జోనల్ చైర్మన్ పూల నాగరాజు

అనంతపురం, కదిలించే వార్త, అక్టోబర్ 09 :



బీసీల అభివృద్ధి, అభ్యున్నతి, రాజకీయ సాధికారతకు తెలుగుదేశం పార్టీ ఎప్పుడూ కట్టుబడి ఉంటుందని అనంతపురం జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, ఆర్టీసీ జోనల్ చైర్మన్ పూల నాగరాజు స్పష్టం చేశారు. శుక్రవారం అనంతపురం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కార్పొరేషన్ చైర్మన్లు, టిడిపి నాయకులతో కలిసి పత్రిక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పూల నాగరాజు మాట్లాడుతూ బీసీలకు రాజకీయంగా సముచిత ప్రాతినిధ్యం కల్పించడం తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచే తన విధానంగా కొనసాగుతోందని పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారక రామారావు బీసీలకు రాజకీయంగా గుర్తింపు, సముచిత స్థానం కల్పించేందుకు విశేష కృషి చేశారని పూల నాగరాజు తెలిపారు. ఆ ఆశయాలను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం ముందుకు తీసుకెళ్తోందని చెప్పారు. రాష్ట్రంలోనే కాకుండా ఉమ్మడి అనంతపురం జిల్లాలోనూ అనేక మంది బీసీ నాయకులకు ఎమ్మెల్యేలు, ఎంపీలు, జిల్లా పరిషత్ చైర్మన్లు తదితర పదవుల్లో అవకాశాలు కల్పించిన ఘనత తెలుగుదేశం పార్టీదేనని పేర్కొన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పించాలన్నది తెలుగుదేశం పార్టీ లక్ష్యమని పూల నాగరాజు స్పష్టం చేశారు. చట్టపరమైన అడ్డంకుల కారణంగా రిజర్వేషన్ల అమలులో సమస్యలు ఎదురైనా, బీసీలకు రాజకీయంగా న్యాయం చేయాలన్న తమ నిబద్ధతలో ఎలాంటి మార్పు లేదన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్చిన మాట ప్రకారం రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ పరంగా బీసీలకు 34 శాతం ప్రాతినిధ్యం కల్పించేందుకు కృషి చేస్తామని తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పించే ప్రయత్నాలకు న్యాయపరమైన అడ్డంకులు ఎదురైనప్పుడు, వాటిని అధిగమించేందుకు తగిన చర్యలు తీసుకోలేదని పూల నాగరాజు విమర్శించారు. వైసీపీ నేతలు న్యాయస్థానాలను ఆశ్రయించడం వల్ల బీసీల రాజకీయ అవకాశాలకు నష్టం జరిగిందని ఆరోపించారు. 34 శాతం రిజర్వేషన్లు అమలైతే ఉంటే సుమారు 16,800 మంది బీసీలకు వివిధ స్థానిక సంస్థల పదవుల్లో అవకాశం లభించేదని తెలిపారు. ఈ అంశంపై వైసీపీ నేతలు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. 1987లో స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు తొలిసారిగా 20 శాతం రిజర్వేషన్లు, 1995లో 34 శాతం రిజర్వేషన్లు కల్పించిన చరిత్ర తెలుగుదేశం పార్టీదేనని పూల నాగరాజు గుర్తు చేశారు. బీసీలకు 34 శాతం రిజర్వేషన్ల అంశంపై పార్టీ న్యాయపోరాటం చేసిందని, ఈ విషయంలో బీసీ మంత్రుల బృందం ఢిల్లీకి వెళ్లి సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాదులతో చర్చించిందని తెలిపారు. రిజర్వేషన్ల పరిమితిని 50 శాతానికి పెంచేందుకు అవసరమైన గణాంకాలను కూడా సమర్పించామని పేర్కొన్నారు. న్యాయస్థానాల తీర్పులను గౌరవిస్తూనే, పార్టీ వరంగా బీసీలకు తగిన రాజకీయ ప్రాతినిధ్యం కల్పించేందుకు కృషి చేస్తామని వెల్లడించారు. గ్రామస్థాయిలో సర్పంచుల నుంచి ఎంపీటీసీలు, జెడ్పీటీసీలు, మున్సిపల్ చైర్మన్లు, మేయర్లు, జిల్లా పరిషత్ చైర్మన్ల వరకు బీసీలు ఎదిగేందుకు తెలుగుదేశం పార్టీ అవకాశాలు కల్పిస్తుందని పూల నాగరాజు తెలిపారు. బీసీలను కేవలం ఓటు బ్యాంకుగా చూడకుండా, వారి రాజకీయ, సామాజిక, ఆర్థిక అభ్యున్నతికి ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. బీసీల హక్కులను పరిరక్షించడం, వారికి నాయకత్వ అవకాశాలు కల్పించడం, సమాజంలో గౌరవప్రదమైన స్థానం కల్పించడం తమ పార్టీ ప్రధాన లక్ష్యాలని చెప్పారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు పార్టీ పరంగా 34 శాతం ప్రాతినిధ్యం కల్పించేందుకు తెలుగుదేశం పార్టీ కట్టుబడి ఉందని పూల నాగరాజు పునరుద్ఘాటించారు. బీసీల అభ్యున్నతి, సామాజిక న్యాయం, రాజకీయ సాధికారత కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం, తెలుగుదేశం పార్టీ నిరంతరం కృషి చేస్తాయని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంక్షేమ బోర్డు చైర్మన్ వెంకటశివుడు యాదవ్, వీరశైవ లింగాయత కార్పొరేషన్ చైర్మన్ తుల్జాపూర్ స్వప్న, అరెకటిక కార్పొరేషన్ చైర్మన్ హరికృష్ణ రావు, కార్పొరేషన్ డైరెక్టర్లు మంగళ ఆదినారాయణ, పోతుల లక్ష్మీనరసింహులు, టిడిపి రాష్ట్ర కార్యదర్శి సంగా తేజస్విని, జిల్లా ఉపాధ్యక్షుడు కృష్ణకుమార్, మాజీ గ్రంథాలయ చైర్మన్ జిరాయితీ గౌస్ మోద్దిన్, జిల్లా మీడియా కోఆర్డినేటర్ దబ్బర కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

-ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సూచనల మేరకు అర్బన్ టిడిపి కార్యాలయంలో 61వ ప్రజా దర్బార్ కార్యక్రమం
-ప్రజల నుంచి అర్జీలు స్వీకరించిన కార్పొరేషన్ డైరెక్టర్లు











అనంతపురం, కదిలించే వార్త, అక్టోబర్ 09 :

ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని, వాటికి ప్రాధాన్యత క్రమంలో పరిష్కారం చూపించడమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని కార్పొరేషన్ డైరెక్టర్లు తెలిపారు. రాష్ట్ర తెలుగుదేశం పార్టీ నాయకత్వం, అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సూచనల మేరకు, అనంతపురం అర్బన్ టీడీపీ కార్యాలయంలో 61వ ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుని, వారి నుంచి అర్జీలను స్వీకరించారు. ప్రజా దర్బార్ ద్వారా ప్రజలకు తమ సమస్యలను నేరుగా తెలియజేసే అవకాశం కల్పిస్తున్నామని, అందిన ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి, సమస్య తీవ్రతను బట్టి సంబంధిత అధికారులకు పంపించి పరిష్కారానికి కృషి చేస్తున్నామని డైరెక్టర్లు పేర్కొన్నారు. ప్రజల ఇబ్బందులను గుర్తించి, వాటికి సకాలంలో పరిష్కారం చూపేందుకు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ డైరెక్టర్లు రంగాచారి, పి.ఎల్.ఎన్. మూర్తి, కడియాల కొండన్న, బెస్ట్ ఆఫ్ పవన్ కుమార్, పోతుల లక్ష్మీ నరసింహులు, పరమేశ్వర్ తదితరులు పాల్గొని ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ, వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయడమే ప్రజా దర్బార్ కార్యక్రమాల ప్రధాన ఉద్దేశమని వారు స్పష్టం చేశారు.

ఆంధ్ర సీనియర్స్ ఏ జట్టుకు మచ్చా దత్త రెడ్డి ఎంపిక

అనంతపురం, కదిలించే వార్త, అక్టోబర్ 09 :



ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఇటీవల నిర్వహించిన ఆంధ్ర ఇంటర్ జోనల్ అంతర్ జిల్లాల క్రికెట్ పోటీలలో అద్భుత ప్రదర్శన కనబరిచిన యువ క్రికెటర్అనంతపురం జిల్లాకు చెందిన రంజీ క్రికెటర్ మచ్చా దత్త రెడ్డి ఆంధ్ర సీనియర్స్ ఏ జట్టుకు ఎంపికయ్యారు మచ్చా దత్త రెడ్డి ఈ క్రికెట్ సీజన్లో అద్భుత బ్యాటింగ్ కీపింగ్ ప్రదర్శనలతో క్రికెట్ సీజన్లో మొత్తం 1675 పరుగులు సాధించారు అందులో రెండు సెంచరీలు 14 అర్ధ సెంచరీలు ఉండడం విశేషం అదేవిధంగా ఈ క్రికెట్ సీజన్లోనే 114 సిక్సర్లు కొట్టిన క్రికెటర్గా ఆంధ్ర క్రికెట్ చరిత్రలో మొదటి ప్లేయర్ గా ఈ ఏడాది రికార్డ్ సృష్టించారు మచ్చా దత్త రెడ్డి గతంలో అండర్ 12 అండర్ 16 అండర్ 19 అండర్ 23 ఆంధ్ర జట్టుకు ప్రాతినిధ్యం వహించడంతోపాటు భారత క్రికెట్ కంట్రోల్ బోర్డు ఆధ్వర్యంలో నిర్వహించే జాతీయ శిక్షణ నేషనల్ క్రికెట్ అకాడమీ ఎన్సీఏ శిక్షణకు కూడా ఎంపికయ్యారు అనేక సంవత్సరాలుగా ఆంధ్ర రాష్ట్ర జట్టుకు ఎంపికై రాణించి ఆంధ్ర జట్టు ని గెలిపించారు ఆంధ్ర ప్రీమియర్ లీగ్ ఏపీఎల్లో తుంగభద్ర వారియర్స్ జట్టుకు వైస్ కెప్టెన్ గా వ్యవహరించారు ఎంపికైన ఆంధ్ర సీనియర్స్ ఏ జట్టు కు మంగళగిరి అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం నందు శిక్షణ శిబిరం ఈనెల 11వ తారీకు వరకు శిబిరం నిర్వహించడం జరుగుతుందిఆంధ్ర సీనియర్స్ ఏ జట్టు హైదరాబాద్ జట్టుతో హైదరాబాద్ నగరం నందు తలబడునుంది మచ్చా దత్త రెడ్డి ఆంధ్ర సీనియర్స్ ఏ జట్టుకు ఎంపిక కావడం పట్ల ఆర్డిటి ప్రోగ్రాం డైరెక్టర్ మంచో ఫెరర్ జిల్లా క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీనాథ్ కార్యదర్శి శ్రీధర్ సీనియర్ క్రికెటర్లు అసోసియేషన్ సభ్యులు అభినందన తెలుపుతూ హర్షం వ్యక్తం చేశారు

Printed, Published, Owend by Neeruganti Shashikala& Printed at Sreenivasa Offset Printers D.No 12-73-A, Sai Nagar, Anantapur (DE)APTEL/RNI NO/2021/81405 & Published at D. NO. 12-73-A, Sai Nagar, Anantapur, ANANTAPUR (DE).(A.P) Editior Neeruganti Shashikala Cell: 6303427710